


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 20 జూలై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 231

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం శుద్ధ ద్వాదశి సా.6.17, జ్యేష్ఠ రా.2.19, వర్జ్యం ఉ.7.13 నుంచి 9.53 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.48 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.59 వరకు

## ప్రాణ, ఆస్తి నష్టం
# జరగకుండా చూడాలి


3లో

- భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
- ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరద పరిస్థితులు
- పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.


## ప్రభుత్వ పాఠశాలలను
# బలోపేతం చేస్తాం

- విద్యా విధానంలో సరికొత్త మార్పులు
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్స్
- మెరుగైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


6లో

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టతకు సరికొత్త విధానంతో ముందుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ కారదర్శి బుర్రా వెంకటేశంకు ముఖ్యమంత్రి సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు


5లో

- అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్న సూచీలు
- 738 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 269 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## చారాణ కోడికి..! బారాణ మసాలా


6లో

- ఏడు నెలలు ఏమార్చి చేసిన రుణమాఫీ చారాణ కోడికి బారాణ మసాలా వలె ఉందన్న కేటీఆర్
- రుణమాఫీ అయిన రైతుల కంటే కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్య

## 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ



- వాడివేడిగా జరుగనున్న సమావేశాలు
- చర్చలు లేవు.. అరుపులు.. కేకలే

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 22 నుంచి పార్లమెంటు
# సమావేశాలు


6లో

- 6 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం
- ప్రాధాన్యాన్ని బట్టి మరికొన్ని బిల్లులు
- 23న బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఫైనాన్స్ బిల్లు-2024
- ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు

## ఏపీలోనూ రైతు
# రుణమాఫీ చేయాలి

- కేంద్రం సహాయంతో రుణమాఫీ చేయాలి
- తెలంగాణలో చేసి చూపిన రేవంత్ రెడ్డికి అభినందనలు
- ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రైతు రుణమాఫీ చేసింది. రేవంత్ రెడ్డి సర్కారు రూ.2 లక్షల వరకూ ఉన్న పంట రుణాలను మాఫీ చేసింది. తొలి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తున్నారు. జులై నెలాఖరులోగా లక్షన్నర వరకూ ఉన్న పంట రుణాలను, ఆగస్ట్ 15 లోగా రెండు లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేస్తారు.



## జిమ్ టైక్లెట్‌ను ప్రశంసలతో
# ముంచెత్తిన మోడీ

- మేక్ ఇన్ ఇండియాను సాకారం చేసిన జిమ్ టైక్లెట్
- ప్రపంచ వైమానిక రంగ దిగ్గజం లాక్ హీడ్ మార్టిన్

ప్రపంచ వైమానిక రంగ దిగ్గజం, లాక్ హీడ్ మార్టిన్ సీఈవో జిమ్ టైక్లెట్ ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలతో ముంచెత్తారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' విజన్ను సాకారం చేయడంలో జిమ్ టైక్లెట్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.


6లో

అంతా ఇంతే!



ఆయన పాలనను ఆయనే గుర్తు చేసుకుంటున్నాడు సార్

## వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం
# విజన్ డాక్యుమెంట్

- అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి
- నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు
- రొట్టెల పండుగకు వచ్చిన వారితో జూమ్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి
- రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని భక్తులను కోరిన చంద్రబాబు

అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు.

వికసిత్ భారత్ -2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు.


2లో

## విమాన ప్రయాణికులకు
# మెరుగైన సౌకర్యాలు

- ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులకు విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాలు

ప్రయాణీకులకు విమానాశ్రయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులను విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. పౌర విమానయాన సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సర్వీసులు స్తంభించిపోవడంతో గ్లోబల్ అవుటేజ్ ఏర్పడింది.


వివరాలు-3లో



## ఏపీ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఫ్రీ జర్నీ డేట్ ఫిక్స్

అమరావతి .. ఏపీ ప్రభుత్వం మహిళలకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనుంది. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే ఉచిత బస్సు పథకంపై కీలక కసరత్తు చేస్తున్నారు. దీంతో ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న మహిళలకు ఆ వార్త రానే వచ్చింది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉంది. దీంతో ఏపీ అధికారులు ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించి పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. ప్రధానంగా జీరో టికెట్ విధానంపై రెండు రాష్ట్రాల్లో అధ్యయనం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, రూట్లకు అనుగుణంగా ఈ పథకాన్ని అమలు చేయాలనే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఓ నివేదిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ముందుగా విశాఖపట్నంలో ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు . ఐతే.. ఈ పథకం అమలులో ఒక సమస్య ప్రభుత్వానికి ఎదురైంది. గత వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పింది కానీ.. ఆ ప్రక్రియను పూర్తి చెయ్యలేదు. దాంతో ఈ సమస్యను పరిష్కరిస్తూ.. ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చెయ్యాల్సిన పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వానికి ఏర్పడింది. ఈ క్రమంలో మంత్రి ఆర్టీసీని పూర్తిగా కాపాడతామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు కూడా తెస్తున్నామనీ, ఇందుకోసం డ్రైవర్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు రూ.18.2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ గైడ్‌లైన్స్ ఇంకా అధికారికంగా రిలీజ్ చెయ్యలేదు కానీ.. ప్రభుత్వ వర్గాల ద్వారా కొంత సమాచారం తెలుస్తోంది. దాని ప్రకారం.. ఉచిత బస్సు ప్రయాణానికి అప్లై చేసుకునే మహిళలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి.. ఆ మహిళ ఆంధ్రప్రదేశ్ నివాసి అయివుండాలి. తప్పనిసరిగా మహిళ అయివుండాలి. పురుషులకు ఈ పథకంలో ఛాన్స్ లేదు. ఈ పథకం పొందే మహిళ దగ్గర ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ ఉండాలి.

## వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం

# విజన్ డాక్యుమెంట్

- అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి
- నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు
- రొట్టెల పండుగకు వచ్చిన వారితో జూమ్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి
- రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని భక్తులను కోరిన చంద్రబాబు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ – 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు.

వికసిత్ భారత్ –2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్ తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వాలు విజన్ తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్ తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. అమరావతి, వైజాగ్ ఎఐ హబ్స్ గా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి.....

రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబ స్థాయి వరకు ఒక యూనిట్ గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్ కు సార్థకత చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి...వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి అని ముఖ్యమంత్రి అన్నారు. కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్ లో ఉండాలన్నారు. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటి, ఐఐఎం, ఐ.ఎస్.బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి...దాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే నెల్లూరు రొట్టెల పండుగ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా, వైభవంగా నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గాలో ప్రార్థనల నిర్మాణాలకు రూ. 5 కోట్లు మంజూరు చేసిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆన్లైన్ విధానం ద్వారా రొట్టెల పండుగకు వచ్చిన భక్తులు, స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులతో సీఎం మాట్లాడారు. వందల ఏళ్లుగా ఒక పవిత్రమైన ప్రాంతంగా బారాషహీద్ దర్గా ఉందని అన్నారు. ఇక్కడ రొట్టెలు మార్చుకోవడం ద్వారా తమ కోరికలు నెరవేరుతాయని, కష్టాలు తీరుతాయని భక్తులు నమ్ముతారని అన్నారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత, శక్తి కారణంగా ఏడాదికి 10 నుంచి 15 లక్షల మంది రొట్టెల పండుగకు వస్తారని అన్నారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా....హిందువులు కూడా రొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చుకుంటారని అన్నారు. దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని...ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలా చూడాలని కోరుకుంటారని...అదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షల మంది ఎంతో నమ్మకంగా జరువుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్థనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకురాగా....దాని కోసం రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని రొట్టెల పండుగకు వచ్చిన భక్తులను సీఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని..దీని నుంచి బయట పడి సంపద సృష్టి జరగాలని సీఎం అన్నారు. సంపద సృష్టి జరిగితే...మళ్లీ ఆ ఫలాలు పేదలకు సంక్షేమం ద్వారా పంచవచ్చని అన్నారు. ఖజానా నిండేలా దేవుడిని ప్రార్థిస్తూ రొట్టెలు మార్చుకోవాలని నేతలను కోరిన సీఎం....ప్రభుత్వ ఆదాయం పెరిగితే తిరిగి దాన్ని ప్రజలపైనే ఖర్చుపెడతామని చెప్పారు. రొట్టెల పండుగను రానున్న రోజుల్లో మరింత పెద్ద పండుగగా, ఘనంగా చేసుకుందామని భక్తులతో అన్నారు. విజయవాడ నుంచి వచ్చిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు. తమ కోరికలు తీరడంతో తాము రొట్టెలు మార్చుకోవడానికి వచ్చామని ఆ మహిళలు చెప్పారు. భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, మంత్రులకు సీఎం సూచించారు.

## జగన్ చేసిన అప్పులు అన్నిన్ని కాదయా?



విజయవాడ: నిరుద్యోగం గురించి పేపర్లలో వచ్చిందని.. ముఖ్య మంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. ధరలను స్థిరీకరించలేక పోతున్నారని.. చిత్తూరులో కిలో టమాట 100 రూపాయలు అమ్ముతున్నారన్నారు. 2019 లో 2 లక్షల 65 వేల కోట్లు అప్పులు చూపిస్తే.. జగన్ హయాంలో 14 లక్షల కోట్లుగా చేశారన్నారు. నెలకు 9 వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందన్నారు. రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఆంధ్రప్రదేశ్‌కు చేసిన ఘనమైన పని 14 లక్షల కోట్లు అప్పులు చేయడమని చింతా మోహన్ ఎద్దేవా చేశారు. అన్ని లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏమన్నా అభివృద్ధి చేశారా? అని నిలదీశారు. దీనిపై లెక్కలు చెప్పాల్సిన బాధ్యత ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉందన్నారు. అప్పుల నుంచి రాష్ట్రాన్ని ఎలా బయటకు తెస్తారో చంద్రబాబుకే తెలియాలన్నారు. విభజనలో ఇచ్చిన హామీలను ఈ ఐదు సంవత్సరాల్లో అయినా సాధించుకోవాలని తెలిపారు. అమరావతి, పోలవరం ఎలా కడతారో చూడాలని చింతా మోహన్ అన్నారు. రాజశేఖర్ రెడ్డి పోలవరానికి ఎంత ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. నిర్వాసితులకు చంద్రబాబు, జగన్ లు ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. చంద్రబాబు అమరావతి , పోలవరం పూర్తి చేస్తారని చెబుతున్నారన్నారు. తనకైతే నమ్మకం లేదు కానీ.. పోలవరంపై ఖర్చు ఎంత అయిందో జ్యుడిషియల్ విచారణ చేయాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా పెరిగిన వరద నీరు



అమరావతి : ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది. నారాయణ్‌పూర్, అల్మట్టి జలాశయాలు నిండిపోయాయి. దీంతో నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుకు వచ్చిన వరద నీరు వెను వెంటనే దిగువనకు వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 66 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో, జూరాల వైపు 46 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాలకు ఎగువ నుంచి వస్తున్న వరదను దృష్టిలో పెట్టుకుని, ఆ నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో జూరాల నుంచి శ్రీశైలం దిశగా వరద సాగుతోంది. జూరాల పూర్తి నీటిమట్టం 9.6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7 టీఎంసీల వరకు చేరుకుంది. ఎగువ నుంచి ప్రవాహం వస్తున్నందున జూరాల నుంచి కిందకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగు పరివాహక ప్రాంతమైన జూరాల జలాశయం నుంచి వరద నీరు భారీగా శ్రీశైలం ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రస్తుతం 29,420 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని ప్రస్తుతం నిలిపివేశారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 807.90 అడుగులుగా ఉంది. రానున్న రెండు రోజుల్లో భారీ స్థాయిలో నీటి నిల్వ పెరిగే అవకాశం లేకపోలేదు.

# ఏపీలోనూ రైతు రుణమాఫీ చేయాలి

- కేంద్రం సహాయంతో రుణమాఫీ చేయాలి
- తెలంగాణలో చేసి చూపిన రేవంత్ రెడ్డికి అభినందనలు
- ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల



అమరావతి : ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రైతు రుణమాఫీ చేసింది. రేవంత్ రెడ్డి సర్కారు రూ.2 లక్షల వరకూ ఉన్న పంట రుణాలను మాఫీ చేసింది. తొలి విడతలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తున్నారు. జులై నెలాఖరులోగా లక్షన్నర వరకూ ఉన్న పంట రుణాలను, ఆగస్ట్ 15 లోగా రెండు లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేస్తారు. రూ. లక్ష రుణాల మాఫీ ప్రక్రియ గురువారం సాయంత్రం నుంచి మొదలైంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పంట రుణాల మాఫీని ఆధారంగా చేసుకుని ఏపీ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల. పంట రుణాల మాఫీ చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తూనే.. ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం నారా చంద్రబాబు నాయుడిని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. 15 ఏళ్ళ క్రితం, ఒకే దఫాలో దేశవ్యాప్తంగా రుణమాఫీ చేసి అన్నదాత పట్ల ప్రేమ, వ్యవసాయం పట్ల నిబద్ధత చూపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మళ్ళీ నిన్న తెలంగాణలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో, సోనియా, రాహుల్ గాంధీ గారి ఆలోచన, ఆదర్శాలకు అనుగుణంగా, ఇంకెప్పుడు అని వెక్కిరించే నోళ్లు మూస్తూ, కాంగ్రెస్ సర్కారు అందించిన రైతు రుణమాఫీ వరం చరిత్ర గర్వించే రోజు. రైతు కళ్ళల్లో ఆనందం తిరిగి తీసుకువచ్చే క్షణం. ఇది రాహుల్ గాంధీ గారు ఎన్నికల వేళ చేసిన వాగ్దానం సాకారమైన రోజు. తెలంగాణ సర్కారుకు మనస్ఫూర్తిగా నా అభినందనలు అని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు. ఇక ఇదే ట్వీట్‌లో ఏపీ సీఎం చంద్రబాబును షర్మిల టార్గెట్ చేశారు. ఏపీలోనూ రైతులకు పంట రుణాలు మాఫీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తలసరి అప్పులో దేశంలోనే ఏపీ రైతులు మొదటి స్థానంలో ఉన్నారన్న వైఎస్ షర్మిల.. వారికి ఎందుకు రుణమాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్రం సహకారం తీసుకుని ఏపీలోనూ రైతు రుణమాఫీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ ఎందుకు చెయ్యరు. సుమారు 2,45,554 రూపాయల రుణం రాష్ట్రంలోని ప్రతి రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోంది. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారుల నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయింది. మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడువుతున్న మీరు, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయకూడదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గర్వంగా చెప్పగలము. కూటమి సర్కారును అడుగుతున్నాం, రైతు రుణమాఫీ చేయండి, అన్ని విధాలుగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ రైతులకు చేయూతనివ్వండి. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యత అనుకోవాలి. అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## సీఐడీ కార్యాలయంలో నాడు నన్ను చంపేందుకు కుట్ర

### టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు




గుంటూరు .. వైసీపీ హయాంలో గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. కానీ మీడియా వల్లనే నాడు బతికిపోయానన్నారు. గురువారం ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తన ఫిర్యాదు మేరకు సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్, విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, జీజీహెచ్ ప్రభావతి మీద కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలు, పురోగతి తెలుసుకోవడానికి తాను వచ్చానన్నారు. తన దగ్గర ఉన్న సమాచారం అందించడానికి వచ్చానన్నారు. కేసు నమోదైందని... తనపై కుట్ర చేసిన సీఐడీ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో తాను సీఐడీ కార్యాలయానికి వచ్చినప్పుడు... అధికారులు బయటకు వెళ్లగానే ఐదుగురు వచ్చి కొట్టారని తెలిపారు. తనను చిత్రహింసలకు గురి చేసి ఏమీ తెలియనట్లు నటించారన్నారు.

## మద్యం అక్రమాలపై సీఐడీ దర్యాప్తు



అమరావతి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ఏపీ సీఐడీ కూపీ లాగుతోంది. అక్రమాలు జరిగిన తీరుపై అధికారుల నుంచి వివరాలు సేకరిస్తోంది. విచారణలో భాగంగా మద్యం అక్రమాల్లో అప్పట్లో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా పని చేసిన వాసుదేవ రెడ్డి పాత్రపై సంచలన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా జగన్ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది. ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు ఆయన తెరలేపారు. ఒకే రకమైన బ్రాండ్ మద్యాన్ని తెలంగాణ కంటే అధిక ధరకు కొనుగోలు చేసినట్టు విచారణలో సీఐడీ గుర్తించింది. వాసుదేవ రెడ్డి చేసిన అక్రమాలు అంచనాకు అందడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. బినామీ పేర్లతో కొన్ని డిస్టిలరీ వ్యాపారాల్లోకి ఆయన చొరబడినట్లు సీఐడీ చెబుతోంది. తక్కువ రేటు బ్రాండ్‌లను జగన్ ప్రభుత్వం గణనీయంగా తగ్గించేసింది. 2014–2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే.. వాటిని వైకాపా ప్రభుత్వం రెండుకి కుదించింది. వాటినే అధిక ధరలకు విక్రయించి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకుందని సీఐడీ అధికారులు ఆరోపించారు. కొన్ని ప్రీమియం బ్రాండ్‌ల తరహాలోనే పేర్లు పెట్టి.. మద్యం ఉత్పత్తి, విక్రయాలు చేసినట్లు గుర్తించారు. జే బ్రాండ్ మద్యాన్నీ అధిక ధరలకు అమ్మి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకునట్లు నిర్ధరించారు. సబ్ లీజుల పేరుతో 11 డిస్టిలరీలను జగన్ అనుచరులు హస్తగతం చేసుకున్నట్లు విచారణలో సీఐడీ గుర్తించింది. జే గ్యాంగ్ హస్తగతం చేసుకున్న డిస్టిలరీల నుంచే 65 శాతం మేర వాసుదేవరెడ్డి మద్యం కొనుగోళ్లు చేశారు. 2014–19 మధ్య కాలంలో ఉన్న టాప్ 5 బ్రాండ్ల మద్యాన్ని 2019 తర్వాత కొనడం ఆపివేశారు. అప్పుల చెల్లింపుల కోసం మద్యం ఆదాయాన్ని, ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు రూ.14,276 కోట్లు మళ్లించినట్టు గుర్తించారు.

# రాజమండ్రి హేవలాక్ వంతెనపై టూరిజం ప్రాజెక్ట్



- అయిదేళ్లుగా ఆగిపోయిన ప్రతిపాదనలు
- 120 ఏళ్ల చరిత్ర - వందేళ్లకుపైగా సేవలు
- 2018లోనే హేవలాక్ వంతెన టూరిజం ప్రతిపాదనలు
- రూ. 120 కోట్లతో సన్నాహాలు
- రెండేళ్లలో టూరిజం స్పాట్‌గా మార్చే అవకాశం

రాజమహేంద్రవరం : రాజమండ్రలో వందేళ్లకుపైగా సేవలు అందించిన హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్ గా మార్చే ప్రయత్నాలు మళ్లీ పట్టాలెక్కాయి. కొత్త బ్రిడ్జిల నిర్మాణం అనంతరం హేవలాక్ వంతెనను ఉపయోగించడం రైల్వే శాఖ ఆపేసింది. దీంతో ఈ వంతెనను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తే టూరిజం స్పాట్ గా మారుస్తామని ఫుడ్ కోర్టులతో పాటు ఇతర వినోద కేంద్రాలు ఏర్పాటు చేసి గోదావరిని ఆస్వాదించాలనుకునేవారి కోసం కొత్త ఏర్పాట్లు చేయాలని అనుకున్నారు. 2014–19 మధ్య ఇందు కోసం ప్లాన్ రెడీ అయింది. అయితే తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ ప్రణాళికలన్నీ పక్కకు పోయాయి. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో మరోసారి హేవలాక్ వంతెనను టూరిజం స్పాట్ గా మార్చే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. టూరిజం మంత్రిగా నిడదవోలు నుంచి గెలిచిన కందుల దుర్గేష్ వ్యవహరిస్తూండటంతో మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా. ఈ వంతెనను టూరిజం కేంద్రంగా మార్చడానికి రూ. 120 కోట్లతో అంచనాలను సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. నడకకు అనుకూలంగా మార్చి. వరదలు లేనప్పుడు గోదావరి తిన్నెలకు చేరుకునేలా ఏర్పాట్లతో పాటు మరికొన్ని అదనపు హంగులు కల్పించే అవకాశం ఉంది. వచ్చే రెండు, మూడేళ్లలో పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ఉన్నారు.

హేవలాక్ వంతెన. నిర్మించి ఇప్పటికి 120 సంవత్సరాలు అయింది. 1900వ సంవత్సరంలో దీనిని అప్పటి మద్రాసు గవర్నర్ అర్థర్ ఎలిబంక్ హేవలాక్ పేరుమీద దీని నిర్మించారు. చరిత్ర ప్రవాహంలో శతాబ్దపు సేవలకు జ్ఞాపకంగా నిలిచింది.. దేశంలో దక్షిణాది ప్రాంతాన్ని తూర్పుతో అనుసంధానం చేస్తూ..అనుబంధాన్ని కలిపిన బంధం. శతాబ్ద కాల అనుబంధం ఉన్న ఈ వారధి కేవలం ఇటుక, కాంక్రీటు కలబోత గా నిర్మించారు. ఇంజనీరింగ్ అద్భుతాలకు నిదర్శనంగా ఈ వంతెన నిలిచింది. పూటి మద్రాస్ గవర్నర్ అయిన సర్ అర్థర్ ఎలిబక్ హేవలాక్ పేరు మీద ఈ వంతెన హావేలాక్ వంతెన గా పిలుస్తున్నారు.

56 స్తంభాలతో 2.95 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెన వందేళ్లు పూర్తిచేసుకోవడంతో 1997లో ఈ వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. 1997లో ఈ బ్రిడ్జిని మూసేసిన తర్వాత రైల్వే శాఖ మొత్తం ఊడపీక్కునిపోవడానికి ప్రయత్నించింది.

స్థానిక ప్రజలు ఈ బ్రిడ్జిని కాపాడుకోవడానికి ఉద్యమించారు. చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని స్మారక కట్టడంగా మార్చాలని ప్రతిపాదించారు. ఇప్పుడు టూరిజం కేంద్రంగా మార్చనున్నారు.

# గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి విమాన సర్వీసులు ఆలస్యం

### టికెట్ కౌంటర్ క్లోజ్ చేసినట్టు ప్రకటించిన ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఏకే లక్ష్మీ కాంత్ రెడ్డి



గన్నవరం: మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాంకేతిక లోపం వల్ల ప్రపంచ వ్యాప్తంగా పలు సాఫ్ట్‌వేర్ సర్వర్లు నిలిచిపోయాయి. దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలతో పాటు భారత్ పై పడింది. తెలుగు రాష్ట్రాల్లోనూ పలు విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. తెలంగాణలో శంషాబాద్ ఎయిర్ పోర్టులో మధ్యాహ్నం నుంచి 35కు పైగా విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఏపీలో కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయం నుంచి పలు సర్వీసులు నిలిచిపోయాయి. దాంతో ప్రయాణికులు విమాన సర్వీసులు ఎప్పుడు మొదలవుతాయో క్లారిటీ లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాంకేతిక లోపం వల్ల సాఫ్ట్వేర్ సర్వర్లు నిలిచిపోవడం తీవ్ర ప్రభావం చూపుతోంది. స్క్రీన్ లపై బ్లూ కలర్ మెస్సేజ్‌లతో పలు విమాన సర్వీసులు ఆలస్యం, బోర్డింగ్ పాస్ లపై, మాన్యువల్ గా రాసి పంపించే ప్రయత్నం చేస్తున్నారు.

**సాంకేతిక లోపంతో సర్వీసులు ఆలస్యం**

ఈ సమస్యలపై గన్నవరం ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఏకే లక్ష్మీ కాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతిరోజు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి 23 వరకు విమాన సర్వీసులు పలు ప్రదేశాలకు బయలుదేరి వెళ్తాయన్నారు. శుక్రవారం 13 విమాన సర్వీసులు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి టేకాఫ్ అయ్యాయి. మరో 7 విమాన సర్వీసులు ఆలస్యంగా టేకాఫ్ అయినట్లు తెలిపారు. అయితే క్లౌడ్ సర్వర్, మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం వల్ల నేటి (జులై 19న) ఉదయం నుంచి కొన్ని విమాన సర్వీసులు ఆలస్యం అవుతున్నాయి. ఇదే ఆలస్యం కొనసాగితే మరింత మంది ప్రయాణికులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

**మాన్యువల్ చెకింగ్ చేస్తున్న ఎయిర్ పోర్ట్ సిబ్బంది**

మైక్రోసాఫ్ట్ క్లౌడ్ టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల పలు దేశాల్లో అన్ని విమానాశ్రయాలలో విమాన సర్వీసులు ఆలస్యం అవుతున్నాయి. కొన్నిచోట్ల విమాన సర్వీసులు రద్దు కాగా, మరికొన్ని చోట్ల ఆలస్యంగా సర్వీసులు నడుస్తున్నాయి. ఇప్పటికే టికెట్ బుకింగ్ చేసుకుని ఎయిర్‌పోర్టుకు వస్తున్న విమానయాన ప్రయాణికులకు, మాన్యువల్ గా బోర్డింగ్ పాసులు ఇస్తున్నట్లు లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. బ్యాగేజీ సైతం మాన్యువల్ గా చెక్ చేస్తున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టులో టికెట్ కౌంటర్లో ప్రయాణికులకు టికెట్ల జారీ నిలిపివేశారు. రెండు, మూడు రోజులు ఇలాగే ప్రాబ్లం కొనసాగితే, విమాన సర్వీసులు నడపడం కష్టమన్నారు. త్వరగా సమస్య పరిష్కారం కావాలని కోరుకున్నారు.

## సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రాజమౌళి



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రాజమౌళి నియమితులయ్యారు. ఇటీవల కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయిన రాజమౌళి శుక్రవారం ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. రిపోర్టు చేసిన వెంటనే ఆయనకు పోస్టింగ్ లభించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. తెదేపా ప్రభుత్వంలో 2015–19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## రాష్ట్రంలో ఆటవిక పాలన - జగన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అటవిక పాలన సాగుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. ఈ 45 రోజుల పాలనలో 36 రాజకీయ హత్యలు, 300 కి పైగా హత్యాయత్నాలు జరిగాయన్నారు. 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, 560 చోట్ల ప్రయివేటు ఆస్తులను టీడీపీ కార్యకర్తలు, నాయకులు ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. వినుకొండలో హత్యకు గురైన వైసీపీ కార్యకర్త రవీధ్ కుటుంబ సభ్యులను శుక్రవారం జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని సామాన్యుడు సైతం చెబుతున్నాడని, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు అయితే ఎవరినైనా వెళ్లి కొట్టొచ్చు, ఎవరినైనా హత్య చేయవచ్చు, ఎవరి ఆస్తులనైనా ధ్వంసం చేయవచ్చు, ఎవరిమీద అయినా హత్యాప్రయత్నం చేయవచ్చు అనే రీతిలో వరుస సంఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. వాళ్లు ఏం చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. అటువైపు నుంచి ఎవరైనా కేసు పెడితే.. పోలీసులు దొంగ కేసులు బనాయిస్తారని వివరించారు. రాష్ట్రంలో ఒక నీచ సంస్కృతి రాజ్యమేలుతుందన్నారు. వైసీపీ కార్యకర్తల ఇళ్లల్లో చొరబడి ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, షాపులు కాల్చివేస్తున్నారని, సానుభూతిపరుల చీనీ చెట్లను నరికివేస్తున్నారని విమర్శించారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఇవికాక 1000కి పైగా దౌర్జన్యాలు, దాడులు చేసారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందనడానికి నిదర్శనం ఈ రషీద్ హత్య కేసే ఉదాహరణ అని పేర్కొన్నారు.
తమకు అనుకూలంగా వ్యవహరించే పోలీస్ అధికారులనే ఇక్కడ ఉంచుతున్నారని, మిగిలిన వారిని బదిలీ చేయిస్తున్నారని చెప్పారు. కొత్త ఎస్పీగా శ్రీనివాస్ అని వీళ్లకు సంబంధించిన అధికారిని తెచ్చుకున్నారని,ఆయన వచ్చిన రెండు మూడు రోజులకే రషీద్ హత్య జరిగిందన్నారు. అది కూడా అత్యంత దారుణంగా నడిరోడ్డమీద ప్రజలందరూ చూస్తూ ఉండగా అమాయకుడైన వ్యక్తి, ఒక సాధారణ ఉద్యోగస్తుడుగా పనిచేస్తున్న వ్యక్తిని అందరూ చూస్తూ ఉండగానే కత్తితో నరికి చంపారు.

# భారీ వర్షాలు, వరదలపై సీఎం సమీక్ష

### పూర్తి అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది లో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మి.మి గాను 244 మి.మి నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం...చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయని, వీటిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పనితీరు, సమర్థత బయటపడుతుందని...వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్ గా పనిచేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని...మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగన్‌కు పూర్తి భద్రత - రాష్ట్ర ప్రభుత్వ వివరణ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సీఎం వైఎస్ జగన్ వినుకొండ పర్యటన సందర్భంగా భద్రతను తగ్గించినట్లు వైసీపీ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మాజీ సీఎం అయిన జగన్ కు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వలేదని, దీంతో ఆయన మరో ప్రైవేట్ వాహనంలో వెళ్లాల్సి వచ్చిందని వైసీపీ విమర్శించింది. తమ పార్టీ నేతల్ని సైతం జగన్ తో అనుమతించలేదని విమర్శలు గుప్పించింది. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు దీనిపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన పాత బుల్లెట్ ప్రూఫ్ వాహనం పూర్తి కండిషన్ లోనే ఉందని, తనకు సౌలభ్యంగా లేకపోవడం వల్లే జగన్ మధ్యలో వాహనం మారినట్లు పేర్కొన్నారు. ఆయనకు ఇచ్చిన కారు కండిషన్ లో లేకపోతే ఆ తర్వాత ఆయన కాన్వాయ్ లో దాన్ని ఎలా తీసుకెళ్లారని అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తలేదన్నారు. జగన్ కు ఎల్లో బుక్ ప్రకారమే భద్రత కల్పిస్తున్నట్లు అధికారులు తేల్చేసారు. జగన్ టూర్ సందర్భంగా ర్యాలీలు, సభలకు అనుమతి ఇవ్వకపోవడం కూడా శాంతిభద్రతల కారణంగానే అని పోలీసు అధికారులు చెప్తున్నారు.

## నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాము

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- 8 వ డివిజన్‌లో సిసి రోడ్లకు శంకుస్థాపన

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వం విజయవాడ నగరంతో పాటు రాష్ట్రంలోని ఏ రహదారులపైన తట్టెడు మట్టి కూడా వేయలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన నెలలోపే తూర్పు నియోజక వర్గంలో నాలుగైదు సిసిరోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగిందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ లోని శ్యామ్ నగర్ తో పాటు, అశోక్ నగర్ ఫస్ట్ లైన్ లో సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపికేశినేని శివనాథ్ స్థానిక సీనియర్ నాయకులతో మాట్లాడారు. అలాగే సమత పార్టీ నాయకులు కృష్ణారావు నివాసానికి వెళ్లి వారిని పర్మామర్శించారు. ఈ కార్యక్రమంలో 8 డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, 8వ డివిజన్ సెక్రటరీ మల్లెల రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రామారావు, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,డి.ఈ పాత్రుడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రయాణీకులకు విమానాశ్రయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులను విమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. పౌర విమానయాన సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సర్వీసులు స్తంభించిపోవడంతో గ్లోబల్ అవుటేజ్ ఏర్పడింది. ప్రత్యేకించి మైక్రోసాఫ్ట్ విండోస్, ల్యాప్టాప్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోన్నారు. ఆస్ట్రేలియా, అమెరికా సహా అనేక దేశాల్లో విండోస్ 10 సాఫ్ట్వేర్ మొత్తం క్రాష్ అయింది. ఉన్నట్టుండి కంప్యూటర్స్, ల్యాప్టాప్స్ పని చేయడం మానేశాయి. మైక్రోసాఫ్ట్ విండోస్ క్రాష్ కావడంతో విమాన సర్వీసులపైనా తీవ్ర ప్రభావం చూపింది. దీని కారణంగా విమానాల రాకపోకలకు సంబంధించిన సమాచారం ఏ ఎయిర్పోర్టులో కూడా డిస్ప్లే కావట్లేదు. ఏ విమానం ఎన్ని గంటలకు బయలుదేరుతుంది?, ఏ సర్వీస్ ఎన్ని గంటలకు అందుబాటులో ఉంటుంది?, ఏ ఫ్లైట్ ఎప్పుడు ల్యాండ్ అవుతుందో తెలియని పరిస్థితులు విమానాశ్రయాల్లో నెలకొన్నాయి. సర్వీస్ ప్రొవైడర్కు సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యల వల్ల బుకింగ్, చెక్-ఇన్ సహా ఆన్లైన్ సేవలు కొన్ని తాత్కాలికంగా అందుబాటులో ఉండట్లేదని భారత్కు చెందిన ఆకాశ, ఇండిగో, స్పైస్జెట్.. వంటి పలు పౌర విమానయాన సంస్థలు వెల్లడించాయి. ఫ్లైట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలియడంతో ప్రయాణికులు ముందుగానే ఎయిర్పోర్టులకు చేరుకుంటోన్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంత రద్దీ నెలకొంది. కనీసం కూర్చోవడానికి సరైన వసతి లేని పరిస్థితులు విమానాశ్రయాల్లో నెలకొన్నాయి. దీనిపై పౌర విమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు. పౌర విమానయాన సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE డివిజన్ - 29, సికింద్రాబాద్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.13/EE-Div.29/SBZ/GHMC/2024-25, తేది: 19-07-2024
పని పేరు: జోనల్ కమీషనర్ ఆఫీస్ బిల్డింగ్, సికింద్రాబాద్ జోన్, GHMC యొక్క 3వ అంతస్తు మరియు వార్షిక నిర్వహణకు ఫర్నిచర్ అందించడం. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 16.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం : 22-07-2024 మ॥ 2.00 గం॥ల నుండి 25-07-2024 మ॥ 2.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్, సెల్: 9963550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC
DIPR.RO.No.1932-PP/CL/Advt/1/2024-25 , Dt: 19-07-2024

# ఈనెల 22 నుండి సమావేశాలు

### అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట బందోబస్తు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 22వ తేదీ నుండి జరగనున్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సమావేశాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు, శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మరియు కొంతమంది శాసన మండలి సభ్యులు హాజరు కానున్ననేపథ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యూరిటీ జోన్ అని కావున ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా,ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగని రీతిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమోరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యూరిటీ,ఇతర బందోబస్తు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు,ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజుల పాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లో ప్లేకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు. అంతేగాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలని అన్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు,9మంది శాసన మండలి సభ్యులు రానున్నారని కావున వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమోరాలు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భద్రత విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులను శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు.
ఈసమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్,గుంటూర్ రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,గుంటూర్ ఎస్పి సతీష్ కుమార్,ఎస్పిఎఫ్ ఎస్పి యం.శంకర్ రావు,గుంటూరు అదనపు ఎస్పి శ్రీనివాసరావు,విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి,భద్రయ్య తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
EE PHMED నిజామాబాద్
కొటేషన్ నోటీస్
కొటేషన్ నోటీసు నెం. 01/2024 -25, తేది: 18-07-2024
పని పేరు - వార్డులోని వివిధ ప్రదేశాలలో ఓపెన్ జిమ్‌ల (10 సంఖ్యలు) సరఫరా మరియు ఫిక్సింగ్. TUFIDC లోన్ సహాయం కింద ఆర్మూర్ మున్సిపాలిటీలో నెం.1 నుండి 36 వరకు - అదనపు ఓపెన్ జిమ్ వస్తువుల సేకరణ కోసం కొటేషన్ నోటీసు ఆహ్వానించబడింది. కొటేషన్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 22-07-2024 మ॥ 2:30 గం॥లు. మరిన్ని వివరాల కోసం పని వేళల్లో EE PHMED నిజామాబాద్‌ని సందర్శించండి. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 6309506351.
సం/- EE PHMED నిజామాబాద్
DIPR.RO.No.330-DP/CL/Advt/1/2024-25 , Dt: 19-07-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
హయత్ నగర్ సర్కిల్ - 3
నిట్ నెం.E/5826/8/2024-25/123, తేది: 19-07-2024
పని పేరు: (4 పనుల కోసం) "బోనాలు పండుగ-2024 దృష్ట్యా వార్డు నెం.11-నాగోల్, 12 - మన్సూరాబాద్, 13-హయత్‌నగర్, 14-హయత్ నగర్ సర్కిల్-3లోని బిఎన్ రెడ్డి నగర్-3, GHMCలోని వివిధ ప్రదేశాలలో" దేవాలయాలకు అప్రోచ్ రోడ్ల కోసం కంకరను సరఫరా చేయడం మరియు విస్తరించడం అంచనా వ్యయం : 10.20 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 23-07-2024 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్ నగర్ సర్కిల్ - 3, GHMC, సెల్: 8790374055 & 7331189513. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్ నగర్ సర్కిల్- 3, GHMC
DIPR.RO.No.1939-PP/CL/Advt/1/2024-25 , Dt: 19-07-2024

BRIDGE AND ROOF COMPANY (INDIA) LTD.
(A GOVERNMENT OF INDIA ENTERPRISES)
CIN No. U27310WB1920GOI003601
ADVT. REF.NO.:BANDR/AD/EMPNT/2024-25
Bridge And Roof Co. (India) Limited, a Schedule B / Mini Ratna (Category-I), Central Public Sector Enterprise (CPSE) under the Ministry of Heavy Industries, Government of India, having Annual turnover of Rs. 4200 Crore (approx.) is inviting application from the eligible Advocates (as per The Advocates Act, 1961) for empanelment for handling various court cases pertaining to the Company in India. For details, please log into www.bridgeroof.co.in → Tender Section within the prescribed time period as mentioned there.

## తన భార్య శాంతికి జన్మించిన బిడ్డకు తండ్రి ఎవరు

- రాష్ట్ర హెూం మంత్రి అనితకు ఫిర్యాదు
- విద్యా వేత్త మదన్ మోహన్ ఆవేదన...



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాను అమెరికాలో ఉన్న సందర్భంలో తన భార్య శాంతికి జన్మించిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని రాష్ట్ర హోంమంత్రి అనితకు విద్యావేత్త, శాంతి భర్త మదన్మోహన్ ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంలో తన ఆవేదనను తెలియజేసి న్యాయం చేయాలని కోరారు. తన ప్రమేయం లేకుండా తన భార్య శాంతి ఒక మగ బిడ్డ కు జన్మనిచ్చిన సందర్భంలో సదరు శిశువుకు ప్రాణ హాని పొంచి ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు.
పవిత్రమైన దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్ హోదాలో విధులు నిర్వహిస్తూ ఈ విధంగా జరిగిన సంఘటనపై తాను తీవ్రంగా బాధపడుతున్నానని వెల్లడించారు. ఉన్నత విద్య అభ్యసించిన తన భార్య శాంతితో చట్టపరంగా ఎటువంటి విడాకులు తీసుకోలేదని స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విషయాన్ని పేర్కొంటూ తనకు న్యాయం చేయాలని విద్యావేత్త మదన్మోహన్ కోరారు

## గన్నవరం విమానాశ్రయంలో టిక్కెట్ కౌంటర్లు మూసివేత

### ఆలస్యంగా ఏడు సర్వీసులు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం విమానాశ్రయం నుంచి పలు విమాన సర్వీస్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాంకేతిక లోపం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్వేర్ సర్వర్లు నిలిచిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని విమానాశ్రయ అధికారులు తెలిపారు. దీనివలన పలు విమాన సర్వీసులు ఆలస్యంగా కొనసాగుతున్నాయని చెప్పారు. బోర్డింగ్ ప్రాసులపై, మాన్యువల్ గా రాసి పంపించడం జరుగుతుందని గన్నవరం ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఏకే లక్ష్మీ కాంత్ రెడ్డి మీడియాకు తెలిపారు. రోజ కు గన్నవరం నుండి 23 విమాన సర్వీసులు వివిధ ప్రదేశాలకు బయలుదేరి వెళ్ళవలసి ఉన్నాయి..
ఇప్పటి వరకు 13 విమాన సర్వీసులు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరగా,అందులో 7 విమాన సర్వీసులు ఆలస్యంగా బయలుదేరి వెళ్లాయని చెప్పారు. క్లౌడ్ సర్వర్, మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలలో విమాన సర్వీసులకు ఇదే పరిస్థితి.నెలకొన్నదన్నారు. ఇప్పటికే ఆన్లైన్లో బుకింగ్ చేసుకుని వస్తున్న విమానయాన ప్రయాణికులకు, మాన్యువల్ గా బోర్డింగ్ పాసులు ఇస్తున్నామని చెప్పారు. గన్నవరం విమానాశ్రయంలో టికెట్ల కౌంటర్లో ప్రయాణికులకు టికెట్లు నిలిపివేశామని చెప్పారు. ఇదే ప్రాబ్లం రెండు మూడు రోజులు కొనసాగితే, విమాన సర్వీసులు నడపడం కష్టమని చెప్పారు.

## ప్రతీ జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంను పరిగణనలోకి తీసుకుని ప్రతీ జిల్లా కేంద్రంలోనూ ప్రభుత్వం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు అధికారులను అప్రమత్తం చేసినట్టు విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి అనిత తెలిపారు. ఏలూరు,అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మంత్రి అనిత.మాట్లారు. ఆయా జిల్లాలో వర్షాలపై తీసుకుటుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంల నుంచి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

## ఏపీలో 15 గ్రామాలు, తెలంగాణలో 3 గ్రామాల్లో వరద నీరు

ఏపీ బ్యూరో, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో వర్షాలు తీవ్రంగా నమోదు కావడంతో చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అలెర్ట్ చేశారు. గురువారం రాత్ర సీఎంవో అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులను తెలుసుకున్నారు. ఏపీలో 15 గ్రామాలు, తెలంగాణలో 3 గ్రామాల్లో వరద నీరు చేరే ప్రమాదం ఉందని అధికారులు తెలియ చేశారు. ఏలూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద నీరు అధికంగా చేరుతుండటంతో పెద్దవాగుకు రెండు చోట్ల గండిపడే ప్రమాదం.ఉందని గుర్తించి , నష్టం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా చూడాలని అధికారులకు సీఎం ముందస్తు ఆదేశాలు. జారీ చేశారు.

REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
వరంగల్ బ్రాంచ్ : డోర్ నెం. 1-7-871/1, 1వ అంతస్తు, వినాయక ప్లాజా, హంటర్ రోడ్, హన్మకొండ, వరంగల్ - 506 001.
డిమాండ్ నోటీసు
స.నెం.1: రుణగ్రహీత: శ్రీ బిర్రు కట్టయ్య, S/o, దూడయ్య బిర్రు, ఇం.నెం.15-6-317, రామన్నపేట్, వరంగల్ - 506 002. అలాగే ఇక్కడ: ఇం.నెం. 12-8-216/4, సంతోషిమాత కాలనీ, వరంగల్ - 506 002. సహ-రుణగ్రహీత : శ్రీమతి బిర్రు శారద, W/o, బిర్రు కట్టయ్య, ఇం.నం. 15-6-317, రామన్నపేట్, వరంగల్ - 506 002. అలాగే వద్ద : ఇం.నం. 12-8-216/4, సంతోషిమాత కాలనీ, వరంగల్ - 506002. ఇంకా వద్ద : మాదిగ ప్రజారోగ్య కార్మిక పిల్లల మున్సిపల్ SLCC సొసైటీ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ - 506002. హామీదారు -I : శ్రీ రవి రాజ్ ఎస్రామ్, S/o, రాజేందర్ ఎస్రామ్, ఇం.నెం. 15-7-136/211, రామన్నపేట్, వరంగల్ - 506 002. ఇంకా వద్ద : S.H. ముఖద్దం, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్, వరంగల్ - 506 002. హామీదారు -II (లోన్ Ac/No. WGL00107 ) : శ్రీమతి ఎస్రామ్ నీలా, W/o, యెల్లయ్య, ఇం. నం. 15-6-231 పాపయ్యపేట, వరంగల్ - 506 002. ఇంకా వద్ద: P.H. వర్కర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ - 506002.
డిమాండ్ నోటీసు తేదీ: 07-05-2024, లోన్ A/c నం.2181860000107 & 2181860000217 మంజూరు తేదీ: 08-08-2016 & 29-07-2017, లోన్ రకం: ఇంటి నిర్మాణం వ్యయం: రూ. 24,50,000/- రూ. 6,00,000/- NPA తేదీ: 29-01-2024 లోన్ బకాయి మొత్తం రూ.20,55,568/- & రూ.5,27,694/- 07-05-2024 నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.
ఆస్తి వివరణ : ప్లాట్ నెం. 103 ప్రకటనలో ఉన్న ఇల్లు 179.19 చ.గ.లు లేదా 149.80 చ.మీ. ఫోర్ట్ వరంగల్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 1780, 1781 & 1783 (పాతది), 1297, 1298 & 1300 (కొత్తది), హంటర్ రోడ్ లోపల (రామన్నపేట్), వరంగల్ నగరం మరియు జిల్లా, మరియు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంది మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప జిల్లా/సబ్-రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ లోపల మరియు సరిహద్దులు: సరిహద్దులు:- తూర్పు: ప్రాప్. 100 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: జి. శంకరయ్య & ఇతరుల ఓపెన్ ల్యాండ్, ఉత్తరం: ప్లాట్ నెం. 102, దక్షిణం: ప్లాట్ నెం. 104 & 105.
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెప్పిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్ పోస్టు ద్వారా అకనాలడ్జ్ డ్యూతో మీ అందరికీ నోటీసు పంపబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & క్రింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం కలిగి ఉంది, ఇందులో లీజు అసైన్‌మెంట్ సేల్ ద్వారా బదిలీ చేసే హక్కు, సురక్షితమైన ఆస్తుల నిర్వహణ, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయడానికి ఎవరినైనా నియమించండి. సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు.సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.
తేది: 07-05-2024 అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## రాంకో సిమెంట్ ప్రమాదంలో మృతి చెందిన నాగులు కుటుంబానికి
# కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

### సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగ్గయ్యపేట మండలం జయంతి పురం సమీపంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో అశువులు బాసిన మూధవతు నాగులు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట మండలం బూదవాడలో అల్ట్రాటెక్ బాలాజీ సిమెంట్ ఫ్యాక్టరీ, వెనువెంటనే నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం, తరువాత పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రమాదం, అనకాపల్లిలో వసంత కెమికల్స్లో ప్రమాదం ఇప్పుడు జగ్గయ్యపేటలో రాంకో సిమెంట్ కంపెనీలో ప్రమాదం చూస్తుంటే పరిశ్రమల శాఖ అధికారులు మొద్దు నిద్రపో తున్నట్లు ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందినట్లు కొట్టొచ్చినట్లు కనపబడుతుందన్నారు. కార్మికుల ప్రాణాలకు సమాధులు కడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రమాదం జరిగితే బాధితులను ఓదార్చి నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా కార్మికుల ప్రాణాలకు వెలకట్టి తంతు ముగిస్తున్నారని విమర్శిం చారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగంపై, కంపెనీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవటం వల్ల పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మూధవతు నాగులు కుటుంబానికి జిల్లా అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని దోనేపూడి శంకర్ కోరారు.

**నష్టపరిహారంపై అధికార, ప్రతిపక్ష నేతల తీరు గర్హనీయం: దోనేపూడి**

రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న ప్రమాదంలో మృతి చెందిన మూధవతు నాగులు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించే విషయంలో స్థానిక అధికార, ప్రతిపక్ష నేతల తీరును దోనేపూడి శంకర్ తీవ్రంగా గర్హయించారు. నాగులు కుటుంబ సభ్యులతో నాయకులు మాట్లాడి కేవలం రూ.12.5 లక్షలు తీసుకొండని చెప్పటం దుర్మార్గం అన్నారు. కమ్యూనిస్టు పార్టీ, ఇతర ప్రజాసంఘాలు బాధిత కుటుంబానికి కోటి రూపాయాలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా నాయకులు ఈ విధంగా కష్టాల్లో ఉన్న వారిని మోసం చేయటం సరికాదన్నారు. ఇటీవల సమీపంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం రూ.50లక్షలు చెల్లించిదని గుర్తు చేశారు. కంపెనీ నుంచి ముడుపులు తీసుకుంటూ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బాధిత కుటుంబానికి అండగా సీపీఐ ఉంటుందని, సరైన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు.


పాశ్చాత్య దేశాల వంట గదుల్ని జంక్ ఫుడ్స్ ఎప్పుడో దండయాత్ర చేసాయి. యూఎస్ లాంటి పశ్చిమ దేశాల్లో జంక్ ఫుడ్ లేకుండా ఒక్క పూటైనా గడవడం లేదు. 1950ల్లో మైక్రోబయాలజిస్ట్ మైఖేల్ జాకబ్సన్ రూపొందించిన జంక్ ఫుడ్ అనే పదం నేడు విశ్వ మానవాళి ఆరోగ్యాన్ని కబళించే స్థాయికి ఎదిగింది. జంక్ అనగా చెత్త అని జంక్ ఫుడ్ అనగా చెత్త లాంటి ఆహారమని అర్థం చేసుకోవాలి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, ప్రాకెట్/ప్రాసెస్డ్ ఫుడ్ అనేది భారత దేశమంతటా శర వేగంగా తిష్ట వేస్తున్నది. జంక్, ఫాస్ట్ ఫుడ్ కల్చర్ నేటి డిజిటల్ యుగ భారత యువతకు కూడా దురలవాటుగా మారుతున్నది. నాలుక రుచికి లొంగి జంక్ ఫుడ్సు లెట్టలేసుకుంటూ తింటున్న నవ యువత తమ ఆరోగ్యాలను తామే బలి తీసుకుంటున్నారు. వేగవంతమైన నేటి జీవనశైలిలో ఫాషన్ల పేరుతో మన యువత పాడు అలవాట్లకు లొంగి పోతున్నారు. జంక్ ఫుడ్స్ దురలవాటు వలలో చిక్కిన యువత తమ ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జంక్ ఫుడ్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లో, ముఖ్యంగా యువతలో జంక్ ఫుడ్

## భారత్‌లోనూ చెత్త ఫుడ్ సంస్కృతి!

ప్రతికూల ప్రభావాలను అవగాహన పరచడానికి ప్రతి ఏట 21 జూలై రోజున విశ్వ మానవాళి జాతీయ జంక్ ఫుడ్ దినం పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రతి ఏట పొగాకు దురలవాటుతో 8 మిలియన్ల మరణాలు సంభవిస్తే, జంక్ ఫుడ్ విష వలలో చిక్కడం వల్ల 11 మిలియన్ల మరణాలు నమోదు అవుతున్నాయనే ప్రమాదకర వార్త మనల్ని కలవరపరుస్తున్నది. 70 ఏళ్లు దాటిన వృాఎద్ధుల్లో సహితం జంక్ ఫుడ్ ఆధార అనారోగ్యాలతో 22 శాతం మంది మరణిస్తున్నారని తెలుస్తున్నది. అధిక చెక్కరలు, కొవ్వులు, ఉప్పు, ఎక్కువ కాలరీలు కలిగి పోషక విలువలు (మాంసకృాఎత్తులు, మినరల్స్, విటమిన్స్ సాంటివి) లేని ఆహార పదార్థాలను జంక్ ఫుడ్సా నిర్వచిస్తున్నాం. యూఎస్ లాంటి పశ్చిమ దేశాల్లో కాలుమోపి అక్కడి ప్రజలను వశపరుచుకున్న జంక్ ఫుడ్ కల్చర్ నేడు అన్ని దేశాల్లో నలుమూలల విస్తరించడం విచారకరం. సూపర్ మార్కెట్లు, మాల్స్ విస్తరించిన నేటి సమాజంలో జంక్, ప్రాసెస్డ్, ప్యాకెట్, ఫాస్ట్ ఫుడ్స్ విప్లవం వరదలా ఎగిసి పడడంతో ప్రజారోగ్యం కొట్టుకుపోతున్నది. రుచులు, రంగులు, అతి వేపుడు (డీప్ ఫ్రై) ఫుడ్స్ వినియోగదారుల నోట్లో నీళ్లు ఊరే విధంగా అయస్కాంతం వలె ఆకర్షిస్తున్నాయి. వీధుల్లో అమ్ముతున్న భారతీయ ఆహార పదార్థాలైన పూరీలు, పరాటా, కుల్చా, కచోరి, టిక్కా, బుజియా, నమ్కీన్, పొటాటో చిప్స్, పానీ పూరీ, ఆలు బజ్జీ, ఆలు సమోసా, ఆలు బోండా, బిర్యానీ, పకోడి లాంటివి కూడా జంక్ ఫుడ్స్ వర్గానికే వస్తాయని తెలుపుతున్నారు. బర్గర్లు, పిజ్జాలు, వైట్ బ్రెడ్, బేకరీ ఐటెమ్స్, వేపుళ్లు, కేకులు, పేస్ట్రీలు, ఫ్రెంచ్ ఫ్రైస్, ఐస్క్రీమ్లు, శీతల పానీయాలు, చాకొలెట్స్, చిప్స్, ప్రాసెస్డ్ మాంసం, ఛీజ్, స్ట్రీట్ ఫుడ్స్ లాంటి అనేక రుచికరమైన చెత్త చెదార ఆహార పదార్థాలు మనల్ని వశపరుచుకొని, మన ఆరోగ్యాలను హరిసేతున్నాయన్ తెలుసుకోవాలి. జంక్ ఫుడ్స్ నిత్యం తీసుకునే దురలవాటు కలిగిన పౌరుల్లో స్థూలకాయం, కొలెస్ట్రాల్ పెరగడం, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు లాంటి జీవనశైలి రుగ్మతలు కలుగుతున్నాయి. 93 శాతం మంది పిల్లలు వారానికి కనీసం రెండు సార్లు జంక్/ప్యాకెట్ ఫుడ్స్, 56 శాతం ఐస్క్రీమ్లు/చాకొలెట్స్, 40 శాతం పిల్లల లంచ్ బాక్సుల్లో జంక్ ఫుడ్స్ తీసుకుంటున్నారు. జంక్ ఫుడ్స్ వినియోగం పిల్లల్లో పెరగడంతో 10 శాతం మంది స్థూలకాయులుగా మారుతున్నారు. నేటి యువత ప్రతి రోజు బేకరీ ఐటెమ్స్ వైపు చూడడం సాధారణం అవుతున్నది. పాఠశాల పిల్లల్లో 44 శాతం బాలురు, 56 శాతం బాలికలు జంక్/ప్యాసెస్డ్ ఫుడ్స్ వాడుతున్నారు. ముఖ్యంగా కనీసం 14 శాతం మంది చాకొలెట్స్, 13 శాతం బేకరీ ఫుడ్స్, 7 శాతం శీతలపానీయాలు, 5 శాతం షుగర్ డ్రింక్స్ వాడుతున్నారని అంచనా వేస్తున్నారు. భారతంలో జంక్, ఫాస్ట్ ఫుడ్ సంస్కృాఎతి దినదినం వేగంగా విస్తరిస్తున్నది. నిన్న మహానగరాలకే పరిమితమైన జంక్ ఫుడ్స్ నేడు పల్లె పల్లెన వీధుల్లో తిష్ట వేసి ప్రజలను ఆకర్షిస్తున్నాయి, తమ విష వలలో పడేసుకుంటున్నాయి. 1996లో తొలిసారి మెక్డొనాల్డ్ జంక్ ఫుడ్ కేంద్రం భారత్లో నెలకొల్పబడి నేడు జంక్ ఫుడ్ తయారీదారులు పుట్టగొడుగుల్లా వీధి వీధిన వెలుస్తున్నాయి. ప్రతి ఏట 10 శాతం జంక్ ఫుడ్ వినియోగదారులు పెరగడంతో భారతదేశవ్యాప్తంగా నేడు 400లకు పైగా మెక్డొనాల్డ్ కేంద్రాలు, 380కి పైగా కెఎఫ్సి కేంద్రాలు ఆకర్షణీయ ప్రాంగణాలుగా వెలసి వినియోగదారులను తమ బుట్టలో వేసుకొంటున్నాయి. చిన్న కుటుంబాలు పెరగడం, తల్లితండ్రులు ఉద్యోగాలు చేయడం, పిల్లల ప్యాకెట్ మనీ వెసులుబాటు పెరగడం, ఆదాయాలు పెరగడం, ఇంటి వంటలకు చరమగీతం పాడడం, పిల్లలు రుచులకు బానిసలు కావడం లాంటి కారణాలతో జంక్ ఫుడ్స్ కల్చర్ వాయువేగంగా విస్తరిస్తున్నది. వ్యాధివ్యానిరోధకశక్తి పెంచడానికి ఉపకరించే వంటింటి అమ్మ చేతి వంటలను తీసుకోవడం ఉత్తమ మార్గం. మాంసాహారం, గుడ్లు, పాలు/పెరుగు, డ్రై ఫ్రూట్స్, పులుపు పదార్థాలు, విటమిన్ రిచ్ ఆహారం, ఖనిజ లవణాలు కలిగిన పదార్థాలు, పండ్లు, కూరగా యలు, ఆకుకూరలు, పోషకాహార పదార్థాలను తీసు కోవడం ఆరోగ్యకరం. వీటికి తోడుగా అల్లం, వెల్లుల్లి, మిరియాలు, సొంటి, మసాలా దినుసులు, పసుపు, ఉల్లిగడ్డలు లాంటి పదార్థా లున్న ఆహారం లాభదాయకం, ఆరోగ్య ప్రదాయకం. చక్కెరలు, ఉప్పు, కొవ్వులు అధికంగా ఉన్న ప్రమాదకర రుగ్మతలకు కారణ మైన ఆహార పదార్థాలను పూర్తిగా తగ్గించాలి. సంపూర్ణ ఆరోగ్యమే మహా భాగ్యం. రుచులకు లొంగి జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్, ప్యాకెట్, డీప్ ఫ్రై ఫుడ్స్ను స్లో పాయిజన్ గా భావించి దూరం చేసుకోవాలి. మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహార పదార్థాల మీద ఆధారపడతాయని తెలుసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే ఫుడ్స్ను తీసుకుందాం, మన ఆరేగ్యాన్ని మనమే కాపాడుకుందాం.

# ట్రబుల్ షూటర్‌కు పరేషాన్ యేనా?

● ఇక హరీష్ కు నిద్రలేనట్లేనా ?● బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి మారుతున్న ఎంఎల్ఏలు ● అభివృద్ధి పేరుతో గోడ దూకుతున్న బిఆర్ఎస్ ఏమ్మెల్యేలు ● పార్టీ మారిన ఎంఎల్ఏలు రాజీనామాలు చేసే అవకాశం లేదంటున్న కాంగ్రెస్
● పార్టీ మారిన బీఆర్ఎస్ ఎంఎల్ఏలు మాజీలు అయ్యేంతవరకు నిద్రపోననంటూ హరీశ్ రావు
● ఎంఎల్ఏలతో రాజీనామాలు చేయించే ఉద్దేశ్యం రేవంత్ రెడ్డి లేదంటూ గుసగుసలు



***విద్య వెంకట్***
***తెలంగాణ బ్యూరో, 9391618181***

గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ట్రబుల్ షూటర్ గా పేరుందిన హరీష్ రావు కు తాజాగా రాష్ట్ర రాజకీయాలు పరేషాన్ చేస్తున్నాయి. గతంలో రాష్ట్ర ఆవిర్భావానికి ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరినప్పటికీ చెల్లించని హరీష్ రావు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే తీవ్రంగా స్పందిస్తున్నారు. ఏకంగా శాసనసభ స్పీకర్ కు చేసి వారు అనర్హత కు గురయ్యేంతవరకు నిద్రపోనంటూ శపథం చేస్తున్నారు. ప్రతిజ్ఞలు చేయటం సులభమే కాని దాన్ని నిలుపుకోవటమే కష్టం. అలాగే నెరవేరని ప్రతిజ్ఞలు చేయటం వల్ల ఎలాంటి ఉపయోగమూ ఉండదు. ఇవుడిదంతా ఎందుకంటే బీఆర్ఎస్ లో కీలక నేత తన్నీరు హరీష్ రావు భీకర ప్రతిజ్ఞచేశారు. ఏమనంటే పార్టీమారిన బీఆర్ఎస్ ఎంఎల్ఏలు మాజీలు అయ్యేంతవరకు నిద్రపోనని. ఈ ప్రతిజ్ఞ హరీష్ ఎందుకు చేశారో తెలీదు. ఎందుకంటే ఇది నెవరేరే ప్రతిజ్ఞ అయితే కాదు. బీఆర్ఎస్ లో నుండి కాంగ్రెస్ లోకి మారిన పదిమంది ఎంఎల్ఏలు రాజీనామాలు చేసే అవకాశం లేదు. ఎంఎల్ఏలతో రాజీనామాలు చేయించే ఉద్దేశ్యం రేవంత్ రెడ్డికి ఏకోశానా లేదని అర్థమైపోతోంది. పార్టీలోకి తీసుకుని వాళ్ళతో రాజీనామాలు చేయించి, ఉపఎన్నికలు వచ్చేట్లు చేసి, మళ్ళీ వాళ్ళకే కాంగ్రెస్ టికెట్లిచ్చి గెలిపించుకోవటం అంటే జరిగేపనికాదని అందరికీ తెలుసు. ఉద్యమ సమయంలో ఏ ఉప ఎన్నికలు వచ్చినా ఆ ఎన్నికలకు ఇన్చార్జిగా వ్యవహరించే టి హరీష్ రావు భారత్ తెలంగాణ రాష్ట్ర సమితిలో షూటర్ గా పేరు తెచ్చుకున్నారు. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మేన అల్లుడైన తన్నీరు హరీష్ రావు పార్టీలోకి రకంగా మారారు. ఉద్యమ సమయంలో పార్టీ తరవున ఉద్యమ వేదికలపై ప్రసంగాలు, రాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రభుత్వంలో కీలక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కెసిఆర్ కు అండదండగా ఉన్నారు. కెసిఆర్ పై విమర్శించే వారిపై ఒంటి కాలుతో లేచే హరీష్ రావు తాజాగా పార్టీ మారుతున్న ఎమ్మెల్యేలను చూసి తట్టుకోలేకపోతున్నారు. దీంతో ఆయన ఘాటు ఘాటు విమర్శలు చేస్తూ పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనాహత గుఎం గురయ్యేంతవరకు అనార్హతకు గురయింతవరకు నిద్ర పోయేది లేదు అని ప్రకటించారు.

రాజీనామాలు చేయించి ఉపఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకోవటం ఎందుకు జరిగేపనికాదు ? ఎందుకంటే అంత అవసరం రేవంత్ కు లేదు కాబట్టే. పార్టీ మారిన ఎంఎల్ఏలతో రాజీనామాలు చేయించాలనే విలువలతో కూడిన రాజకీయాలు ఇవుడు ఎవరూ చేయటంలేదు. ఫిరాయింపుల విషయంలో రేవంత్ కు మార్గదర్శకుడిగా నిలిచిన కేసీయార్ కూడా ఈ పనిచేయలేదు కాబట్టి. పదేళ్ళ పాలనలో ప్రతిపక్షాలకు చెందిన నలుగురు ఎంపీలు, 25మంది ఎంఎల్ఏలు, 18 మంది ఎంఎల్సీలను బీఆర్ఎస్ లోకి కేసీయార్ లాక్కున్నారు. ఏ ఒక్కళ్ళతో కూడా రాజీనామా చేయించలేదు. పార్టీ మారిన ఎంఎల్ఏలు, ఎంఎల్సీలపై అనర్హత వేటువేయాలని టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ఎంత మొత్తుకున్నా కేసీయార్ లెక్కచేయలేదు. తాను అధికారంలో ఉన్నవుడు ఏమిచేశారో ఇవుడు రేవంత్ కూడా సేమ్ టు సేమ్ అదే పనిచేస్తున్నారు. కాబట్టి ఎంఎల్ఏలు రాజీనామాలు చేసేదిలేదు, హరీష్ నిద్రపోయేదీ లేదు. తాము అధికారంలో ఉండగా ఫిరాయింపుల విషయంలో కేసీయార్ ఏమిచేశారో హరీష్ కు తెలీదా ? అదే సీన్ ఇవుడు రిపీట్ అవుతుంటే ఎందుకింత గోలచేస్తున్నారో అర్థంకావటంలేదు. ఫిరాయింపు రాజకీయాలపై కేటీయార్, హరీష్ ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని తెలుసుకోవాలి. ఫిరాయింపులపై గోల చేయటమే కాకుండా హరీష్ ఏకంగా భీషణ ప్రతిజ్ఞ కూడా చేసేశారు. తన ప్రతిజ్ఞ నెరవేరేది కాదని హరీష్ తో పాటు అందరికీ తెలుసు. మరి తెలిసినా ఎందుకు ప్రతిజ్ఞ చేసినట్లు ? ఎందుకంటే ఇదొక రాజకీయ డ్రామా మాత్రమే. ఫిరాయించిన ఎంఎల్ఏల నియోజకవర్గాల్లో ఏదో కాస్త హడావుడి చేయాలి కదా. ఆ నియోజకవర్గాలను పట్టించుకోకపోతే, హడావుడి చేయకపోతే పార్టీ ఆ నియోజకవర్గాలను గాలికి వదిలేసిందని అనుకుంటారు. వెళ్ళిపోయిన ఎంఎల్ఏలు, మద్దతుదారులతో పాటు ఉన్న క్యాడర్ కూడా వెళిపోయే ప్రమాదముంది. ఎంఎల్ఏ, మద్దతుదారులు పోతేపోయారు కనీసం క్యాడర్ను అయినా కాపాడుకుందామన్న ఆలోచనతోనే హరీష్ ఏదేదో నోటికొచ్చినట్లు మాట్లడేసి భీషణ ప్రతిజ్ఞచేశారు. ఫిరాయింపు ఎంఎల్ఏలు రాజీనామాలు చేయాలంటే ముందు వాళ్ళే ఒప్పుకోరు. ఇదే సమయంలో రేవంత్ కూడా అంగీకరించరు. ఎందుకంటే అసెంబ్లీలో నెంబర్ గేమ్ అన్నది చాలా కీలకమైనది. అసెంబ్లీలో కాంగ్రెస్ నెంబర్ 64ను ఎంత ఎక్కువగా పెంచుకుంటే అంత సేఫ్ గా ఉంటుంది ప్రభుత్వం అని రేవంత్ తెలుసు. ఇవుడు ప్రభుత్వాన్ని సేఫ్ గా ఉంచుకోవటమే రేవంత్ టార్గెట్. అంతేకాని ప్రతిష్టకు పోయి ఫిరాయింపులతో రాజీనామాలు చేయించి, ఉపఎన్నికలు పెట్టించి మళ్ళీ గెలిపిచుకునేంత ఛాన్స్ తీసుకోరు. అందుకనే వాళ్ళు రాజీనామాలు చేయరు, రేవంత్ కూడా చేయించరని అందరికీ స్పష్టంగా తెలుసు. ఏదో గోలచేయాలి కాబట్టి కేటీయార్, హరీష్ నాయకత్వంలో హడావుడి జరుగుతోందంతే. ఫిరాయింపు ఎంఎల్ఏలు రాజీనామాలు చేసేట్లుగా హైకోర్టులో పోరాటం చేస్తాం అవసరమైతే సుప్రింకోర్టులో కూడా పోరాడుతామని చేసిన ప్రకటనలు అన్నీ ఉత్తుత్తివే. ఫిరాయింపుల మీద కోర్టులకు వెళితే ఏమవుతాయి ? ఏమీకావు. ఏ కోర్టు కూడా ఫిరాయింపు ఎంఎల్ఏలు రాజీనామాలు చేయాల్సిందే అని ఆదేశించవు. మహాయితే ఫిరాయింపు ఎంఎల్ఏల విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోమని స్పీకర్ కు సూచించగలవంతే. ఈ సూచనలను, సలహాలను స్పీకర్ పట్టించుకోరు. తమ సూచనను పట్టించుకోకపోతే కోర్టు కూడా ఏమీ చేయలేవు. ఈ విషయం బాగా తెలుసుకాబట్టి అప్పట్లో కేసీయార్ కూడా టీడీపీ, కాంగ్రెస్ నేతలు కోర్టులో కేసులు వేస్తే లెక్కేచేయలేదు ఇవుడు రేవంత్ కూడా అదే చేస్తున్నారు. కాబట్టి ఏ కోణంలో చూసినా హరీష్ రావుకు నిద్ర కరువే తప్ప ప్రతిజ్ఞ నెరవేరే అవకాశమే లేదు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకుంటూనే అభివృాఎద్ధి కోసం తమ పార్టీలో చేరుతున్నారని ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో చేరిన ఎమ్మెల్యేలకు మరింత ధైర్యాన్ని నూరిపోసినట్లు అవుతుంది. అంతేగాక రైతు రుణమాఫీ విషయంలో కూడా హరీష్ రావు రెండు లక్షల రుణమాఫీ చేస్తే తాను పదవికి రాజీనామా చేస్తానని సైతం చాలెంజ్ విసిరారు. మరోవైపు పటాన్ చెరువు టిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొరపాటున హరీష్ రావు. బీఆర్ఎస్ కండువా వేసుకోబోయి టీఆర్ఎస్ కండువా వేసుకుని ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ అభిప్రాయాలను చాలా మంది కొట్టిపారేస్తున్నారు. ఎవరో చిన్నా చితకా నేతలు అయితే అలా అనుకోవచ్చు గానీ పార్టీ అగ్రనేతల్లో ఒకరు, సీనియర్ అయిన హరీష్ రావు ఇలా చేయడం రాజకీయ విశ్లేషకులకు కూడా అంతు చిక్కడం లేదు. ఈ సమావేశంలో మాట్లాడిన హరీష్ రావు బీఆర్ఎస్ను వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్న ఎమ్మెల్యేలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు తాము నిద్రపోమని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో పోరాటం చేస్తామని తెలిపారు. ఆ నాయకుల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని హరీష్ రావు జోస్యం చెప్పారు. 2001లో పిడికెడు మందితో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంతో రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని పేర్కొన్నారు.

గూడెం మహిపాల్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మూడు సార్లు ఎమ్మెల్యేని చేసిందని పార్టీ ఏం తక్కువ చేసిందని ఆయన పార్టీ మారారని మండిపడ్డారు. గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యం కోల్పోవద్దని హరీష్ రావు కార్యకర్తలకు ధైర్యం నూరిపోసే ప్రయత్నం చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిని అనార్హత వేటు వేయాలని ఒకవైపు రైతు రుణమాఫీ విషయంలో రాజీనామా సవాల్ తో ముందుకు వచ్చిన ట్రబుల్ చోట హరీష్ రావు భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారారు. రైతు రుణమాఫీ గడువు ఆగస్టు 15 వరకు ఉండగా ఇప్పటికే 11మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ విలీనం అయ్యేంతవరకు ఎమ్మెల్యేలు చేరుతూనే ఉంటారని ప్రభుత్వం పక్షాన సీనియర్ కాంగ్రెస్ నేతలు, మంత్రులు తేల్చి చెబుతున్నారు. దీంతో తెలంగాణ రాజకీయాలు రసవతరంగా మారాయి. హరీష్ రావు అసలు ఇక నిద్రపోతారా? నిద్రపోరా? అన్న విషయం తెలవాలంటే మరికొన్ని రోజులు గడవాల్సిందే!

# యూపీ బీజేపీలో ముసలం పుట్టిందా?

● యుపిలో విజయం దక్కక యోగీపై చిర్రు బుర్రులు ● ఆరెస్సెస్ బలమైన పునాదులు ఉన్నా కొన్ని సీట్లకే పరిమితం
● షాక్ ఇచ్చిన మూడోసారీ లోకసభ ఫలితాలు ● యోగికి కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య విభేదాలు తీవ్రం
● యోగీని తొలగిస్తే నితిన్ గడ్కరీకి కూడా ప్రమాదం



**బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

బీజేపీ 2014 సార్వత్రిక ఎన్నికల్లో గెలవగానే మోదీ హవా..ఒక్కసారిగా పెరిగింది. బీజేపీ అగ్రశ్రేణి నాయకులు ఎల్.కే. అద్వానీ,మురళీ మనోహర్ జోషీ లను వయసు పెరిగిందనే నెపంతో పార్టీలోనూ,ప్రభుత్వ కార్యకలాపాలలోనూ వారిని దూరం పెట్టారు. 2019లో మెజార్టీ పెంచుకుంటూ మరోసారీ బీజేపీకి విజయం దక్కగానే ప్రధానిగా మోదీ పగ్గాలు చేపట్టగానే ఆయనకు పార్టీలోనూ,ప్రభుత్వం లోనూ ఎదురులేకుండా పోయింది. స్మృ స్వరాజ్,తరువాత రాజనాథ్ సింగ్ కు మోదీ కీలక పదవులు ఇవ్వడంతో మోదీనీ ఎధిరించే సాహసం ఆయన చేయలేదు. ఇక బీజేపీలో మోదీకి పోటీ ఇవ్వగలిగిన స్థాయి,నితిన్ గడ్కరీ,యోగీ ఆధిత్యానాథ్ పేర్లు బాగా వినపడ్డాయి. రెండవసారీ మోదీ ప్రధాని కాగానే వీరిద్దరి ప్రాముఖ్యత తగ్గించటానికి ప్రయత్నాలు జరిగాయి.కానీ వీరిద్దరికీ పార్టీలనూ,ఆరెస్సెస్ లోనూ బలమైన పునాదులు ఉన్నాయి. అందువల్ల ఆ ప్రయత్నాలు కొనసాగలేదు. మూడోసారీ మోదీ కోరుకున్నట్లు బీజేపీకి తిరుగులేనీ మెజార్టీ వచ్చివుంటే వీరిద్దరికీ ఉద్వాసన తప్పదనీ మొన్న జైలు నుంచి తిరిగి రాగానే తన మొదట ఎన్నికల ప్రసంగంలోనే కేజ్రీవాల్ స్పష్టం చేశారు. 2025లో మోదీకి 75 ఏళ్ళు వస్తున్నందున తన అనుచరుడు,నమ్మకస్తుడు అమిత్ షాను ప్రధానిగా నియమించటానికి అడ్డుగా రాగల యోగీఆధిత్యానాద్,నితిన్ గడ్కరీలను ఏదో మిషతో తొలగిస్తారు అని ఆయన బలంగా ప్రచారం చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. ఇప్పుడు మూడోసారీ లోకసభ ఫలితాలు ఇచ్చిన షాక్ నుంచి ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇంకా బయటపడటం లేదు. ఇంతకాలం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాటే శాసనంగా నడిచిన ఆ పార్టీలో ఇప్పుడు అసంతృాఎప్తి గళాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా యోగి ఆదిత్యనాథ్ కు ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య విభేదాలు తీవ్రమయ్యాయనే ప్రచారం జరుగుతుంది. ఇటీవల పరిణామాలు ఈ ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి. ఒకవైపు లోక్ సభ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలకు బాధ్యత వహిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి భూపేంద్ర చౌదరి రాజీనామా చేయాలని నిర్ణయించారు. ఇది ఇలా ఉండగా త్వరలో యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలు బీజేపీకి మరో సవాల్ గా మారాయి.

సీఎం డిప్యూటీ సీఎం మధ్య వివాదం: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్,డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య మధ్య విభేదాలు మొదలయ్యాయి. గత నెల రోజులుగా మంత్రులతో యోగి నిర్వహించిన సమావేశాలకు మౌర్య హాజరు కావడం లేదు. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలో మౌర్య మాట్లాడుతూ..పార్టీ కంటే ఎవరు పెద్దకాదు. ప్రభుత్వం కూడా పార్టీ కంటే ఎక్కువ కాదు అని చేసిన వ్యాఖ్యలు యోగిని ఉద్దేశించి చేసినవే అనే భావన నెలకొన్నది. మరోవైపు యూపీలో లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ సీట్లు 62 నుంచి 33 కి తగ్గిపోవటం పట్ల బీజేపీ నేతలు వ్యక్తిగత సంభాషణల్లో యోగి వైఖరిని నిందిస్తున్నారు. ఆయన పాలనా తీరువల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. యోగీ మాత్రం అతి ఆత్మవిశ్వాసం వల్లనే తక్కువ సీట్లు వచ్చాయని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాజీనామా:

లోక్ సభ ఎన్నికల్లో యూపీలో పార్టీకి వచ్చిన వ్యతిరేక ఫలితాలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి నిర్ణయించారు. యూపీ వ్యవహారాలు బీజేపీ హై కమాండ్ కు కూడా తలనొప్పిగా మారాయి. దీంతో యోగీ, మౌర్య, భూపేంద్రతో నరేంద్ర మోడీ, అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వరస సమావేశాలు నిర్వహించారు. బీజేపీలో ఈ పరిస్థితి పై సమాజవాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ... అంతర్గత కలహాలతో బీజేపీ మునిగిపోతున్నదని పేర్కొన్నారు.ఒక వేళ యోగీ ఆదిత్యానాథ్ ను తోలగించటమే జరిగితే, నితిన్ గడ్కరీకి కూడా ప్రమాదం పొంచి ఉంది. కానీ ఈ విషయం అంత తేలిక కాదు.

# ఫోర్ వాటర్ ద్వారా నీటిని ఒడిసి పట్టాలి

**డా. యం. సురేష్ బాబు**
**9989988912**

సుప్రసిద్ధ భారతీయ పర్యావరణవేత్త నీటి సంరక్షణావేత్త అనుపమ్ మిశ్రా అభివృాఎద్ధి చేసిన వినూత్న నీటి నిర్వహణ వ్యూహం ఫోర్ వాటర్స్ భావన. ఈ భావన నాలుగు రకాల నీటి వనరుల స్థిరమైన నిర్వహణను నొక్కి చెబుతుంది, ఈ వ్యూహాన్ని మన ఆంధ్రప్రదేశ్ కు చెందిన నీటి పారుదల ఇంజినీర్ శ్రీ హనుమంతరావు విస్తృాఎత ప్రచారం చేశారు. ముఖ్యంగా కాలానుగుణ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో భవిష్యత్తులో ఉపయోగం కోసం వర్షపు నీటిని సంగ్రహించడం మరియు నిల్వ చేయడం. రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్, ట్యాంకులు కుంటలు తలపిరి చెరువులు వంటి వివిధ పద్ధతుల ద్వారా దీనిని సాధించవచ్చు. వర్షపు నీటిని మట్టిలోకి చొచ్చుకుపోయేలా చేయడం మరియు జలాశయాలను తిరిగి నింపడం ద్వారా భూగర్భజల వనరులను రీఛార్జ్ చేయడం నిర్వహించడం. చెక్ డ్యామ్లు, రీఛార్జ్ వెల్స్ కాంటూర్ ట్రెంచ్లను నిర్మించడం వంటి సాంకేతికతలు భూగర్భ జలాల రీఛార్జ్ను పెంచడానికి ఉపయోగించబడతాయి. నదులు, సరస్సులు రిజర్వాయర్ల వంటి ఉపరితల నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా వ్యవసాయ, గృాఎహ మరియు పారిశ్రామిక అవసరాలకు స్థిరమైన నీటి సరఫరాను నిర్ధారించడం. ఇందులో నీటి వనరులను కాలుష్యం నుండి రక్షించడం, నీటి ప్రవాహాన్ని నిర్వహించడం ఆనకట్టలు మరియు ట్యాంకుల వంటి నిల్వ నిర్మాణాలను నిర్మించడం వంటివి ఉంటాయి. మల్చింగ్, కాంటూర్ దున్నడం అడవుల పెంపకం వంటి తగిన భూ నిర్వహణ పద్ధతుల ద్వారా నేల తేమ ను సంరక్షించడం. ఈ పద్ధతులు నేలలో నీటిని నిలువుకోవడానికి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మరియు నేల కోతను తగ్గించడానికి సహాయపడతాయి. ఫోర్ వాటర్స్ భావన నీటి నిర్వహణకు సమగ్ర విధానాన్ని ప్రోత్సహిస్తుంది, ముఖ్యంగా శుష్క మరియు పాక్షిక-శుష్క ప్రాంతాల్లో కమ్యూనిటీలు, వ్యవసాయం పర్యావరణ వ్యవస్థలలో మద్దతునిచ్చే స్థిరమైన స్థితిస్థాపక నీటి సరఫరా వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది నీటి కొరతను పరిష్కరించడానికి నీటి సంరక్షణను ప్రోత్సహించడానికి సమాజ ప్రమేయం, సాంప్రదాయ జ్ఞానం స్థానిక పరిష్కారాలను నొక్కి చెబుతుంది. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో కరువు పీడిత ప్రాంతం అయిన రాయలసీమ, ఉత్తర తెలంగాణ అభివృాఎద్ధిలో ఫోర్ వాటర్స్ భావన కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భావనను అమలు చేయడంలో వర్షపు నీరు, భూగర్భ జలాలు, ఉపరితల జలాలు మరియు నేల తేమను నిర్వహించడానికి సమగ్ర వ్యూహం ఉంటుంది, తద్వారా నీటి లభ్యతను మెరుగుపరచడం మరియు స్థిరమైన అభివృాఎద్ధిని ప్రోత్సహించడం. రెయిన్వాటర్ హార్వెస్టింగ్ ద్వారా భవిష్యత్ ఉపయోగం కోసం వర్షపు నీటిని సంగ్రహించడం మరియు నిల్వ చేయడం. పైకప్పుపై వర్షపు నీటి నిల్వ వ్యవస్థల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. పైకప్పుల నుండి సేకరించిన వర్షపు నీటిని ట్యాంకులలో నిల్వ చేయవచ్చు లేదా భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడానికి మళ్లించవచ్చు.

కమ్యూనిటీ-లెవల్ హార్వెస్టింగ్ ద్వారా వర్షపు నీటి ప్రవాహాన్ని సంగ్రహించడానికి పెద్ద కమ్యూనిటీ ట్యాంకులు లేదా చెరువులను నిర్మించాలి. పొడి కాలంలో ఈ నిర్మాణాలు కీలకమైన నీటి వనరుగా ఉపయోగపడతాయి. కాలానుగుణ ప్రవాహాలు మరియు నదులపై చెక్ డ్యామ్లను నిర్మిస్తే తరచుగా మట్టి లేదా కాంక్రీటు అడ్డంకులు నీటి ప్రవాహాన్ని నెమ్మదిస్తాయి, ఇది భూమిలోకి చొచ్చుకుపోయేలా చేస్తుంది. పెర్కొలేషన్ పిట్స్, రీఛార్జ్ వెల్స్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా చేయడానికి జలాశయాలను తిరిగి నింపడానికి వ్యూహాత్మక ప్రదేశాలలో పెర్కొలేషన్ పిట్స్ రీఛార్జ్ బావులను తవ్వించాలి. కాంటౌర్ ట్రెంచ్లు మరియు బండ్లు ద్వారా ప్రవాహాన్ని తగ్గించడానికి మరియు భూగర్భజలాల రీఛార్జ్ను పెంచడానికి వ్యవసాయ భూమిపై కాంటౌర్ ట్రెంచ్లు మరియు బండ్లను నిర్మించాలి. సాంప్రదాయ ట్యాంకులు మరియు చెరువులు పునరుద్ధరించడం ద్వారా వాటి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం మరియు బాష్పీభవన నష్టాలను తగ్గించవచ్చు.

ఇంటర్లింకింగ్ వాటర్ బాడీస్ ద్వారా ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన ట్యాంకులు మరియు చెరువుల నెట్వర్క్ను రూపొందిస్తే, ఒక ప్రాంతం నుండి మిగులు నీటిని మరొక ప్రాంతానికి మళ్లించడం ద్వారా నీటి కొరత తగ్గుతుంది. వాటర్షెడ్ అభివృాఎద్ధి ద్వారా ఉపరితల నీటి లభ్యత నేల సంరక్షణను మెరుగుపరచడానికి వాటర్షెడ్లను అభివృాఎద్ధి చేయలి. ప్రవాహాలు, కోతను తగ్గించడానికి అటవీ పెంపకం, నేల సంరక్షణ చర్యలు ఇందులో ఉన్నాయి.

వ్యవసాయానికి మద్దతుగా మరియు నేల కోతను తగ్గించడానికి నేల తేమను నిలువుకోవాలి.

నేల ఉపరితలాన్ని కవర్ చేయడానికి సేంద్రీయ మల్చను ఉపయోగిస్తే, తేమను



నిలువుకోవడంలో సహాయపడుతుంది, బాష్పీభవనాన్ని తగ్గిస్తుంది అలాగే నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేల భంగం తగ్గించి నేల తేమను నిలువుకోవడంలో సహాయపడే పరిరక్షణ సాగు పద్ధతులను రైతులు అనుసరించాలి. అగ్రో ఫారెస్ట్రీ మెరుగుపరుచుకోవాలి, కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్ మరియు కెపాసిటీ బిల్డింగ్, రైతులు, స్థానిక నివాసితులకు వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ మరియు నేల తేమ సంరక్షణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించినప్పుడే వ్యవసాయం మనుగడ అలాగే సాగునీరు తాగునీరు ఎద్దడిని నిర్మూలించవచ్చు.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్



## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల లాభాల పరంపరకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. వచ్చే వారం కేంద్ర బడ్జెట్ ప్రకటన నేపథ్యంలో ముఖ్యంగా మిడ్క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో ఒక్క సెషన్లో ఏకంగా రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం రూ.454.4 లక్షల కోట్ల నుంచి రూ.446.4 లక్షల కోట్లకు తగ్గింది.సెన్సెక్స్ ఉదయం 81,585.06 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,343.46) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. చివరికి 738.81 పాయింట్ల నష్టంతో 80,604.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 269.95 పాయింట్ల నష్టంతో 24,530.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.66గా ఉంది. సెన్సెక్స్లో ఇన్ఫోసిస్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, హెచ్సీఎల్ టెక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర కాస్త క్షీణించి 2,414.30 డాలర్ల వద్ద కొనసాగుతోంది.మైక్రోసాఫ్ట్ ప్రభావం లేదు: మైక్రోసాఫ్ట్లో తలెత్తిన అంతరాయం ప్రభావంపై తమపై లేదని బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు ప్రకటించాయి. తమ సేవలు యథావిధిగా కొనసాగినట్లు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్లో తలెత్తిన సాంకేతిక అంతరాయం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్ సేవలతో పాటు లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీలూ ప్రభావితమైన నేపథ్యంలో ఈ మేరకు ప్రకటన విడుదల చేశాయి.మా సేవలపైనా నో ఎఫెక్ట్: మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం వల్ల తమ బ్యాంకింగ్ సేవలపై ఎలాంటి ప్రభావం పడలేదని ఎస్బీఐ స్పష్టంచేసింది. బ్యాంకింగ్ సేవలు యథాతథంగా పనిచేశాయని ఎస్బీఐ ఛైర్మన్ దినేశ్ ఖారా పేర్కొన్నారు.


## నెబులైజర్లపై ఒమ్రాన్ హెల్త్కేర్



ఒమ్రాన్ హెల్త్కేర్ కార్పొరేషన్ జపాన్ అనుబంధ సంస్థ - హోమ్ హెల్త్ మానిటరింగ్ పరికరాలను అందించటం ద్వారా ప్రసిద్ధి చెందిన ప్రముఖ సంస్థ, ఒమ్రాన్ హెల్త్కేర్ ఇండియా, సమర్థవంతమైన రీతిలో ఔషదాలు పనిచేయటం ద్వారా శ్వాసకోశ సమస్యలను అధిగమించటానికి మరియు ముఖ్యంగా పిల్లలలో వ్యాధి నిర్వహణను మెరుగుపరచడానికి విస్తృత శ్రేణిలో నెబు లైజర్లను కలిగి ఉంది. ఊపిరితిత్తుల మందులను త్వరగా అందజేయడంలో ఖచ్చితత్వం కారణంగా, ఆస్తమా వ్లా మొదలైన శ్వాసకోశ వ్యాధుల నిర్వహణలో ముఖ్యమైన పాత్రను నెబు లైజర్లు పోషిస్తాయి.ఒమ్రాన్ హెల్త్కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) తెసుయా యమాడా మాట్లాడుతూ, తీవ్రమైన వాయు కాలుష్యం మరియు ఇతర కారణాల వల్ల దాదావు 100 మిలియన్ల మంది శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో మాత్రమే పెరుగుతున్న ఆస్తమా సంబంధిత మరణాల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. 1990లో, ఆస్తమాతో మరణించిన వారి సంఖ్య దాదావు 150,000, కానీ ఇప్పుడు అది 200,000 దాటింది మరియు పెరుగుతూనే ఉంది..అని అన్నారు. నెబులైజర్లు లాంటి అధిక-నాణ్యత పరికరాలతో, ఖచ్చితత్వం, మరియు సౌలభ్యాన్ని అందించడం ద్వారా ఒమ్రాన్మా గోయింగ్ టు జీరో మిషన్కు అనుగుణంగా శ్వాస రుగ్మతలు లేని ప్రపంచాన్ని సృష్టించడానికి కుటుంబాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు.

### టాటా మోటార్స్ నుంచి

## ఎస్యూవి కూపేతో టాటా కర్వ్




ముంబై : ఎస్యువి డిజైన్లో కొత్త శకాన్ని నిర్వచిస్తూ, భారతదేశవు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు అయిన టాటా మోటార్స్, ఈరోజు టాటా కర్వ్వ ఐసిఈ మరియు ఈవీలను ఆవిష్కరించింది. శక్తివంతమైన తత్వశాస్త్రం, రూపం మరియు పనితీరుతో వుట్టిన క్యావ్ భారతదేశవు మొట్టమొదటి ఎస్యువి కూపే. కొత్త-యుగం ఎస్యువి టైపోలాజీని ప్రదర్శిస్తూ, కుర్వ్ ఒక ఎస్యువి మొండితనాన్ని మరియు ఆచరణాత్మకతను కూపే యొక్క చక్కదనం మరియు స్పోర్టి సిల్హౌట్తో కళాత్మకంగా మిళితం చేస్తుంది. ఆగష్టు 7న ప్రారంభించబడుతోంది, సరికొత్త క్రూవ్ టాటా మోటార్స్ యొక్క బలమైన బహుళ-పవర్ట్రెయిన్ వ్యూహాన్ని అనుసరిస్తుంది మరియు దాని ఈవివెర్షన్లో మొదట అందుబాటులో ఉంటుంది, దీని తరువాత దాని ఐ కౌంటర్ త్వరలో వస్తుంది.
ఆవిష్కరణ గురించి టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ మరియు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ, టాటా మోటార్స్ భారతీయ ఎస్యువి రంగానికి మార్గదర్శకంగా నిలిచింది. ఇంకా ఎక్కువ ఏమిటంటే, గొప్ప రహదారి ఉనికిని అలాగే మెరుగైన కార్యాచరణను అందించే వినూత్న డిజైన్లు అయినప్పటికీ మేము వర్గానికి పదేపదే అంతరాయం కలిగించాము. అసలు సియెర్రా, సఫారి, నెక్సాన్, పంచ్ మరియు హారియర్ ఈ డిజైన్ ఎస్యువిలలో మార్కెట్ నాయకత్వానికి నిదర్శనం. ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ మరియు మా ఎస్యువి పోర్ట్ఫోలియోను మరింత బలోపేతం చేయడానికి, మేము టాటా కర్వ్వ - భారతదేశవు మొట్టమొదటి ఎస్యువి కూపే - ప్రీమియంలో కూపే బాడీ స్టైల్ను ప్రజాస్వామ్యం చేసే విఘాతకరమైన డిజైన్ని పరిచయం చేయడం ద్వారా ఎఫెర్వెసెంట్ మరియు ఆస్పిరేషనల్ మిడ్ ఎస్యువి కేటగిరీలోని అయోమయాన్ని మరోసారి బ్రేక్ చేసాము. కేటగిరీలు, సెగ్మెంట్ పనితీరులో ఉత్తమమైనవి మరియు మునుపెన్నడూ చూడని ఆచరణాత్మకతను అందిస్తాయన్నారు.

## కేవీబీ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు వెల్లడి



హైదరాబాద్: కరూర్ వైశ్యాబ్యాంక్ 2024 జూన్ 30 నాటితో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలని ప్రకటించింది.ఈ సందర్భంగా కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రగతి, లాభదాయికత, సొత్తు నాణ్యత అనే మూడు మార్గదర్శక ప్రమాణాల ఆధారంగా చేస్తున్న కృషి ఫలితంగా మరొక బలమైన త్రైమాసిక పనితీరుని కనబర్చగలిగామన్నారు. బ్యాంక్ పనితీరు నిర్వహణా సూచికలు మా మార్గదర్శకాలకి అనుగుణంగానే వున్నాయనీ బ్యాంక్ స్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. ర్ఎఎం విభాగాల్లో సమగ్ర అభివృద్ధి ఎంతో ప్రోత్సహకరంగా వుందనీ, ఈ ఆర్థిక సంవత్సరం బలంగా ప్రారంభమైందని ఇది ఎత్తిచూవుతోందన్నారు. ఇదే తీరు కొనసాగుతుందని, రాబోయే త్రైమాసికాల్లో పనితీరు మరింత మెరుగుపరుచుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంటామని నమ్మకం వుంది అన్నారు. మొత్తం వ్యాపారం రూ. 1,70,059 కోట్లు దాటిందనీ, అన్ని వ్యాపార విభాగాల్లో కలిపి సాధించిన ప్రగతి ఈ త్రైమాసికలో రూ. 459 కోట్ల నికర లాభం పొందడానికి దోహదం చేసిందన్నారు. బ్యాలెన్స్ షీట్ పరిమాణం 15.08 శాతం వృద్ధితో 2024 జూన్ 30 నాటికి రూ. 1,08,874 కోట్లుగా వుంది, 2023 జూన్ 30 నాటికి అది రూ. 94,607 కోట్లుగా వుండేది. 2024 జూన్ 30 నాటికి మొత్తం వ్యాపారం రూ. 1,70,059 కోట్లుకాగా, గత ఏడాది కన్నా 15.16 శాతం వృద్ధితో రూ. 22,388 కోట్లు ఎక్కువ సాధించింది. 30.06.2023 నాటికి అది రూ. 1,47,671గా వుండేది. 2024 జూన్ 30 నాటికి మొత్తం డిపాజిట్లు రూ. 92,349 కోట్లు కాగా, గత ఏడాదికన్నా రూ. 11,634 కోట్లతో 14.41% వృద్ధి సాధించింది. 30.06.2023 నాటికి అది రూ. 80,715 కోట్లుగా వుండేది. 2024 జూన్ 30 నాటికి అడ్వాన్సులు రూ. 77,710 కోట్లుకాగా, గత ఏడాదితో పోలిస్తే రూ. 10,754 కోట్లతో 16.06 శాతం వృద్ధి సాధించింది. 30.06.2023 నాటికి అది రూ. 66,956 కోట్లుగా వుండేది. గత ఏడాదితో పోలిస్తే ఆర్ఎం 20 శాతం వృద్ధి, గత త్రైమాసిక కన్నా 6 శాతం వృద్ధి సాధించింది.జూన్ 2023తో పోల్చినప్పుడు జూన్ 2024 త్రైమాసికానికి ఈ త్రైమాసికలో నికర లాభం 27.86 శాతం అద్భుత వృద్ధి నమోదు చేసుకుని రూ. 459 కోట్లు సాధించింది. గత ఏడాది ఇదే త్రైమాసికలో అది రూ. 359 కోట్లుగా వుండేది. అని వివరించారు.

### మైక్రోసాఫ్ట్ ఎర్రర్ వల్ల దేశీయంగా 10 బ్యాంకులు

## ఎన్బిఎఫ్సిలపై ప్రభావం

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ విండోస్ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా అంతరాయాన్ని ఎదుర్కొంది. దీని ప్రభావం అనేక దేశాల్లో ప్రధాన బ్యాంకులు, విమానాశ్రయాలు, ఇతర ప్రభుత్వ సేవలపై కనబడింది. ఇదే సమయంలో దేశీయంగా కూడా 10 బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీలు(ఎన్బీఎఫ్సీ) చిన్నపాటి అంతరాయాన్ని ఎదుర్కొన్నాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ఓ ప్రకటనలో వెల్లడించింది. అవన్నీ పరిష్కరించామని, ప్రస్తుతం దాదావు అన్ని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల పనితీరు సాధారణంగానే ఉందని తెలిపింది.
కొన్నిటిలో ప్రక్రియ కొన సాగుతోందని పేర్కొంది. అయితే, రిజర్వ్ బ్యాంక్ డొమైన్ పరిధిలోని భారతీయ ఆర్థిక రంగం భద్రంగానే ఉందని ఆర్బీఐ స్పష్టం చేసింది. 'తమ నియంత్రణలో ఉన్న అన్ని సంస్థలపై మైక్రోసాఫ్ట్ ఎర్రర్ ప్రభావం గురించి అంచనా వేశాం. చాలా బ్యాంకుల్లో కీలకమైన వ్యవస్థలు క్లౌడ్ పరిధిలో లేవు. కొన్ని బ్యాంకులు మాత్రమే క్రౌడ్ స్ట్రైక్ సాధ నాన్ని ఉపయోగిస్తున్నాయి. అందుకే కొంతమేర సమస్య ఏర్పడిందని ఆర్బీఐ తన అధికారిక ప్రకటనలో వివరించింది. అంతేకాకుండా ఆర్బీఐ తన సంస్థలకు అప్రమ త్తంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని చెబుతూ, తగిన సలహాలను జారీ చేసింది.

## భారత్లో పెరుగుతున్న దాతృత్వ విరాళాలు



ముంబయి : యాక్సిలరేట్ ఇండియన్ ఫిలాంత్రోపీ - భారతదేశంలో వ్యక్తిగత దాతృత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు ఉత్ప్రేరకపరచడానికి పని చేసే ఒక లాభాపేక్ష లేని సంస్థ, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ భాగస్వామ్యంతో వెల్త్ విత్ విత్ అనే పేరుతో తమ నివేదికను విడుదల చేసింది. ఎ రిపోర్ట్ ఆన్ ప్రైవేట్ ఇండియన్ ఫిలాంత్రోపీ. ఈ విస్తృతమైన అధ్యయనంలో 100 కంటే ఎక్కువ అల్ట్రా హై నెట్-వర్త్ వ్యక్తులు వారి ప్రేరణలు, సవాళ్లు, వ్యూహాలు మరియు వివిధ దశల్లో ఇచ్చే నిర్ణయాత్మక ప్రక్రియలను అన్వేషించడానికి సంప్రదించారు. ఈ అల్ట్రా హై నెట్-వర్త్ వ్యక్తులులు 200 నుండి 2000+ కోట్ల వరకు సంపద విభాగాలను సూచిస్తాయి. ఈ అధ్యయనం భారతదేశ పరివర్తనకు సహాయపడటానికి ముఖ్యమైన అదనవు దాతృత్వ మూలధనాన్ని ఎలా అన్లాక్ చేయాలనే దానిపై వెలుగునిస్తుంది. ఈ నివేదిక భారతీయ పరోపకారి ప్రభావాన్ని వురస్కరించుకుని, పెరిగిన మరియు మరింత వ్యూహాత్మకంగా అందించాలని సూచించింది. భారతదేశంలో దాతృత్వ ప్రభావాన్ని పెంపొందించడానికి కారణాలు, క్రమబద్ధమైన విధానాలు మరియు సంస్థ-నిర్మాణం, ఆవిష్కరణ, ప్రభుత్వ సహకారం, దీర్ఘకాలిక ప్రణాళిక, అట్టడుగు స్థాయి సామర్థ్యం పెంవుదల మరియు జ్ఞాన-భాగస్వామ్యం వంటి కీలక వ్యూహాలతో లోతైన నిశ్చితార్థాన్ని ఇది సిఫార్సు చేస్తుంది.
పరిశ్రమ నాయకులు, పరోపకారి మరియు సామాజిక ప్రభావ నివుణులతో సహా అనేక రకాల మూలాధారాల నుండి వచ్చిన అభిప్రాయాలను, నివేదిక భారతదేశ దాతృత్వ పర్యావరణ వ్యవస్థ యొక్క వివరణాత్మక విశ్లేషణను అందిస్తుంది. లోతైన పరిశోధన మరియు వాస్తవ కేస్ స్టడీస్తో, నివేదిక భారతీయ సంపద సృష్టికర్తలకు వారి దాతృత్వ ప్రభావాన్ని పెంచడానికి మరియు సామాజిక మార్పును ప్రోత్సహించడానికి రోడ్ మ్యాప్ను అందిస్తుంది.
ది కన్వర్జెన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు-సిఈఓ మరియు ఏఐపికోర్ వ్యవస్థాపకుడు ఆశిష్ ధావన్ మాట్లాడుతూ, భారతదేశంలో వ్యక్తిగత సంపద సంచితం ప్రపంచ సగటులను అధిగమిస్తోంది మరియు దాతృత్వానికి చాలా పెద్ద పాత్ర పోషించే అవకాశం ఉంది, అయితే ప్రస్తుతం ఇది గ్లోబల్ ఇవ్వడం సగటు కంటే వెనుకబడి ఉంది. భారతదేశ ఆర్థిక మరియు సామాజిక పరివర్తనను నడిపించడంలో దాతృత్వం ఉత్ప్రేరక పాత్రను పోషిస్తుంది మరియు ఏఐపి ద్వారా మా దృష్టి, ఆ దిశగా దాతృత్వాన్ని సమిష్టిగా వేగవంతం చేయడం. జనాభా స్థాయిలో మరియు స్థిరమైన పద్ధతిలో దేశం యొక్క వృద్ధి మరియు అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడం ద్వారా వ్యవస్థాగత ప్రభావాన్ని సృష్టించడానికి దాతృత్వం కోసం మేము చూస్తున్నామన్నారు.

## హెచ్ఎస్బిసి ఇండియా లైవ్+ క్రెడిట్ కార్డ్




హెచ్ఎస్బిసి ఇండియా ఆధునికంగా ఆలోచించే, ప్రపంచవ్యాప్తంగా పర్యటించే కస్టమర్ల జీవనశైలి అనుభవాన్ని మెరుగుపరచడానికి, హెచ్ఎస్బిసి లైవ్+ క్రెడిట్ కార్డును పరిచయం చేసింది, ఇది సరికొత్త వంటల ఆఫర్ల యొక్క సమగ్ర శ్రేణితో నవీకరించబడిన జీవనశైలి క్రెడిట్ కార్డ్. గతంలో క్యాష్బ్యాక్ అని పిలిచే క్రెడిట్ కార్డ్ హెచ్ఎస్బిసి లైవ్+గా పిలువబడుతుంది. హెచ్ఎస్బిసి లైవ్+ క్రెడిట్ కార్డ్ సృజనాత్మక పరిష్కారాలను అందించడంలో హెచ్ఎస్బిసి నిబద్ధతను ప్రదర్శిస్తుంది, ఇది కస్టమర్లు నాణ్యమైన అనుభవాలను సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని రివార్డ్లను పొందేలా చేస్తుంది. ఇది జీవనశైలి వ్యయానికి అనుగుణంగా రివార్డ్లను అందిస్తుంది. వీసా సహకారంతో ప్రవేశపెట్టిన లైవ్+ డైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా, హెచ్ఎస్బిసి లైవ్+ కార్డ్ హోల్డర్లు ఆసియా 1 అంతటా డైనింగ్ రివార్డులకు అర్హులు. ఆసియా అంతటా ఉన్న రెస్టారెంట్లలో కార్డ్ 15% తగ్గింవును అందిస్తుంది. కార్డ్ మూడు విభాగాలు: డైనింగ్, ఫుడ్ డెలివరీ మరియు కిరాణా సామాగ్రి ఖర్చుపై 10% క్యాష్బ్యాక్తో పాటు ఇతర ఖర్చులపై అపరిమిత 1.5% క్యాష్బ్యాక్ను కూడా ఇస్తుంది.
టేలాన్ టురాన్, సిఇఒ, రిటైల్ బ్యాంకింగ్, హెచ్ఎస్బిసి మాట్లాడుతూ, మేము మా కొత్త లైవ్+ క్రెడిట్ కార్డ్ వంటి స్థానిక పరిజ్ఞానంతో మా ప్రపంచవ్యాప్త నైవుణ్యాన్ని మిళితం చేయడం ద్వారా స్థానిక క్లయింట్ల అవసరాలను తీర్చే పరిష్కారాలను రూపొందిస్తాము. సంపద సృష్టి మధ్యతరగతి మరియు అభివృద్ధి చెందుతున్న సంపన్న వర్గాల మధ్య ఖర్చును పెంచుతున్నందున, అత్యుత్తమ జీవనశైలి అనుభవాలను మరియు మా క్లయింట్లకు ఆకర్షణీయంగా సులభంగా యాక్సెస్ చేయగల రివార్డ్లను అందించడానికి మేము లైవ్+ని ప్రవేశపెట్టాము. ఈ కార్డ్ని భారతదేశానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము, ఇక్కడ మేము మా సంపద మరియు వ్యక్తిగత బ్యాంకింగ్ సామర్థ్యాలలో పెట్టుబడులు పెడుతున్నాము మరియు లైవ్+ని ఇతర డైనమిక్ గ్లోబల్ మార్కెట్లలోకి విస్తరించడానికి ఎదురుచూస్తున్నామన్నారు.

## గెలాక్సీ వాచ్ 7 విడుదల చేసిన శాంసంగ్




గురుగ్రామ్ : భారతదేశవు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ , తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3 , గెలాక్సీ బడ్స్ 3 ప్రో , గెలాక్సీ వాచ్ 7 మరియు గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్వాచ్లను ముందస్తు ( ప్రీ) -ఆర్డర్ చేసే వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. ప్రతి ఒక్కరికీ సమగ్రమైన వెల్నెస్ అనుభవాలను అందించడానికి రూపొందించబడిన వేరబల్ పరికరాల ద్వారా మరింత మందికి గెలాక్సీ ఏఐ యొక్క శక్తిని గెలాక్సీ వాచ్ 7 మరియు గెలాక్సీ వాచ్ అల్ట్రా విస్తరింపజేస్తాయి.
కొత్తగా జోడించిన క్విక్ బటన్తో, మీరు తక్షణమే వర్కౌట్లను ప్రారంభించవచ్చు మరియు నియంత్రించవచ్చు మరియు మీ అవసరాలకు అనుగుణంగా ఇతర ఫంక్షన్లను మ్యాప్ చేయవచ్చు. అదనంగా, మీరు భద్రత కోసం ఎమర్జెన్సీ సైరన్ని యాక్టివేట్ చేయవచ్చు. వ్యాయామం తర్వాత, గెలాక్సీ వాచ్ అల్ట్రా కోసం ప్రత్యేక వాచ్ ఫేస్తో గణాంకాలను ఒక్కసారిగా తనిఖీ చేయవచ్చు . 3,000 నిట్ల గరిష్ట ప్రకాశంతో, గెలాక్సీ వాచ్ అల్ట్రా ప్రకాశవంతమైన సూర్యకాంతిలో కూడా చదవగలిగే అవకాశం ఇస్తుంది. సుదీర్ఘ సాహసాల సమయంలో మనశ్శాంతి కోసం, గెలాక్సీ వాచ్ అల్ట్రా గెలాక్సీ వాచ్ లైనప్లో అత్యధిక బ్యాటరీ జీవితాన్ని కలిగి ఉంది, గరిష్టంగా 100 గంటల వరకు పవర్ సేవింగ్ను మరియు 48 గంటలపాటు వ్యాయామం చేసే పవర్ సేవింగ్ను అందిస్తుంది. గెలాక్సీ వాచ్ అల్ట్రా టైటానియం గ్రే, టైటానియం వైట్ మరియు టైటానియం సిల్వర్లలో 47 మిమీ పరిమాణంలో అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ వాచ్ అల్ట్రా 3 ఎన్ఎం చిప్సెట్తో వస్తుంది.గెలాక్సీ వాచ్ 7తో, మీరు మీ లక్ష్యాలను సాధించడానికి వర్కౌట్ రొటీన్తో వివిధ వ్యాయామాలను కలపడం ద్వారా 100కి పైగా వర్కౌట్లను ఖచ్చితంగా ట్రాక్ చేయవచ్చు మరియు వర్కౌట్ రొటీన్లను రూపొందించవచ్చు. మీ శరీరంపై సమగ్ర అవగాహన కోసం బాడీ కంపోజిషన్తో పూర్తి శరీరం మరియు ఫిట్నెస్ స్నాప్షాట్ను పొందండి. నిద్ర విశ్లేషణ కోసం కొత్త అధునాతన గెలాక్సీ ఏఐ అల్గారిథమ్తో పాటు ఎలక్ట్రో కార్డియోగ్రామ్ (ఈసీజీ) మరియు బ్లడ్ ప్రెజర్ (బిపి ) పర్యవేక్షణతో మీ గుండె ఆరోగ్యం గురించి లోతైన అవగాహన సైతం పొందవచ్చు. గెలాక్సీ వాచ్ 7ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్లు రూ. 8000 విలువైన మల్టీ-బ్యాంక్ క్యాష్బ్యాక్ పొందుతారు లేదా రూ. 8000 విలువైన అప్గ్రేడ్ బోనస్ పొందుతారు, అయితే గెలాక్సీ వాచ్ అల్ట్రా ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్లు రూ. 10000 విలువైన మల్టీ-బ్యాంక్ క్యాష్బ్యాక్ లేదా రూ. 10000 విలువైన అప్గ్రేడ్ బోనస్ను పొందవచ్చు.

## స్పోర్టింగ్ ఇండియా - ఏటీజీసీ బయోటెక్ భాగస్వామ్యం



హైదరాబాద్: ప్రపంచ పత్తి ఉత్పత్తిలో 23 శాతం వాటా కలిగిన వాణిజ్య పంటలలో పత్తి ఒకటి. ఏదేమైనా, ఇటీవలి పింక్ బోల్వార్మ్ (పిబిడబ్ల్యు) దాడి గణనీయమైన ముప్పుగా మారింది. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో పత్తి పంటకు విస్తృతమైన వినాశనాన్ని కలిగించింది. పంట నష్టానికి తోడు రైతులు పత్తి నుంచి ఇతర పంటల వైవు మళ్లడంతో నీటి వనరులు మరింత దెబ్బతింటున్నాయి. ఈ ధోరణిని ఎదుర్కోవటానికి, భారతదేశంలోని ప్రముఖ టెక్స్ టైల్ కంపెనీ స్పోర్టింగ్ ఇండియా ఎటిజిసి బయోటెక్, రివైవింగ్ గ్రీన్ రెవల్యూషన్ సెల్ మరియు టీమ్ ఎథీనా ప్రైవేట్ లిమిటెడ్ తొ కలిసి పంజాబ్ మరియు హర్యానాలో 'శాన్-వర్ధన్' (కాటన్ యు కాన్ (ట్రస్ట్) అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ చొరవ కింద ఎటిజిసి బయోటెక్ క్రెమిట్ (నియంత్రిత విడుదల ఎన్హాన్స్ మేటింగ్ ఇంట్రప్షన్ టెక్నాలజీ) అనే సాంకేతికతను ప్రారంభించింది. ఇది సాంప్రదాయ క్రిమిసంహారక మందులకు స్థిరమైన ప్రత్యామ్నాయంగా 'ఇన్సెక్ట్ ఫ్యామిలీ ప్లానింగ్' ను అమలు చేయడం ద్వారా పర్యావరణ అనుకూల జనాభా నియంత్రణకు వీలు కల్పిస్తుంది. తద్వారా పంట మరియు నేలపై పురుగుమందుల వాడకాన్ని తగ్గిస్తుంది.
పిబిడబ్ల్యు సమస్యను పరిష్కరించడానికి శాన్ వర్ధన్ ఒక సమగ్ర విధానం ఇందులో వ్యవసాయ శాస్త్రం, పోషకాలు మొదలైన పద్ధతుల ప్యాకేజీ ఉంటుంది. ఇది ఉత్పత్తిని గుర్తించడానికి కూడా వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం పంజాబ్, హర్యానాలోని మూడు జిల్లాల్లో 2,000 ఎకరాల్లో దీనిని అమలు చేస్తున్నారు. సుమారు 500+ పత్తి రైతులకు ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్మెంట్ (ఐఎన్ఎం) పై శిక్షణ ఇస్తున్నారు. పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీఏయూ)-లుధియానా, సీఐసీఆర్-నాగ్పూర్, జేఏయూ-గుజరాత్, ఏఎన్జీఆర్యూ-గుంటూరు, ఎంపీసీకేవీ-రహురి సహా పలు పీర్-రివ్యూడ్ ప్రచురణలు క్రెమిట్ టెక్నాలజీ సమర్థతకు మద్దతు ఇస్తున్నాయి.
ప్రముఖ నెక్ట్స్ జనరేషన్ పెస్ట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ కంపెనీ ఏటీజీసీ బయోటెక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మార్కండేయ గోరంట్ల మాట్లాడుతూ, వ్యవసాయంపై దృష్టి సారించిన సంస్థగా, మా నిబద్ధత మరియు పరిశోధన సుస్థిర వ్యవసాయం కోసం ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉంటాయి. పిబిడబ్ల్యు జనాభా పెరుగుదలను పరిమితం చేయడానికి, తద్వారా పత్తి పంట ఉత్పాదకతను మెరుగుపరచడానికి మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి క్రెమిట్ సాంకేతికత సహాయపడుతుంది.రైతులు మంచి వ్యవసాయ పద్ధతులను అవలంబించడంతో పాటు వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు చేయడం వల్ల పత్తి సాగులో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని ఈ ప్రాజెక్టు అమలు భాగస్వామి (ఆర్జీఆర్ సెల్) డాక్టర్ బల్జిందర్ సైనీ తెలిపారు. పత్తి రైతులను ఆదుకోవడానికి టెక్స్ టైల్ పరిశ్రమ ముందుకు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది మరియు మధ్య మరియు దక్షిణ భారతదేశ పత్తి పండించే ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రారంభించబడతాయని ఆశిస్తున్నాను.

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన్తో 9000+ గ్రామాల ప్రభావితం

HDFC BANK
PARIVARTAN
A step towards progress

ముంబై : భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్డిఎఫ్సి బ్యాంక్, 2023-24 ఆర్థిక సంవత్సరానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాలపై రూ. 945.31 కోట్ల వ్యయం చేసినట్లు ఆ సంవత్సరానికి సంబంధించిన సమగ్ర వార్షిక నివేదికలో నివేదించింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదావు రూ.125 కోట్లు పెరిగింది.ఇఎస్ఆర్ బ్రాండ్, పరివర్తన్ యొక్క గొడుగు కింద, హెచ్డిఎఫ్సి బ్యాంక్ యొక్క కార్యక్రమాలు ఇప్పటివరకు 10.19 కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశాయి, 9,000 గ్రామాలకు మరియు 10 లక్షలకు పైగా కుటుంబాలకు చేరుకుంది, వీటిలో 112 జిల్లాలలో 85 కవరేజీని ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రామ్లో గుర్తించింది. భారత ప్రభుత్వం. అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు స్థిరమైన జీవనోపాధిని సృష్టించడంపై దృష్టి సారించిన పరివర్తన్ 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాలలో పనిచేస్తుంది. బ్యాంక్ చొరవలో సహజ వనరుల నిర్వహణ, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయ మద్దతు, నేల మరియు నీటి సంరక్షణ మరియు ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులు దాని సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం మరియు కేంద్రీకృత అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామీణ భారతదేశంలో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఉన్నాయి. మార్చి 31, 2024 నాటికి బ్యాంక్ 9000 గ్రామాలను కవర్ చేసింది. ఉపాధ్యాయ శిక్షణ, స్కాలర్షిప్, కెరీర్ గైడెన్స్ మరియు పాఠశాలలకు మౌలిక సదుపాయాల మద్దతు ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించే కార్యక్రమాల కోసం బ్యాంక్ ఇప్పటి వరకు 2 కోట్ల మంది విద్యార్థులకు చేరువైంది.నైవుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి పెంవుదల: వృత్తి శిక్షణ మరియు నైవుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఉపాధిని మెరుగుపరచడం మరియు స్థిరమైన జీవనోపాధిని సృష్టించడం. మార్చి 31, 2024 నాటికి బ్యాంక్ 9 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను సృష్టించింది మరియు 3 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చింది.ఆరోగ్య సంరక్షణ మరియు పరిశుభ్రత: మార్చి 31, 2024 వరకు నిర్వహించిన ఆరోగ్య శిబిరాల నుండి 1.87 లక్షల మందికి పైగా ప్రజలు లబ్ది పొందారు. ఆరోగ్య శిబిరాలు, మొబైల్ క్లినిక్లు మరియు పారిశుద్ధ్య ప్రాజెక్టులు ఆరోగ్య సంరక్షణ అవసరాలను పరిష్కరిస్తాయి మరియు వెనుకబడిన వర్గాలలో పరిశుభ్రత పద్ధతులను ప్రోత్సహిస్తాయి. ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు మరియు వరావ్లు ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి బ్యాంకింగ్, పొదువులు మరియు ఆర్థిక ప్రణాళికలపై వ్యక్తులకు అవగాహన కల్పిస్తాయి. బ్యాంకు 23 లక్షలకు పైగా ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను నిర్వహించింది, ఈ కార్యక్రమాల ద్వారా 1.71 కోట్ల మందికి చేరువైంది. పర్యావరణ కార్యక్రమాలలో అటవీ నిర్మూలన, చెట్ల పెంపకం, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు మరియు వ్యర్థాల నిర్వహణ వంటివి స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు కార్బన్ పాదముద్రను తగ్గించడానికి ఉన్నాయి. ఆర్థిక ఏడాది 32 నాటికి స్కోప్ 1 మరియు స్కోప్ 2 ఉద్గారాల కోసం కార్బన్ న్యూట్రాలిటీని సాధించడానికి బ్యాంక్ కట్టుబడి ఉంది.ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం మరియు వ్యవస్థాపకతకు మద్దతు ఇవ్వడం నుండి పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు సామాజిక చేరికను అభివృద్ధి చేయడం వరకు, మా సిఎస్ఆర్ప్రయత్నాలు మేము సేవలందిస్తున్న కమ్యూనిటీలలో శాశ్వతమైన మార్పును సృష్టించేందుకు స్థిరమైన నిబద్ధతతో మార్గనిర్దేశం చేయబడతాయి అని బ్యాంక్ యొక్క సమగ్ర వార్షిక నివేదిక పేర్కొంది.హెచ్డిఎఫ్సి బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ కైజాద్ భారుచా మాట్లాడుతూ, పరివర్తన్ కింద మా కార్యక్రమాలు సమగ్ర అభివృద్ధికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలకు సాధికారత కల్పించడం ద్వారా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిని నడపడం మా లక్ష్యం. గ్రామీణాభివృద్ధి, విద్య, నైవుణ్యం పెంవుదల, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక అక్షరాస్యత మరియు పర్యావరణం వంటి క్లిష్టమైన రంగాలను పరిష్కరించడం ద్వారా, మేము నిర్వహించే కమ్యూనిటీలలో స్థిరమైన మరియు సమ్మిళిత వృద్ధిని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. . భరుచా తన ఇతర బాధ్యతలతో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మరియు ఎన్విరాన్మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్ విధులను కూడా నిర్వహిస్తారు.భాగస్వామ్య, బాటమ్-అప్ మరియు సంప్రదింవుల విధానం హెచ్డిఎఫ్సి బ్యాంక్ దాని లక్ష్య లబ్ధిదారుల నిర్దిష్ట అవసరాలు మరియు పరిస్థితులను పరిష్కరించే ప్రోగ్రామ్లకు సహాయపడుతుంది. బ్యాంక్ తన స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి లు, భాగస్వాములు మరియు ఉద్యోగుల వాలంటీర్ల విస్తృత నెట్వర్క్తో సహకరిస్తుంది.

### వర్ల్పూల్ నుంచి ఐస్ మ్యాజిక్

## ప్రో గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్ విడుదల



అత్యుత్తమ సౌందర్యం, హస్తకళల సమ్మేళనంతో నూతన శ్రేణి సింగిల్ డోర్ రిఫ్రిజిరేటరు-ఐస్ మ్యాజిక్ ప్రో గ్లాస్ డోర్ను వర్ల్పూల్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ వర్ల్పూల్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. భారతీయుల నివాసాలలో ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆధునికీకరణతో అనుసంధానం చేసేందుకు ఉత్పత్తి సమర్పణ స్టైలిష్గా, సమకాలీనంగా ఉండాలని వర్ల్పూల్ విశ్వసిస్తోంది. గ్లాస్ డోర్పై మునుపెన్నడూ చూడని నమూనాలతో నూతన శ్రేణి అధునాతనతను, భారతీయ నివాసాలకు అందమైన లేయర్ను జోడించడం ద్వారా లివింగ్ స్పేస్ను మరింత సౌందర్యంగా చేస్తుంది. ఈ శ్రేణి మూడు విలక్షణమైన డిజైన్లు - గోల్డ్ డస్ట్, సిల్వియా మరియు నైట్ బ్లూమ్లలో లభిస్తుంది. ఇది భారతదేశంలోని కళలు, కళాకారులు మరియు దాని విభిన్న సంస్కృతికి అద్దం పడుతుంది. తన ప్రత్యేక డిజైన్లతో మొత్తం శ్రేణి భారతదేశవు సౌందర్యం, విభిన్న సంప్రదాయాలను, ప్రకాశవంతమైన రంగులను ప్రతిబింబిస్తుంది. ఇది భారతదేశ వారసత్వవు సారాంశాన్ని ఆధునిక నివాసాలలోకి తీసుకురావాలని, స్ఫూర్తిదాయకమైన మరియు ఆకాంక్షాత్మకమైన కళాఖండాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మైక్రోబ్లాక్ టెక్నాలజీతో, కొత్త ఇంప్రో గ్లాస్ డోర్ 7 రోజుల వరకు గార్డెన్ ఫ్రెష్నెస్ను హామీ ఇవ్వడంతో పాటు ఆహారంలో పోషక విలువలను సంరక్షించడంలోనూ సహాయపడుతుంది. విద్యుత్ కోతల సమయంలో కూడా 12 గంటల సమయం పాలను తాజాదనం మరియు నాణ్యతతో నిల్వ చేయడంలో అధునాతన సాంకేతికత సహాయపడుతుంది. ఇది వేగవంతమైన-శీతలీకరణ సామర్థ్యం కోసం, తక్కువ-ఉష్ణోగ్రత వైవిధ్యాలకు అనుగుణమైన ఇన్సులేటెడ్ క్యాపిల్లరీ టెక్నాలజీ ఈ శ్రేణి ఉత్పత్తుల్లో ఉన్నాయి. కొత్తగా విడుదల చేస్తున్న ఈ ఉత్పత్తుల గురించి వర్ల్పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ ఉపాధ్యక్షుడు కుమార్ గౌరవ్ సింగ్ మాట్లాడుతూ, వర్ల్పూల్లో, మా ఉత్పత్తులు మా వినియోగదారుల మొత్తం జీవనశైలిని స్టైల్, ఫంక్షనాలిటీ మరియు మన్నిక ద్వారా మెరుగుపరచడంలో సహాయపడతాయని మేము విశ్వసిస్తున్నాము. మా ఇంప్రో గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణిని విడుదల చేయడం ద్వారా మేము మా వినియోగదారుల అభిరుచులకు అనుగుణమైన ఉత్పత్తిపై యాజమాన్యాన్ని అందిస్తూ ఇంటి మొత్తం డిజైన్ను మెరుగుపరిచే ప్రత్యేక శ్రేణి డిజైనర్ రిఫ్రిజిరేటర్లను అందిస్తున్నందుకు గర్విస్తున్నాము. ఇవి వారి వ్యక్తిత్వాలను ప్రతిబింబించే కొత్త ఉత్పత్తి గృహోపకరణాలకు మరింత సౌందర్యాన్ని జోడిస్తుంది. వర్ల్పూల్లో మేము కేవలం తయారీ ఉపకరణాల గురించి మాత్రమే కాదు; మేము కలలను ప్రేరేపించడం మరియు జీవితాలను సుసంపన్నం చేసుకోవడం గురించి కూడా యోచిస్తాము అని వివరించారు. ఇంప్రో గ్లాస్ డోర్ రేంజ్ శ్రేణి ఇప్పుడు 192లీ మరియు 207లీ రెండు సామర్థ్యాలలో అందుబాటులో ఉంది.

## ఐక్యూ జెడ్9 లైట్ 5జీ సేల్



ఐక్యూ, అధిక-పనితీరు గల స్మార్ట్ ఫోన్ బ్రాండ్, ఇటీవలే ఐక్యూ జెడ్9 లైట్ 5జీ ని విడుదల చేసింది, ఇది పూర్తిగా లోడ్ చేయబడిన సిరీస్కు తాజా అదనంగా ఉంది. ఐక్యూ జెడ్9 లైట్ 5జీ రేపటి నుండి ఇ-స్టోర్ మరియు . లో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. శక్తివంతమైన ప్రాసెసర్, స్టెల్లార్ డిజైన్ మరియు సోనీ ప్రైమరీ కెమెరాను కలిగి ఉన్న మొదటి సారి 5 వినియోగదారులకు స్మార్ట్ ఫోన్ అనువైన ఎంపిక. 4జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.10,499(దీని ధర రూ.9,999), 6జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.11,499(ఎఫెక్టివ్ ధర రూ.10,999), 6జీబీ+128జీబీ వేరియంట్ ధరతో పాటు 1టీబీ వరకు ఎక్స్పాండబుల్ స్టోరేజ్ ను పెంచుకోవచ్చు. ఐక్యూ జెడ్9 లైట్ ఆక్వా ఫ్లో, మోచా బ్రౌన్ అనే రెండు రిఫషింగ్ కలర్ వేరియంట్లలో కొనుగోలు చేయవచ్చు.
మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5జీ మొబైల్ ప్లాట్ ఫామ్ పై ఐక్యూ జెడ్9 లైట్ స్మార్ట్ ఫోన్ పనిచేయనుంది. తాజా 6ఎన్ఎమ్ ప్రాసెస్ టెక్నాలజీపై నిర్మించిన దీని 8-కోర్ సిపియు ఆర్కిటెక్చర్, 414 కె + కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటియు స్కోరును సాధిస్తుంది, అంతరాయం లేని మల్టీటాస్కింగ్, లాగ్-ఫ్రీ గేమింగ్ మరియు అప్రయత్నమైన యాప్ స్క్రోలింగ్ను నిర్ధారిస్తుంది. సూపర్ ఫాస్ట్ డౌన్ లోడింగ్ స్పీడ్, డ్యూయల్ సిమ్ 5జీ, ఫ్యూచర్ రెడీ టెక్నాలజీ, 8 5జీ బ్యాండ్లతో స్థిరమైన 5జీ కనెక్టివిటీతో ఐక్యూ జెడ్9 లైట్ వేగం, కనెక్టివిటీని వునర్నిర్వచిస్తుంది. తక్కువ బ్లూ లైట్ ఉద్గారాల కోసం టియువి సర్టిఫికేషన్ తో 90 హెర్ట్జ్ అల్ట్రా బ్రైట్ డిస్ ప్లే మరియు 840 నిట్స్ హై బ్రైట్ నెస్ మోడ్ ను కలిగి ఉన్న ఇది ఇండోర్ మరియు అవుట్ డోర్ సెట్టింగ్స్ రెండింటిలోనూ అంతరాయం లేని విజిబిలిటీని అందిస్తుంది. ఐక్యూ జెడ్9 లైట్ స్మార్ట్ ఫోన్ 50 మెగాపిక్సెల్ సోనీ ఏఐ కెమెరా, 2 మెగాపిక్సెల్ బోకే కెమెరా ఉన్నాయి. 8 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా హై క్వాలిటీ సెల్ఫీలను క్లిక్ చేస్తుంది. మన్నిక కోసం రూపొందించిన ఇది ఐపి 64 రేటింగ్ తో వస్తుంది, ఇది దుమ్ము మరియు నీటి నుండి రక్షణను అందిస్తుంది.

### 3 నెలల్లో జియోకు రూ.5,445 కోట్ల లాభం

## కొత్తగా 90 లక్షల యూజర్లు!




ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రిలయన్స్ జియో అదరగొట్టింది. క్యూ1 ఫలితాల్లో భారీ లాభాలు ప్రకటించింది. గత మూడు నెలల్లో ఏకంగా రూ.5,445 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అలాగే ఈ మూడు నెలల్లో కొత్తగా 90 లక్షల మంది జియో సబ్స్క్రిప్షన్ పొందారు. రిలయన్స్ జియో త్రైమాసిక ఫలితాల పూర్తి వివరాలు తెలుసుకుందాం. అపర కుబేరుడు ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలికాం సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ అదరగొట్టింది. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 కి సంబంధించిన ఏప్రిల్- జూన్ తొలి త్రైమాసిక ఫలితాలను శుక్రవారం మార్కెట్లు ముగిసిన తర్వాత ప్రకటించింది. తొలి క్వార్టర్లో జియో నికర లాభం రూ. 5445 కోట్లుగా చూపించింది. గతేడాది 2023- 24 తొలి త్రైమాసికంలో రూ. 4,836 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఈసారి 12 శాతం వృద్ధి నమోదు చేసింది. కంపెనీ ఆపరేటింగ్ రెవెన్యూ సైతం ఈసారి 10 శాతం పెరిగి రూ. 26,478 కోట్లకు నమోదు చేసింది. గతేడాది తొలి త్రైమాసికంలో రెవెన్యూ రూ. 24,042 కోట్లుగా ఉంది.
అయితే, మార్చి 31, 2024 తో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం రిలయన్స్ జియో 2.2 శాతం మాత్రమే వృద్ధి నమోదు చేసింది. మార్చి త్రైమాసికంలో జియో లాబం రూ. 5,337 కోట్లుగా ఉండగా.. రెవెన్యూ రూ. 25,959 కోట్లు నమోదు చేసింది. ఆపరేటింగ్ మార్జిన్ 52.6 శాతానికి పెరిగింది. మరోవైవు.. దేశీయ టెలికాం రంగంలో అత్యధికంగా సబ్స్క్రైబర్లు కలిగిన సంస్థగా జియో అవతరించిన సంగతి తెలిసిందే. జూన్ త్రైమాసికంలోనూ భారీగానే కొత్త కస్టమర్లు చేరారు. కొత్తగా 9 మిలియన్ల యూజర్లు జియో కనెక్షన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్లీ యావరేజ్ రెవన్యూ పర్ యూజర్ () సైతం పెరిగినట్లు కంపెనీ తెలిపింది. ఈ కారణంగా కంపెనీ రెవెన్యూ, ఈబీఐటీడీఏ పెరిగిననట్లు తెలిపింది.
రిలయన్స్ జియో పబ్లిక్ ఇష్యూ వచ్చే ఏడాది 2025 లో ఉంటుందని నివేదికలు వస్తున్నాయి. ఈ ఐపీఓ విలువ సుమారు రూ. 9.3 లక్షల కోట్లుగా ఉండొచ్చని అంచనా. అదే జరిగితే దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా రిలయన్స్ జియో మారనుంది. మరోవైవు.. క్యూ1 ఫలితాల ప్రకటన నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్లో 1.78 శాతం క్షీణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి రూ. 3,116.95 వద్ద ముగిసింది.

సూర్య
హైదరాబాద్
శనివారం
20 జూలై 2024


# చారాణ కోడికి..! బారాణ మసాలా

● రైతు రుణ మాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణల బ్యూరోప్రతినిధిః రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి గారు... ఇంతకాలం.. అటెన్షన్ డైవర్షన్..!ఇప్పుడేమో.. ఫండ్స్ డైవర్షన్..!! అంటూ ఎద్దేవా చేశారు. ఊరించి.. ఊరించి.. ఏడునెలలు ఏమార్చారని విమర్శించారు. మీ రుణమాఫీ తీరు చూస్తే.. తెలంగాణ ప్రజలకు గుర్తొచ్చిన సామెత ఒక్కటేనని.. చారాణ కోడికి..! బారాణ మసాలా...!! అంటూ ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయిన రైతులకన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువన్నారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు.. రైతుమాఫీ పథకానికి మరణ శాసనాలయ్యాయని కేటీఆర్ పేర్కొన్నారు.

అన్నివిధాలా అర్హత ఉన్నా కూడా ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పేటోడు లేడన్నారు. రైతులు గోడు చెప్పుకుందామంటే వినేటోడు లేడని కేటీఆర్ అన్నారు. అర్హులైన లబ్దిదారులు.. రుణమాఫీ కాక.. అంతులేని ఆందోళనలో ఉంటే మీరు మాత్రం సంబరాలు చేసుకుంటారా? ఎందుకీ సంబరాలు? అని నిలదీశారు. నలభై లక్షల మందిలో.. మెజారిటీ రైతులకు నిరాశే మిగిల్చినందుకా ? ముప్పై లక్షల మందిని మోసం చేసినందుకా? ఎందుకీ సంబరాలని కేటీఆర్ నిలదీశారు. రెండు సీజన్లు అయినా.. రైతు భరోసా ఇంకా షురూ చెయ్యలేదని అన్నారు. జూన్లో వేయాల్సిన రైతు భరోసా.. జూలై వచ్చినా రైతుల ఖాతాలో వెయ్యలేదన్నారు. కౌలు రైతులకు.. ఇస్తానన్న రూ.15 వేలు ఇయ్యనే ఇయ్యలేదన్నారు. రైతు కూలీలకు.. రూ.12 వేల హామీ ఇంకా అమలు చెయ్యలేదని మంత్రి కేటీఆర్ విమర్శించారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

● విద్యా విధానంలో సరికొత్త మార్పులు ● ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్స్ ● మెరుగైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి ● అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టతకు సరికొత్త విధానంతో ముందుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ కారదర్శి బుర్రా వెంకటేశంకు ముఖ్యమంత్రి సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు సీఎం. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని సూచించారు. అంగన్వాడీలలో విద్యాబోధనకు అదనంగా ఒక టీచర్ను నియమించేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 4వ తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్కు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశించారు.

విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వ నిధులతోపాటు సీఎస్ఆర్ ఫండ్స్తో విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం

## మంత్రుల ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ సర్కార్లో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. జాతీయ పార్టీ పేరుతో రాష్ట్రాలతో గొడవలు పెట్టుకుందని విమర్శించారు. కేంద్రం నుంచి సరైన నిధులు తేలేక పోయారని మండిపడ్డారు. వాస్తవాలను బీఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని ఫైర్ అయ్యారు. శుక్రవారం కరీంనగర్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... బీఆర్ఎస్ను వారే కూల్చుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు.

కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళ్లలో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# జిమ్ టైక్లెట్‌ను ప్రశంసలతో ముంచెత్తిన మోడీ

● మేక్ ఇన్ ఇండియాను సాకారం చేసిన జిమ్ టైక్లెట్
● ప్రపంచ వైమానిక రంగ దిగ్గజం లాక్ హీడ్ మార్టిన్



ఢిల్లీః ప్రపంచ వైమానిక రంగ దిగ్గజం, లాక్ హీడ్ మార్టిన్ సీఈవో జిమ్ టైక్లెట్ ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలతో ముంచెత్తారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' విజన్ను సాకారం చేయడంలో జిమ్ టైక్లెట్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ, జిమ్ టైక్లెట్ తో గురువారం భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా తెలిపింది. "భారత్– అమెరికా వైమానిక, రక్షణ పారిశ్రామిక సహకార రంగాల్లో లాక్ హీడ్ మార్టిన్ కీలక భాగస్వామి. దార్శనికతను సాకారం చేయడంలో లాక్ హీడ్ మార్టిన్ నిబద్ధతను స్వాగతిస్తున్నాం. మేక్ ఇన్ ఇండియా.. మేక్ ఫర్ ది వరల్డ్." అని పేర్కొంది. త్రివిధ దళాల్లో సైనిక సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు లాక్ హీడ్ మార్టిన్ దేశానికి అధునాతన రక్షణ సాంకేతికతలను అందించింది. హైదరాబాద్లో సీ130జే రవాణా విమాన ముడిభాగాలు తయారు చేయడానికి టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్తో జాయింట్ వెంచర్ను ఏర్పాటు చేసింది. ఇకపోతే, లాక్హీడ్ మార్టిన్ హెలికాప్టర్ క్యాబిన్ల తయారీ కోసం తన కార్యకలాపాలను జపాన్ నుంచి భారత్ కు మార్చింది. వైమానిక దళంలో సీ130జే రవాణా విమానానిది కీలక పాత్ర.

# బిన్ లాడెన్ సన్నిహితుడి అరెస్టు



ఇస్లామాబాద్: యావత్ ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేసి చివరికి అమెరికా చేతిలో హతమైన వరల్డ్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ ఒసామా బిన్ లాడెన్కు అత్యంత సన్నిహితుడు, అల్ ఖైదా ఉగ్రవాది అమిన్ ఉల్ హక్ అరెస్టయ్యాడు. పాకిస్థాన్లోని పంజాబ్ ప్రావిన్స్లో ఉగ్రవాద నిరోధక విభాగం ఆధ్వర్యంలో లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు అతడిని అరెస్టు చేశాయి. ఈ సందర్భంగా సీటీడీ పంజాబ్ పోలీస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ.. పంజాబ్ ప్రావిన్స్లో ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్ ద్వారా హక్ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. పలు గూఢచార సంస్థల సహకారంతో తమ విభాగం తీవ్రవాద వ్యతిరేక పోరాటంలో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. అమిన్ ఉల్ హక్ 1996 నుంచి ఒసామా బిన్ లాడెన్కు అత్యంత సన్నిహితుడిగా ఉండేవాడని.. పంజాబ్ ప్రావిన్స్ అంతటా విధ్వంసకర చర్యలకు కుట్రలు చేశాడని తెలిపారు. ఉగ్రవాద నిరోధక విభాగం అసాధారణ కార్యాచరణ సామర్థ్యం, అంకిత భావం వల్లే హక్ ఆచూకీని గుర్తించి అరెస్టు చేయగలిగినట్లు చెప్పారు. అతడిపై కేసు నమోదు చేసిన సీటీడీ అధికారులు.. విచారణ కోసం రహస్య ప్రాంతానికి తరలించారు. హక్ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చిందని.. అతడి అరెస్టు ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదంపై జరుగుతున్న పోరాటంలో గొప్ప విజయాన్ని సూచిస్తోందని తెలిపారు.

# అమెరికాకు భారత కొత్త రాయబారిగా క్వాత్రా

● భారత్-యూఎస్ సంబంధాల బలోపేతం చేసే బాధ్యతలు
● ఇండో-పసిఫిక్లో చైనాకు ధీటుగా నిలిచిన భారత్
● భారత్ ను కీలక భాగస్వామిగా చూస్తున్న అమెరికా



ఢిల్లీ: అమెరికాలో భారతదేశ కొత్త రాయబారిగా ప్రస్తుత భారత విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా నియమితులయ్యారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. జనవరిలో రిటైర్ అయిన తరణ్జిత్ సింగ్ సంధు స్థానంలో క్వాత్రా బాధ్యతలు చేపట్టనున్నారు. సంధు 2020 నుంచి 2024 జనవరి వరకూ అమెరికా రాయబారిగా ఉన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు, డోనాల్డ్ ట్రంప్ తిరిగి పగ్గాలు చేపట్టే అవకాశాలున్నాయనే అంచనాల నేపథ్యంలో ఆ దేశానికి భారత రాయబారిగా క్వాత్రా నియమితులు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా పరిపాలన మార్పును ఆశిస్తున్న సమయంలో రాబోయే భారతదేశం-యుఎస్ సంబంధాలను నిర్వహించడానికి క్వాత్రా బాధ్యత వహిస్తారు.

**ఎవరీ వినయ్ మోహన్‌క్వాత్రా ?**

1988 బ్యాచ్ ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి అయిన వినయ్ మోహన్ క్వాత్రా 2022 మే 1 నుంచి 2024 జూలై 14 వరకూ భారతదేశ 34వ విదేశాంగ కార్యదర్శిగా పనిచేశారు. ఫారెన్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడానికి ముందు నేపాల్కు భారత రాయబారిగా పనిచేశారు. దౌత్యవేత్తగా 34 ఏళ్ల అనుభవం ఉన్న క్వాత్రా 2017 ఆగస్టు నుంచి 2020 ఫిబ్రవరి వరకూ ఫ్రాన్స్ రాయబారిగా పనిచేశారు. క్వాత్రా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క విధాన ప్రణాళిక- పరిశోధన విభాగానికి నాయకత్వం వహించారు. జూలై 2013- అక్టోబరు 2015 మధ్య ఫారిన్లో అమెరికా విభాగానికి అధిపతిగా పనిచేశారు. మే 2010 నుండి జూలై 2013 వరకు వాషింగ్టన్లోని భారత రాయబార కార్యాలయంలో మంత్రి (వాణిజ్యం)గా కూడా పనిచేశాడు. 2015-2017 మధ్య ప్రధానమంత్రి కార్యాలయంలో సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత ఫిబ్రవరి 2020 వరకు ఫ్రాన్స్కు రాయబారిగా ఉన్నారు.

**సవాల్ విసిరిన రష్యా-ఉక్రెయిన్‌యుద్ధం**

వినయ్ మోహన్ క్వాత్రా 34వ విదేశాంగ కార్యదర్శిగా మే 1, 2022 నుండి జూలై 14, 2024 వరకు పనిచేశారు. ఆ సమయంలో భారతదేశ విదేశాంగ విధానం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సవాలు విసిరింది. భారత్ కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా సంయమనం పాటించే విధానం పాటించారు. విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించే ముందు క్వాత్రా నేపాల్లో భారత రాయబారిగా పనిచేశారు. పొరుగు దేశాలతో పాటు యునైటెడ్ స్టేట్స్, చైనా మరియు యూరప్లతో వ్యవహరించడంలో విస్తృతమైన నైపుణ్యాన్ని చాటుకున్నారు. 34 సంవత్సరాల అనుభవం ఉన్న దౌత్యవేత్త క్వాత్రా ఆగస్టు 2017 నుండి ఫిబ్రవరి 2020 వరకు ఫ్రాన్స్లో భారత రాయబారిగా పనిచేశారు. అతను మే 2010 నుండి జూలై 2013 మధ్య వాషింగ్టన్ డీసీలోని రాయబార కార్యాలయంలో మంత్రిగా (వాణిజ్యం) యూఎస్లో కూడా పనిచేశారు. అక్టోబరు 2015 మరియు ఆగస్టు 2017 మధ్య రెండు సంవత్సరాల పాటు ప్రధాన మంత్రి కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా కూడా పనిచేశారు.

నవంబర్లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్కు విజయావకాశాలున్న నిర్ణయాత్మక ఫలితం కోసం భారత్ ఎదురుచూస్తోంది. మారుతున్న పరిపాలనలో భారతదేశానికి సంబంధించిన విధానాలలో కీలక పాత్ర పోషించగల అధికారులను చేరుకోవడం క్వాత్రా మొదటి పని. ముఖ్యంగా భారతదేశం-అమెరికా సంబంధాలు పురోగమించేలా చేయాలి. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ట్రంప్ మధ్య స్నేహపూర్వక సంబంధాన్ని బలోపేతం చేయాలి. గురుపత్వంత్ సింగ్ పన్నూపై విఫలమైన హత్యాయత్నం భారతదేశం యుఎస్ మధ్య చర్చలకు కేంద్రంగా మారవచ్చు. ఎందుకంటే భారతీయ జాతీయుడు నిఖిల్ గుప్తాను అరెస్టు చేసి అప్పగించడం ప్రపంచంలోని పురాతన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య కొంత నిరాశను సృష్టించింది.

ప్రధాన మంత్రి మోడీ హయాంలో అమెరికాతో భారతదేశం బంధం పటిష్టమైంది. బలమైన చైనాను అరికట్టేందుకు న్యూఢిల్లీ వాషింగ్టన్ను భాగస్వామిగా చూసింది. ఇండో-పసిఫిక్లో చైనాకు ధీటుగా నిలవడంలో భారత్ను కీలక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రెండు దేశాలు కూడా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇనిషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై పనిచేస్తున్నాయి.

# బంగ్లాదేశ్‌లో ఘర్షణలు

## భారతీయులంతా సురక్షితం: కేంద్రం



ఢాకా: రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్లో ఆందోళనకారులు చేపట్టిన బంద్ హింసాత్మకంగా మారింది. ఈ ఘర్షణలను అదుపు చేసేందుకు బంగ్లా ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం స్పందించింది. అక్కడున్న భారతీయులంతా సురక్షితమేనని ప్రకటించింది. "ప్రస్తుతం బంగ్లాదేశ్లో నెలకొన్న పరిస్థితులు ఆ దేశ అంతర్గత వ్యవహారం. అక్కడ 15వేల మంది భారతీయులు ఉన్నారు. వారిలో 8వేల మంది విద్యార్థులే. వారంతా సురక్షితంగానే ఉన్నారు. వారికి అన్ని రకాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను సంస్కరించాలని కోరుతూ బంగ్లాదేశ్ వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులు వారం రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం బంద్కు పిలుపునిచ్చారు. అప్పటికే విద్యా సంస్థలను ప్రభుత్వం మూసివేసింది. అయినా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగడంతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులు కొన్నిచోట్ల రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు.ఆందోళనకారులు, ప్రభుత్వ అనుకూల విద్యార్థి సంఘం నేతలు ఇటుకలు, వెదురు కర్రలతో పరస్పరం దాడికి పాల్పడ్డారు. ప్రభుత్వ టీవీ ఛానల్ భాబన్ కార్యాలయంపై ఆందోళనకారులు దాడి చేశారు. దీంతో 1200 మంది సిబ్బంది లోపలే ఉండిపోయారు. బయట ఉన్న వాహనాలకు నిప్పు పెట్టారు. మరణించిన వారిలో ఎక్కువ మంది ఢాకాకు చెందినవారే ఉన్నారు. ప్రైవేటు వర్సిటీలు అధికంగా ఉన్న ఢాకా ఉత్తర ప్రాంతంలో ఘర్షణలు ఎక్కువగా జరిగాయి.

# 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ

● వాడివేడిగా జరుగనున్న సమావేశాలు ● చర్చలు లేవు.. అరుపులు.. కేకలే



తెలంగాణ బ్యూరోప్రతినిది: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ కూడా వచ్చేసింది. సర్కారు వైపు ప్రాధాన్యాలు సర్కారుకు ఉన్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ ఎస్ ప్రాధాన్యాలు బీఆర్ ఎస్కు ఉన్నాయి.

దీంతో ఇరు పక్షాల మధ్య శాంతి యుత.. పార దర్శకమైన చర్చలు అయితే.. జరిగేలా కనిపించడం లేదు. అరువులు, కేకలు.. గలాటాలు.. పోడియం ముట్టడులు.. ఇలా.. అనేక రూపాల్లో తెలంగాణ అసెంబ్లీ రచ్చకు రెడీ అవుతోందనే సంకేతాలు వస్తున్నా యి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా ప్రారంభం కానున్న సమావేశాల్లో.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ స్థానంలో వచ్చే ఏడు మాసాలకు బడ్జెట్(ఆగస్టు నుంచి మార్చి-2025) ను ప్రవేశ పెట్టనుంది. ఇక.. ఇదే సమయంలో ప్రస్తుతం చేస్తున్న రైతు రుణమాఫీ అంశాన్ని ప్రధానంగా చర్చించనుంది.అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రవేశ పెట్టనున్న పథకాలు.. ప్రస్తుతం జరుగుతున్న అభివృ‌ద్ధి వంటివాటిని రేవంత్ రెడ్డి సర్కారు చర్చకు పెట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే సవాళ్లు-ప్రతి సవాళ్లపైనా సభలో చర్చ పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఇక, విపక్షం బీఆర్ ఎస్ను గమనిస్తే.. చర్చలకు బదులుగా రచ్చలకు తెరదీసేందుకు రెడీ అవుతోంది. అంటే.. ఇప్పటికే తమ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకున్న నేపథ్యంలో వీరిపై వేటు వేయాలని స్పీకర్కు ఫిర్యాదు చేసిన.. బీఆర్ ఎస్ పార్టీ.. దీనిపై పట్టుబట్టే అవకాశం.. చర్చించేందుకు రచ్చ చేసే అవకాశం రెండూ కనిపిస్తున్నాయి. సహజంగానే కాంగ్రెస్ పార్టీ దీనికి అవకాశం ఇవ్వకపోవచ్చు. ఫలితంగా.. సభలో అరువులు కేకలు కామన్ కానున్నాయి. అయితే.. గతంలో విపక్ష సభ్యులను సస్పెండ్ చేయబోమన్న సీఎం రేవంతడ్డి.. ఇప్పుడు ఏం చేస్తారో చూడాలి. అదేసమయంలో ఆగస్టు 15 లోపు ఆరు గ్యారెంటీలను అమలు చేయాల్సిందేనని పట్టుబడుతున్న బీఆర్ ఎస్ నాయకులు.. ఈ విషయాన్ని కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. ముఖ్యంగా హరీష్ రావు రాజీనామా వ్యవహారం సభలో ప్రధాన అంశంగా అధికార పక్షం వైపు నుంచి తెరమీదికి వచ్చినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో నిప్పులు కురిసే అవకాశం కనిపిస్తోంది.

# 22 నుంచి పార్లమెంటు సమావేశాలు

● 6 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం ● ప్రాధాన్యాన్ని బట్టి మరికొన్ని బిల్లులు ● 23న బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఫైనాన్స్ బిల్లు-2024 ● ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22న ప్రారంభం కానున్నా యి. కేంద్రం లోక్సభలో ఆరు బిల్లులను ప్రవేశపెట్టే యోచన చేస్తోంది. గురువారం లోక్సభ సచివాలయం విడుదల చేసిన బులిటెన్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నెల 23 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత సభ ముందుకు ఫైనాన్స్ బిల్లు-2024ను తీసుకొస్తారు. అనంతరం సభా కార్యకలాపాలు వాయిదా పడతాయి. ఆ రోజు ప్రశ్నోత్తరాలు కానీ, జీరో అవర్ కానీ ఉండదు. మరుసటి రోజు నుంచి సభ ముందుకు 'విపత్తు నిర్వహణ సవరణ బిల్లు', 'బాయిలర్స్ బిల్లు', ఎయిర్క్రాఫ్ట్ చట్టం-1934లో ఉన్న అసందిగ్ధతలను తొలగించి మరింత స్పష్టత ఇచ్చేందుకు ఉద్దేశించిన 'భారతీయ వాయుయాన్ విధేయక్-2024 బిల్లు', భారతీయ కాఫీ, రబ్బర్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'కాఫీ (ప్రమోషన్ అండ్ డెవలప్మెంట్)బిల్లు-2024', 'రబ్బర్ (ప్రమోషన్ అండ్ డెవలప్మెంట్)బిల్లు-2024'నుసభముందుంచి ఆమోదించనున్నారు. ఇవేకాకుండా ప్రభుత్వం విష య ప్రాధాన్యాన్ని బట్టి మరికొన్ని బిల్లులనూ సభ ముందుకు తెచ్చే అవకాశం ఉంటుంది. వివిధ శాఖలకు సంబంధించిన డిమాండ్స్, గ్రాంట్స్ను చర్చించి అందుకు సంబంధించిన ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోద ముద్ర వేయను న్నారు. 2024-25 జమ్మూకశ్మీర్ బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. పార్లమెంటు సభ్యులు అత్యవసర ప్రజాప్రయోజన అంశాలను సభలో ప్రస్తావించడానికి ఆన్లైన్ ద్వారా నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా వచ్చిన వాటిల్లోంచి ప్రతిరోజూ లాటరీ ద్వారా 20 మంది సభ్యులను ఎంపిక చేసి జీరో అవర్లో మాట్లాడటానికి అవకాశం కల్పిస్తారు. అయితే విషయ అత్యవస రతను బట్టి స్పీకర్ అనుమతిచ్చిన వారు కూడా మాట్లాడేందుకు వీలుంటుంది.

**బీఏసీ ఏర్పాటు..**

లోక్సభ స్పీకర్ ఓం బిర్లా పార్లమెంటరీ అజెండాను నిర్ణయించే బిజినెస్ అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. లోక్సభ బిజినెస్ అడ్వైజరీ కమిటీలో స్పీకర్తో సహా 15 మంది సభ్యులు, ఎక్స్అఫీషియో చైర్పర్సన్గా ఉంటారు. సభ్యులను స్పీకర్ నామినేట్ చేస్తారు. కమిటీ సాధారణంగా ప్రతి పార్లమెంటు సెషన్ ప్రారంభంలో, ఆ తర్వాత అవసరమైనప్పుడు సమావేశమవుతుంది. బిజినెస్ అడ్వైజరీ కమిటీని మొదటిసారిగా జులై 14, 1952న ఏర్పాటు చేశారు.బీఏసీకి ఓం బిర్లా ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. పీపీ చౌదరి (బీజేపీ), నిషికాంత్ దూబే (బీజేపీ), అనురాగ్ ఠాకూర్ (బీజేపీ), సంజయ్ జైస్వాల్ (బీజేపీ), భర్తృహరి మహతాబ్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ), గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్), కొడికున్నిల్ సురేష్ (కాంగ్రెస్), దిలేశ్వర్ కమైత్ (జేడీయూ), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), సుదీప్ బంద్యోపాధ్యాయ, దయానిధి మారన్ (డీఎంకే), అరవింద్ సావంత్ (శివసేన-యూబీటీ), లాల్జీ వర్మ (ఎస్పీ).

**తొలిసారిగా పూర్తి స్థాయి సమావేశాలు**

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. జూన్ 24 నుంచి జులై 2 వరకు జరిగిన 18వ లోక్సభ తొలి సమావేశంలో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు.

లోక్ సభ ఎన్నికల తరువాత నిర్వహించనున్న పూర్తిస్థాయి సమావేశాలు ఇవే. 18వ సమావేశంలో నీట్-యూజీ పేపర్ లీకేజ్ సహా పలు అంశాలపై ప్రభుత్వం, విపక్షాల మధ్య సభలో వాగ్వాదం జరిగింది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని లోక్సభ, రాజ్యసభ ఆమోదించాయి.

# బీసీ జనగణన తర్వాతే తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్ ప్రభుత్వం) కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణ కు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు.

**గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుంది, కారణం ఇదే...**

బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుంటున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# స్కిల్ యూనివర్సిటీపై సీఎం కీలక ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్కిల్ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. యూనివర్సిటీ సంబంధించిన పలు విషయాలపై అధికారులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ప్రముఖ విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళి, పలువురు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు హాజరయ్యారు. ఈ భేటీ కాసేపటి క్రితమే ముగిసింది..ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఢిల్లీ, హర్యానా తరహాలో తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి ముసాయిదాను అధికారులు సిద్ధం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ముసాయిదాలోని అంశాలపై సీఎం రేవంతడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో సర్టిఫికేషన్ కోర్సులు, డిప్లొమా కోర్సులకు సంబంధించి సీఎం, డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. కోర్సుల విషయంలో డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం సూచించారు.యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణంపై పలు కీలక సూచనలు చేశారు. శిక్షణ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించాలని సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిధుల విషయంలో రాజీపడొద్దని సీఎం సూచించారు. పూర్తిస్థాయి ముసాయిదా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

# తెలంగాణ సీఎం అమెరికా పర్యటన ఖరారు

**● ఆగస్టు 3న హైదరాబాద్ నుంచి పయనం ● వివిధ రాష్ట్రాల్లో పర్యటించి పెట్టుబడులను ఆహ్వానించనున్న వైనం ● అమెరికా పారిశ్రామిక వేత్తలతో భేటీ ● ఆగస్టు 11న తిరిగి తెలంగాణాకు రాక**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: చతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ అమెరికాలోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు అధికారుల బృందం అమెరికాలో పర్యటించనుంది. వచ్చే నెల 3న రాత్ర హైదరాబాద్ నుంచి ఈ బృందం అమెరికా వెళుతుంది. డాలస్ సహా వివిధ రాష్ట్రాలలో పర్యటించి, తెలంగాణకు పెట్టుబడులను ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తుంది. అమెరికా పారిశ్రామికవేత్తలను కలిసి తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వివరించనుంది. సీఎం రేవంత్ రెడ్డి బృందం వారం రోజుల పాటు అమెరికాలో పర్యటించనుంది. ఈ టూర్ లో పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. సీఎం తన పర్యటన ముగించుకుని ఆగస్టులో 11న హైదరాబాద్కు తిరిగి రానున్నారు.

# బీఆర్ఎస్ ఖాళీ అవుతోందా?

**● మరింత మంది ఎమ్మెల్యేలను చేర్చుకునేలా ఎత్తులు ● ఆ పార్టీ శాసన సభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహ రచన**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణా రాజకీయం వేడెక్కుతోంది. పూర్తి స్థాయి బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23 నుంచి మొదలు కాబోతున్నాయి. ఇక కాంగ్రెస్ ఒక డెడ్ లైన్ పెట్టుకుంది. బీఆర్ఎస్ నుంచి మరింత మంది ఎమ్మెల్యేలను తెచ్చి ఆ పార్టీ శాసన సభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికి చూస్తే 10 మంది బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోయారు. బీఆర్ ఎస్ కి ప్రస్తుతం 28 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే ఉంది. ఇక ఒక శాసనసభా పక్షాన్ని వేరే పార్టీలో విలీనం చేసుకోవాలంటే మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు అటు నుంచి ఇటు ఫిరాయించాలి. ఆ లెక్కన చూస్తే బీఆర్ఎస్ కి మొత్తం 38 మంది ఎమ్మెల్యేలు అంటే అందులో మూడింట రెండు వంతులు లెక్కన చూస్తే కనుక ఆ సంఖ్య 26కు చేరుకుంటుంది. ప్రస్తుతానికి కాంగ్రెస్ వైపు 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మరో పదహారు మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి వస్తే ఇక బీఆర్ఎస్ శాసనసభా పక్షం విలీనం అయినట్లే. అంతే కాదు ఫిరాయింపులు చేసిన వారి మీద అనర్హత వేటు పడే ప్రసక్తే ఉండదు. మరో వైపు చూస్తే తమ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు కాబట్టి వారి మీద అనర్హత వేటు పడేలా చూడాలని బీఆర్ఎస్ స్పీకర్ ని కలసి ఫిర్యాదు చేసింది. వారు పార్టీ లైన్ దాటారు అని కూడా ఆరోపిస్తోంది. అయితే స్పీకర్ ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారు అన్నది పక్కన పెడితే ఈ విధంగా కొంత మంది ఎమ్మెల్యేలు వస్తే అది కచ్చితంగా ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటుకు గురి అయ్యేలా ఉంటుంది. దాని ప్రకారం చూస్తే మరో పదహారు మందిని కాంగ్రెస్ లో చేరిస్తే వారు హ్యాపీగా నాలుగేళ్ల పాటు అధికార పక్షం ఎమ్మెల్యేలుగానే ఉంటారు. ఏ వేటూ వారి మీద పడదు. దాంతో పాటు అసెంబ్లీలో బీఆర్ఎస్ బలాన్ని కూడా పూర్తిగా క్షీణింప చేయవచ్చు అన్నది ఎత్తుగడగా ఉంది. దీనికి ఈ నెల 24వ తేదీని డెడ్ లైన్ గా పెట్టుకుని కాంగ్రెస్ పనిచేస్తోంది అని అంటున్నారు. చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీ ఆహ్వానాన్ని మన్నించి ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. అనుకున్న నంబర్ వచ్చేంతవరకూ కాంగ్రెస్ ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంది. కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ లో చేరిన ఎమ్మెల్యేలు కూడా తమ మీద వేటు పడకుండా ఉండేందుకు తమ సాటి ఎమ్మెల్యేలను ఈ వైపుగా తీసుకుని వచ్చేందుకు గట్టిగానే ట్రై చేస్తున్నారు అని అంటున్నారు. ఈ నేపథ్యంలో తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కేసీఆర్ కి కత్తి మీద సాముగా మారింది అని అంటున్నారు మరో వైపు చూస్తే కేసీఆర్ అసెంబ్లీకి ఇప్పటిదాకా రాలేదు. ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత రెండు సార్లు అసెంబ్లీ సమావేశం అయినా కేసీఆర్ రాలేదు. అయితే ఈసారి అలా కాదు బీఆర్ఎస్ కి చావో రేవో అనేలా ఈసారి అసెంబ్లీ సెషన్ ఉంటుందని అంటున్నారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకోబోతున్నారు అని అంటున్నారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల లో 25 వేల కోట్ల రైతు రుణమాఫీ మాత్రమే చేస్తే. కాంగ్రెస్ 8 నెలల్లోనే 31 వేల కోట్ల రైతు రుణం తీర్చబో తోందన్నారు. శుక్రవారం రెవెన్యూ అధికా రులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుతో సంబం ధం లేకుండా ఇక నుంచి ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులను వేర్వేరుగా ఇస్తున్నట్లు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సైతం ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో వెల్లడిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్ హయాంలో రైతులకు భారీ ఆర్థిక సాయం

**● రైతులకు రూ. 1,20,005 కోట్లు అందించిన గులాబీ బాస్ ● దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డు హరీష్ రావు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్దే. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు.

24 గంటల నాణ్యమైన విద్యుత్ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్రావు పేర్కొన్నారు.

# హరీశ్ రావు రాజీనామా ఎప్పుడు చేస్తారు?

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇచ్చిన హామీ మేరకు తాము రుణమాఫీ చేశామని, ఇక హరీశ్ రావు తన ఎమ్మెల్యే పదవికి ఎప్పుడు రాజీనామా చేస్తారో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. రైతు రుణమాఫీపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రుణమాఫీ చేయడం బీఆర్ఎస్ పార్టీకి ఇష్టం లేదని, అందుకే అవాకులు, చెవాకులు పేలుతోందన్నారు. బీఆర్ఎస్ త్వరలో జీరో కాబోతుందని వ్యాఖ్యానించారు. గైడ్ లైన్స్ తెలియకుండానే గతంలో బీఆర్ఎస్ రుణమాఫీ చేసిందా? అని ప్రశ్నించారు. ఇంటికి ఒక్క రుణమాఫీ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దన్నారు. పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. కాంగ్రెస్ రుణమాఫీ చేయదని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, కానీ ఏకకాలంలో చేయడంతో వారికి మతిభ్రమించిందన్నారు. వరంగల్లో రాహుల్ గాంధీని రప్పించి కృతజ్ఞత సభ నిర్వహిస్తామన్నారు. రుణమాఫీ అసాధ్యమని విపక్షాలు ఎన్నిసార్లు విమర్శించినా రేవంత్ రెడ్డి ఆ హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఎనిమిది నెలల్లోనే అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని కితాబునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.



# కొడంగల్‌లో ఓడిపోతే రాజీనామా చేయలేదే ?

**● రేవంత్‌కు పల్లా రాజేశ్వర్ రెడ్డి సూటి ప్రశ్న**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు రైతాంగాన్ని మాయా చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్, మంత్రులు, కాంగ్రెస్ నేతలు గత కేసీఆర్ ప్రభుత్వం మీద రాళ్లు వేస్తున్నారని మండిపడ్డారు. ఒకే దఫా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పారని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు( శుక్రవారం) తెలంగాణ భవన్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... 20శాతం మాత్రమే రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. గోరంతచేసి కొండంతలు చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. తాము రూ. 1లక్ష రుణమాఫీ చేస్తే రూ. 16వేల కొట్లు ఖర్చు అయిందని గుర్తుచేశారు. మరి మీకు రుణమాఫీకి రూ.6వేల కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని నిలదీశారు. రేవంత్ ప్రభుత్వం నిబంధన పేరుతో రైతుల సంఖ్యను తగ్గించడం వల్లే రూ. 6వేల కోట్లు సరిపోయిందని చెప్పారు. రైతులు పాలాభిషేకాలకు ముందుకు రాకపోతే జిల్లా కలెక్టర్లే పాలు పోశారని అన్నారు. రుణమాఫీ అవ్వని రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశారని మండిపడ్డారు. రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

టాక్స్ పేయర్స్ డబ్బులతో రుణమాఫీ చేశామని రైతులను అవమానిచొద్దని అన్నారు. కాంగ్రెస్ రాగానే మళ్లీ రైతు ఆత్మహత్యలు పెరిగాయని తీవ్ర విమర్శలు చేశారు. ఆరు గ్యారంటీలు, 13 హామీలు అమలు చేస్తే మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తా అన్నారని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ వరకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తే హరీష్ రాజీనామా చేస్తారని సవాల్ విసిరారు. గతంలో కొడంగల్లో ఓడిపోతే రాజీనామా చేస్తా అన్నారు? చేశారా? అని ప్రశ్నించారు. రాజీనామాలకు పారిపోయేది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.


# విద్యార్థులు సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

## డాక్టర్ నరేష్ కొరడాల




తెలంగాణ బ్యూరో ప్రతినిధి; విద్యార్థులు సామాజిక స్పృహ లవర్చుకొని తమ జీవితంలో సెటిల్ కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కోరడాల అన్నారు. శుక్రవారం ఘనంగా సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ఫెరివెల్ డే సెలెబ్రేషన్స్. స్థానిక అశోక గార్డెన్స్ లో జరిగిన ఫెరివెల్ డే సెలెబ్రేషన్స్ కూ ముఖ్య అతిథి గా కళాశాల చైర్మన్ డాక్టర్ నరేష్ కొరడాల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కొరడాల మాట్లాడుతూ విద్యార్థులు అందరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అని డిగ్రీ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో జాయిన్ కావాలి అని దేశంలో ఉన్న ఉన్నత ఉద్యోగాలు సాధించి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని, తల్లిదండ్రులతో పాటు విద్య బోధించిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, సమాజానికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, కెవి లావణ్య గారు ఆర్గనైజషన్ డీన్ వి. మౌనిక, ప్రిన్సిపాల్ మీరావల్లి వైస్ ప్రిన్సిపాల్ నరేష్ లాల్వని, స్టూడెంట్స్ డీన్, రాధికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు అలర్ట్.. గ్రూప్-2 పరీక్షలు వాయిదా




తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రూప్-2పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2022డిసెంబర్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్పీఎస్సీ 783 గ్రూప్-2పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే అప్పట్నుంచి పలు కారణాలతో పరీక్షలు వాయిదా పడుతూ వస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పరీక్షలు నిర్వహిస్తారని అభ్యర్థులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. దీనికి అనుగుణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు తేదీలు ప్రకటించింది. దీంతో పాటు ఖాళీగా ఉన్న డీఎస్సీ పోస్టుల్లో నియామకాలు చేసేందుకు సైతం టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఈ రెండు పరీక్షల మధ్య వ్యవధి ఒక్క రోజు మాత్రమే ఉండడంతో అభ్యర్థుల నుంచి ఒక్కసారిగా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. జులై 18నుంచి ఆగస్టు 5వరకు డీఎస్సీ పరీక్షలు ఉండగా.. ఆగస్టు 7, 8తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉన్నాయని దీంతో తాము నష్టపోతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వేలమంది నిరుగ్యోదులు తేదీలు మార్చాలంటూ రోడ్లపైకి ఎక్కారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా పెద్దఎత్తున ధర్నాలు చేశారు.

**నిరుద్యోగులతో చర్చలు..** ఈ అంశంపై ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మానవతారాయ్ తదితరులు నిన్న(గురువారం) రోజున నిరుద్యోగులతో సమావేశం నిర్వహించారు. వారితో పలు అంశాలపై చర్చించారు. అభ్యర్థుల అభ్యర్థన సమంజసంగానే ఉందని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీకువెళ్తామని ఎంపీ, ఎమ్మెల్యే వెల్లడించారు.

రెండు, మూడు రోజుల్లో అధికారిక నిర్ణయం వెలువడే అవకాశం ఉందని వారు చెప్పారు. అయితే గ్రూపు-1 ప్రిలిమనరీ పరీక్షలో 1:100ఎంపిక సాధ్యం కాదని తేల్చి తెలిపారు. దాని వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అభ్యర్థులకు చెప్పారు. అనంతరం విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశం జరిగిన మరుసటి రోజే గ్రూప్-2పరీక్షలు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. పరీక్షలు వాయిదా పడడంతో డీఎస్సీ, గ్రూప్-2పరీక్షలు రాసేందుకు తగిన సమయం దొరికిందంటూ అభ్యర్థులు తెగ సంబరపడిపోతున్నారు.

# బిజెపి పదవుల నియామకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ పలువురు నేతలకు జిల్లా స్థాయిలో పదవులు కేటాయించారు. భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా అర్బన్ జిల్లా ఇంచార్జ్, అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి నియామకపు పత్రాలు అందజేశారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధిగా రచ్చ చక్రధర్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా శేషారావు నాగిశెట్టి, బిల్డర్ సెల్ కన్వీనర్ గా జి. పద్మ ప్రసాద్,లింగ్వి స్టిక్ సెల్ కన్వీనర్ గా సమీర్ సౌరబ్ లను నియమించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసిన వారిని పలు పదవులు అవకాశాలు కల్పించామని కష్టపడి పనిచేసిన వారికి పార్టీల అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రెటరీ విగ్నేష్, జిల్లా కో కన్వీనర్ యాంజాల పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, ఎమ్మెస్ వాసు, నరహరి, తేజ, సౌరబ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలంటే అలుసెందుకు?

**● పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు అభ్యంతరం ఏమిటి ● బీసీల హక్కులను ఎందుకు కాలరాస్తున్నారు ● రాజ్యాంగబద్ధమైన డిమాండ్లు అమలు చేయాలి ● ఆగస్టు 6న ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీల మహాధర్నా ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని బీసీల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న చలో పార్లమెంట్ ఉద్యమ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు ఈ ఆందోళన కార్యక్రమానికి అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులను కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకె, అన్నాడీఎంకే, జనతా దళ్, టిడిపి, వైయస్సార్సీపీ తదితర పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అన్నీ రాష్ట్రాలు పర్యటించి బి.సి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బి.సి.లకు జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వాన్ని నీలదిస్తామన్నారు. ఈ దేశంలో బీసీలకు అన్యాయం జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశంలో మెజార్టీ ప్రజలను ఈ విధంగా అణచిపెట్టడం లేదు. పేరుకే ప్రజాస్వామ్యం. కానీ ఆదరణలో ప్రజాస్వామ్యం మచ్చుకైనా లేదు. రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం, సామాజిక న్యాయం 76 సంవత్సరాల తర్వాత కూడా అమలు కావడం లేదు. రాజ్యాంగంలో సామాజిక న్యాయం, సమానత్వం, సార్వభౌమత్వం పదాలను వక్రీకరించారు.

అందుకే స్పష్టంగా రాజ్యాంగంలో బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలలో జనాభా ప్రకారం వాటా ఇచ్చే విధంగా బీసీల బిల్లు పెట్టాలని కోరారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఈ దేశంలో పేద బీసీ కులాలకు అన్ని రంగాలలో సమాన వాటా లభించడం లేదు. ఇంకా ఈ దేశంలో ప్రపంచ బ్యాంక్ సర్వే ప్రకారం 49 శాతం జనాభా పేదరికం క్రింద జీవిస్తున్నారు. 29 శాతం ప్రజలు నిరక్షరాశ్యులుగా చదువుకో నోచుకోకుండా ఉన్నారు. బీసీ జాబితాలోని 2652 కులాలలో 1849 కులాలు ఎస్సెస్సీవరకు కూడా చదువుకోలేదు. ప్రపంచంలో అన్ని దేశాలు శరవేగంతో అభివృద్ధి చెందుతుంటే మనదేశంలో నిరక్షరాస్యత, పేదరికం, అమాయకత్వం ప్రజలు నలిగిపోతున్నారు. కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారుతున్న బి.సి.ల వాటా బి.సి.లకు లభించడం లేదు. ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వాలు గత 76 సంవత్సరాల గా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదు. ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 70 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు బడ్జెట్ ఇస్తున్నారు. కానీ బడ్జెట్ లో వాటా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. బీసీల హక్కులు, డిమాండ్ల సాధనకై భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని చేపడతామని కృష్ణయ్య హెచ్చరించారు.

# వాయుగుండంగా మారిన అల్పపీడనం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ను జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్ను జారీ చేసింది.

# సామాజిక మాధ్యమంతో సహవాసం



- కుటుంబ వ్యవస్థలకు దూరం అయ్యే చాన్స్
- 6 నెలల్లో డిప్రెషన్‌లోకి వెళ్లే అవకాశం

**సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడుపుతున్నారా? జాగ్రత్త.. అటువంటి వ్యక్తులు కేవలం 6 నెలల్లోనే డిప్రెషన్లోకి వెళ్లే అవకాశం ఉందని జర్నల్ ఆఫ్ ఎఫెక్టివ్ డిజార్డర్స్లో ప్రచురించిన ఓ అధ్యయనం వెల్లడించింది. ఈ అధ్యయనం ప్రకారం.. ఇటీవల కాలంలో అధిక శాతం మంది యువత వివిధ సోషల్ మీడియా మాధ్యమాలను విపరీతంగా వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఆర్కాన్సాస్ యూనివర్సిటీలో పబ్లిక్ పాలసీ ప్రోగ్రామ్ అభ్యసించే డాక్టరల్ విద్యార్థి అయిన రెనే మెర్రిల్ బ్రూఎంధం సోషల్ మీడియా వినియోగం, వ్యక్తిత్వ వికాస అభివృద్ధి మధ్య సంబంధం పేర నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. వ్యక్తుల్లో అభివృద్ధి చెందే డిప్రెషన్ వివిధ కారకాలతో ముడిపడి ఉంటుందని వీరు తెలిపారు.**

సోషల్ మీడియా వాడకం మన నిత్యజీవితంలో ఒక అవసరంగా ఏర్పడింది. ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతున్నా వివిధ అంశాలను, ముఖ్యంగా యువతను ఇది గణనీయంగా ప్రభావితం చేస్తోంది. ఈ ప్లాట్ఫారమ్లు మన కమ్యూనికేషన్, మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి, సమాచారాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియజేసే అవకాశాలను పెంచుతున్నాయి. కానీ కొన్ని సందర్భాల్లో అవి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయి. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, దాని ఉపయోగంలో ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాను రోజుకు 3 గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్లకు దారితీయవచ్చు. మరిన్ని వివరాలలోకి వెళితే....

సోషల్ మీడియాను వినియోగించే భిన్న వ్యక్తిత్వాలున్న వ్యక్తులు ఏ విధంగా డిప్రెషన్ బారీన పడుతున్నారో వీరి పరిశోధనల్లో బయటపడింది. తక్కువ అగ్రియబుల్నెస్ ఉన్న వారి కంటే అధిక అగ్రియబుల్నెస్ ఉన్న వారు 49 శాతం అధికంగా డిప్రెషన్కు గురయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అంతేకాకుండా అధిక న్యూరోటిసిజం ఉన్నవారు రోజుకు 300 నిమిషాలకు పైగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారని, తక్కువ న్యూరోటిసిజం ఉన్నవారి కంటే డిప్రెషన్ను అభివృ ఎద్ధి చెందే అవకాశం వీరిలో రెండు రెట్లు ఎక్కువ అని తెలిపారు. డిప్రెషన్ డెవలప్ అవడంలో వ్యక్తుల వ్యక్తిత్వం, సోషల్ మీడియా వినియోగంతో ముడిపడి ఉందని పరిశోధకులు అంటున్నారు.


2018 నుంచి 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల 1,000కి పైగా అమెరికా యువత నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్కువ సమయం సోషల్ మీడియాలో నిమగ్న మవ్వడం వల్ల ఇంటి వెలపలే ఒంటరిగా ఉంటూ ఇతర కార్యకలాపాలకు దూరంగా ఉండటం వల్ల డిప్రెషన్ అభివృ ఎద్ధి చెందుతున్నట్లు తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా అధిక మరణాలకు డిప్రెషన్ ప్రధాన కారణంగా వీరి పరిశోధనల్లో గుర్తించారు. వ్యక్తులతో వర్చువల్గా కనెక్ట్ అవ్వడం వల్ల మానసిక ఆరోగ్య సమస్యలను అభివృ ఎద్ధి చేసే సంభావ్యత ఎక్కువ. మనలోని భావోద్వేగాలు ఇతరులతో డైరెక్ట్గా పంచుకోవడం వల్ల, వారు మన పట్ల శ్రద్ధ వహించడం వంటి విషయాలు వ్యక్తులతో కమ్యూనికేషన్ మరింత మెరుగుపరుతుంది. సోషల్ మీడియాల ద్వారా సంభాషించడం కన్నా ముఖాముఖిగా మాట్లాడుకోవడం వల్ల మానవ సంబంధాల నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఈ విధమైన సంస్కృ ఎతి మానసిక సమస్యలను దరిచేరకుండా నివారిస్తుందని పరిశోధన బృ ఎంధం సూచించింది. ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో, భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగిందని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగిస్తున్న వారిలో భారతదేశం వాటా 32.2% అంటే 46 కోట్ల మంది మనదేశంలో సోషల్ మీడియా వినియోగదారులున్నారు.

## మైనర్లను పెడదారి పట్టిస్తున్న సంస్కృతి

పాశ్చాత్య సంస్కృ ఎతి మైనర్లను పెడదారి పట్టిస్తోంది. సమాజంలోని ఆధునిక ధోరణులు యువతను నేరాల వైపు పురిగొల్పుతున్నాయి.సిటీలో పెరిగిన పార్టీ కల్చర్, అందుబాటులోకి వచ్చిన పబ్స్ తదితరాలు యువతతో పాటు మైనర్లనూ ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. సహ విద్యార్థులు, సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వారితో కలిసి విలాసవంతమైన విందులు చేసుకోవడం జీవితంలో భాగంగా వారు భావిస్తున్నారు. మారిన జీవనశైలి, ఉద్యోగవృ ఎత్తివ్యాపారాల నేపథ్యంలో ఏది తప్పు, ఏది ఒప్పు అన్నది దగ్గరుండి నేర్పేంత ఖాళీ తల్లిదండ్రులకు ఉండట్లేదు. వారి తర్వాత ఆ స్థాయిలో ఈ బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఉపాధ్యాయులు సైతం ఆ విషయం పట్టించుకోవట్లేదు. గురుశిష్యుల మధ్య ఒకప్పుడు ఉన్న సంబంధ బాంధవ్యాలు ఇప్పుడు లేకపోవడం, విద్యా సంస్థ అంటే కేవలం చదువు చెప్పి పంపించే వ్యాపార సంస్థగా మారిపోవడం కూడా మైనర్లు, యువతపై ప్రభావం చూపుతోంది. ఫలితంగా దశ, దిశ నిర్దేశించే వారు లేకపోవడంతో లోకం పోకడ తెలియని చిన్నారులు సైతం పెడదోవపడుతూ తీవ్రమైన నేరాలు చేస్తున్నారు. తల్లిదండ్రుల అజమాయిషీ లేకపోవడం, పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, పార్టీ, పబ్ కల్చర్ సైతం మైనర్లను తీవ్రంగా ప్రభావితం చేసి నేరబాట పట్టిస్తున్నాయి. ఏటా పోలీసులకు చిక్కుతున్న నేరస్తుల్లో 70 శాతానికి పైగా కొత్తవారే. వీరిలో చెప్పుకోదగ్గ సంఖ్యలో మైనర్లు ఉండడం గమనార్హం. 20142017 జూలై మధ్య సిటీ పోలీసులు మొత్తం 8,688 మందిని అరెస్టు చేయగా.. 6,726 మంది (77.41 శాతం) కొత్త నేరగాళ్లు. ఇందులో 634 మంది 18 ఏళ్ల లోపువారే కావడం ఆందోళన కలిగిస్తోంది. చాందిని జైన్ ఉదంతాన్నే తీసుకుంటే.. పరిస్థితులు ఇక్కడ వరకు రావడానికి సోషల్ మీడియా ప్రభావమూ ఉందని తేలింది. ఫేస్బుక్ కేంద్రంగా ఏర్పాటైన నేషనల్ డిప్లమాట్స్ అనే పేజ్ అనేక మంది మైనర్లు, మేజర్లను ఏకం చేసింది. వీరంతా ఈనెల 1 నుంచి 3 వరకు నగరంలోని సెంట్రల్ కోర్ట్ హోటల్లో గెట్ టు గెదర్ ఏర్పాటు చేసుకున్నారు. పగలంతా కొన్ని రకాలైన మాక్ సెషన్స్లో సజావుగానే సాగినా.. రాత్ర వేళల్లో మాత్రం శృ ఎతిమించింది. సోషలైజింగ్ పేరుతో మైనర్లు, మేజర్లు కలిసి పబ్కు వెళ్లడం, ఎక్స్ఛేంజింగ్ పేరుతో లింగభేదం లేకుండా గదులు మార్చుకోవడం వంటి విపరీతాలు చోటు చేసుకున్నాయి. మైనర్లను పబ్స్లోకి అనుమతించకూడదని, మద్యం సరఫరా చేయకూడదనే నిబంధన ఉన్నా.. ఈ మూడు రోజులూ అవి ఎక్కడా అమలుకాలేదు. ఆ గెట్ టుగెదర్లో చాందినికి పరిచయమైన మరో మైనర్ కారణంగానే వివాదం మొదలై హత్యకు దారితీసింది. నగరంలో ఒంటరి జీవులు పెరిగిపోతున్నారు. పెరిగిన ఖర్చులు, జీవన ప్రమాణాల నేపథ్యంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఇల్లు వదిలి ఉద్యోగాలు, వ్యాపారాలు చేయాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో అనేక మంది మైనర్లు, యువత ఒంటరిగా మారుతున్నారు. దీనికితోడు వీరు సెల్ఫోన్లు, ఇంటర్నెట్ ఫలితంగా విశృ ఎంఖలంగా ఉంటున్న అశ్లీల సైట్లు, ఆ తరహా చాంటిగ్స్కు బానిసలుగా మారుతున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా పరిచయాలు, మీటింగ్స్ ఏర్పాటు చేసుకుంటూ కొత్త ఆకర్షణలకు లోనవుతున్నారు. మరొపక్క పిల్లలపై పెద్దల అజమాయిషీ కూడా తక్కువగా ఉంటోంది. వీరి బాగోగులు పట్టించుకోవడం, కదలికల్ని కనిపెట్టడంలో వారు విఫలం కావడంతో పెడదారి పడుతున్న మైనర్ల సంఖ్య ఎక్కువ అవుతోందన్నది పోలీసుల మాట.



### తప్పుడు సమాచారం వ్యాప్తి



సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు తప్పుడు సమాచారాన్ని వేగంగా వ్యాప్తి చేయగలవు, ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారితీస్తుంది. ఈ మధ్య మనుషుల మధ్య కమ్యునికెషన్ తగ్గి వర్చువల్ కమ్యూనికేషన్పై అతిగా ఆధారపడటం అనేది ఎక్కువ అయింది. ఇది మనలను సామాజికంగా ఒంటరిగా మన చుట్టూ ఉన్న బంధాలను విచ్ఛిన్నం చేస్తుంది సోషల్ మీడియా నోటిఫికేషన్లు విద్యార్థులను వారి చదువుల నుండి దూరం చేస్తుంది. అర్ధరాత్రి సోషల్ మీడియా వినియోగం నిద్రకు అంతరాయం కలిగించి, విద్యార్థులపై ప్రతికూల ప్రభావితం చేస్తుంది. దీనిని అధికంగా ఉపయోగించడం వల్ల మనం అధ్యయనం చేయాల్సిన స్కిల్స్, మనలో ఉత్పాదకత పెంచగల నైపుణ్యం అభివృ ఎద్ధి వంటివాటిపై వెచ్చించాల్సిన విలువైన సమయాన్ని వృ ఎధా చేసుకోవడమే అవుతుంది. యువతను ఆకర్షించే విధంగా ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ స్కామ్లు వలలో పడి, వారిపై తీవ్ర మానసిక ఒత్తిడికి కారణం అవుతుంది, అదేగాక ఆత్మహత్యల దిశ గానో, సైకోటిక్ బిహేవియర్ పెరిగి సమాజానికి యువతే ప్రమాదకారి అయ్యే విధంగా చేస్తుందనడంలో సందేహం లేదు.

### అన్ని దేశాల్లో కదలిక..




సామాజిక మాధ్యమాలకు కల్లెం వేసిన చైనా లాగే ఫ్రాన్స్ రంగంలోకి దిగింది. తల్లిదండ్రులకు అవగాహన లేకనో, ముచ్చట పడో, పదిమందికి తెలియాలన్న ఆత్రుతతో.. తమ పిల్లల ఫోటోలను పదే పదే సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తుంటారు. ఆ చిత్రాలే సైబర్ నేరగాళ్లకు, బుల్లీయింగ్ బడుద్ధాయిలకు ఆయుధాలవుతున్నాయి. చైల్డ్ ఫోర్నోగ్రఫీ వెబ్సైట్లలో సైతం పిల్లలు, టీనేజర్ల ఫోటోలు, మార్ఫింగ్ వీడియోలు పెట్టి తల్లిదండ్రులను డబ్బు కోసం వేధించే సైబర్ ముఠాలు పెరిగిపోతున్నాయి. అందుకే ఫ్రాన్స్లోని నేషనల్ అసెంబ్లీ తాజాగా చట్టం చేసింది. ఇక నుంచి తల్లిదండ్రులు తమ పిల్లల ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయకూడదు అని బాలల హక్కుల సంరక్షణ, భద్రత కోసమే ఇలాంటి బిల్లును ప్రవేశపెట్టినట్లు ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలో ఇలాంటి చట్టం రావడం ఇదే ప్రథమం. ఇంగ్లండ్ కూడా ఇదే దారిని ఎంచుకుంది. ఆ మధ్య లండన్లో ఒక టీనేజ్ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది. ఆమె వాడిన సామాజిక మాధ్యమ ఖాతాల్లోని రెండువేల లైక్లు, షేర్లు, కంటెంట్లను పరిశీలించారు పోలీసులు. అందులో విస్తుపోయే వాస్తవాలు వెల్లడయ్యాయి.

ఆమె చూసినదంతా ప్రతికూల ప్రభావాన్ని (నెగిటివ్) కలిగించే కంటెంట్. అదే ఆత్మహత్యకు ప్రేరేపించి ఉంటుందని తేల్చారు మానసిక నిపుణులు. ఈ తరహా ఘటనలు జరక్కుండా ఇంగ్లండ్ ప్రభుత్వం సోషల్మీడియాపై పంజా విసిరింది. పిల్లల నిద్ర వేళల్లో ఎలాంటి కొత్త పోస్టులు, నోటిఫికేషన్లను యాప్ కంపెనీలు (టిక్టాక్ లాంటివి) పంపకూడదు. పద్దెనిమిదేళ్ల వయస్కుల ఇన్స్టాగ్రామ్ ఖాతాలకు ఎలాంటి వాణిజ్య ప్రకటనలు ఇవ్వకూడదు. యూట్యూబ్ ఆటోప్లేను ఆపేయాలి.. ఇవీ కొత్త నిబంధనలు. ఆస్ట్రేలియాలో అయితే తల్లిదండ్రుల సమ్మతి లేకుండా పదహారేళ్ల పిల్లలు ఫేస్బుక్ ఖాతా తెరవలేరు. ఫేస్బుక్, డేటింగ్ యాప్స్, వీడియో గేమింగ్ ప్లాట్ఫామ్స్, వీడియో కాన్ఫరెన్సింగ్ సర్వీసులు, ఆన్లైన్ మెసేజింగ్ ప్లాట్ఫాంలైన జూమ్, వాట్సప్లను పిల్లలు వాడినా సరే.. తల్లిదండ్రులకు కూడా అందులో ప్రవేశం ఉండాల్సిందే! అంటోంది ప్రభుత్వం.

### సామాజిక అవగాహన కోసమైనప్పటికీ..




సోషల్ మీడియా సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో ఇవి గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. ఈ ప్లాట్ఫారమ్లు యువ వ్యాపారవేత్తలకు ఉత్పత్తులను, సేవలను విక్రయించడానికి మార్కెట్ను అందిస్తాయి. ఫ్రీలాన్సింగ్ ఎకానమీ, లింక్డ్ఇన్ వంటి సైట్లు, అప్వర్క్ వంటి ప్రత్యేక ప్లాట్ఫారమ్లు యువతకు ఫ్రీలాన్స్ వర్క్, పని చేసే అవకాశాలను కనుగొనడంలో సహాయపడతాయి. యూట్యూబ్, బ్లాగింగ్, వ్లాగింగ్, మార్కెటింగ్ చేస్తూ డబ్బును సంపాదిస్తున్నారు. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, దాని ఉపయోగంతో అనేక ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు మానసిక ఆరోగ్య సమస్యలు (డిప్రెషన్) సోషల్ మీడియాను రోజుకు 3 గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్ భావాలకు దారితీయవచ్చు. ఇతరులు వారి జీవన శైలిలతో తమ జీవితాలతో పోలిక వల్ల తాము తక్కువ అనే స్థాయికి జీవితాలు దిగజారుతున్నాయి. సైబర్ మోసాలు, బెదిరింపు భారతీయ యువత ఆన్లైన్ వేధింపులకు, బెదిరింపుల వల్ల తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నారు. దీని వాడకం వ్యసనంగా మారిమన రోజువారీ కార్యకలాపాలకు,బాధ్యతలపై ప్రభావితం చేస్తుంది.

### కుటుంబవ్యవస్థకి దూరం

అగ్రరాజ్యం అమెరికాలోని పలు రాష్ట్రాలు ఇదే పంథాతో దూసుకెళుతున్నాయి. ఫ్లోరిడాలో పద్నాలుగేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలకు సోషల్ మీడియాలో ప్రవేశం నిషిద్ధం. పదిహేనేళ్లు పైబడితే తల్లిదండ్రుల అనుమతితో అకౌంట్ ప్రారంభించవచ్చు. ఈ మేరకు చట్టం వచ్చింది. వీటిని ధిక్కరించిన తల్లిదండ్రులు 50 వేల డాలర్ల జరిమానా చెల్లించాల్సిందే!. న్యూయార్క్ కూడా ఆల్గారిథమ్ల ద్వారా మైనర్లకు కుప్పలు తెప్పలుగా కంటెంట్ను కుమ్మరించకుండా కట్టడి చేసింది. వియత్నాం మరింత ముందుకెళ్లి.. అసలీ సామాజిక మాధ్యమాల్లో యువతరం ఏం చేస్తోంది? ఎటువైపు వెళుతోంది? అని అధ్యయనం చేసింది. దేశ యువత సంస్కృ ఎతి, సంప్రదాయాలు, సామాజిక బాధ్యతలను విస్మరించే విషతుల్య సమాచారానికి ప్రభావితం అవుతోందని నిర్ధారించింది. దీనిపై వెంటనే స్పందించిన టిక్టాక్ యాజమాన్యం పిల్లల సామాజిక భద్రత కోసం పాఠశాల స్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తప్పించుకునే ప్రయత్నం చేసింది. ఈ రోజుల్లో సామాజిక సంబంధాలను నెరపాలంటే సోషల్ మీడియా అవసరమే! అయితే పాఠశాల విద్యార్థులు, టీనేజర్లకు చదువు కీలకం. వ్యక్తిత్వ నిర్మాణం జరిగే వయసు కాబట్టి.. ఏది



తప్పు? ఏది ఒప్పు? నిర్ణయించుకోలేని సందిగ్ధంలో ఉంటారు. ఇలాంటి సమయంలో సోషల్ మీడియాను అతిగా వాడితే అనర్థాలే ఎక్కువ. కాబట్టి తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే సామాజిక మాధ్యమాలను అనుసరించవచ్చు.. అని నిపుణులు చెబుతున్నారు.



# ఇద్దరి ప్రయోజనాల కోసం నా భార్యతో విడిపోతున్నా : హార్దిక్ పాండ్య

టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య తన సతీమణి నటాషా స్టాంకోవిచ్తో విడిపోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. పరస్పర అంగీకారంతో నాలుగేళ్ల తమ బంధానికి ముగింపు పలుకుతున్నామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. నటాషా తన కుమారుడు అగస్త్యను తీసుకొని ముంబయి నుంచి విడిచిన కొన్ని గంట్లోనే హార్దిక్ ఈ విషయాన్ని తెలిపాడు. "నాలుగు సంవత్సరాల పాటు కలిసి ఉన్న తర్వాత నటాషా,నేను విడిపోవాలని పరస్పర అంగీకారంతో నిర్ణయించుకున్నాం. కలిసి ఉండటానికి సాధ్యమైనంతగా ప్రయత్నించాం. ఇద్దరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎన్నో మధుర క్షణాల అనంతరం, కుటుంబం ఏర్పడిన తర్వాత విడిపోవడం కఠిన నిర్ణయమే. ఆగస్త్య మా ఇద్దరితోనూ ఉంటాడు. అతని సంతోషం కోసం సహ తల్లిదండ్రులా మేం అండగా ఉంటాం. ఈ కష్టమైన సమయంలో మా గోప్యతకు సహకరించాలని, మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం" అని హార్దిక్/నటాషా ట్యాగ్ లైన్తో హార్దిక్ ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేశాడు. దాదావు ఏడేళ్ల క్రితం ముంబైలోని ఓ హోటల్లో హార్దిక్-నటాషాకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారింది. 2018లో హార్దిక్ పాండ్య తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన వేడుక తర్వాత వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు మొదలయ్యాయి. ఓ ఏడాది తర్వాత హార్దిక్ తన బెస్ట్ ఫ్రెండ్ అంటూ సోషల్ మీడియాలో నటాషా పేర్కొంది. హార్దిక్ను కొనియాడుతూ పోస్టు పెట్టింది. 2020 జనవరి 1న నటాషా ప్రేమను గెలుచుకున్నట్లు హార్దిక్ అధికారికంగా ప్రకటించాడు.

## నా లక్ష్యం స్వర్ణమే..

### ఖచ్చితంగా సాధిస్తా - పీవీ సింధు



పారిస్ ఒలింపిక్స్లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నానని, కచ్చితంగా సాధిస్తానని భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేర్కొంది. హ్యాట్రిక్ మెడల్స్ సాధించడం అంత తేలికైన విషయం కాదని, కానీ 200 శాతం శ్రమించి సత్తాచాటుతానని తెలిపింది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది. టోక్యో ఒలింపిక్స్లో సాధించిన ఏడు పతకాల కంటే మించి మెడల్స్ సాధించాలనే పట్టుదలతో భారత క్రీడాకారులు పారిస్కు సిద్ధమయ్యారు. పతకాల వేట కోసం భారత్ నుంచి 117 మంది బరిలోకి దిగుతున్నారు. గత రెండు ఒలింపిక్స్ పతక విజేత పీవీ సింధు మరోసారి భారత్కు పతకాన్ని తెస్తుందని దేశమంతా ఆమెపై ఆశతో ఉంది. 2016 రియో ఒలింపిక్స్లో రజతం సాధించిన సింధు, గత టోక్యో విశ్వక్రీడల్లో కాంస్యం నెగ్గింది. అయితే కామెన్వెల్త్ క్రీడల అనంతరం సింధు ఫామ్ కోల్పోయింది. గాయం నుంచి కోలుకుని పునరాగమనం తర్వాత తనపై ఉన్న అంచనాలకు తగ్గట్లుగా సత్తాచాలేకపోతుంది. అప్పటి నుంచి ఒక్క టైటిల్ కూడా గెలవలేదు. కానీ విశ్వక్రీడల వేదిక అంటే తాను 200 శాతంతో సత్తాచాటుతానని, స్వర్ణం సాధిస్తానని పీవీ సింధు పేర్కొంది.

# క్రికెట్ అభిమానులకు గుడ్న్యూస్

## భారత్-పాక్ మ్యాచ్.. ఫ్రీగా ఎలా చూడాలంటే?



క్రికెట్ అభిమానులకు గుడ్న్యూస్. మరో మెగాటోర్నీకి వేళైంది. ఇవాళ నుంచి మహిళల ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మొత్తంగా సమరానికి శ్రీలంకలోని దంబుల్లా వేదిక కానుంది. మొదటి రోజు రెండు మ్యాచ్లు ఉన్నాయి. ప్రారంభ మ్యాచ్లో యూఏఈతో నేపాల్ తలపడనుంది. మరో పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ పోటీపడనుంది. గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్తో పాటు నేపాల్, యూఏఈ ఉన్నాయి. కాగా, ఇవాళ మ్యాచ్లో టీమిండియా హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన దక్షిణాఫ్రికాను మన అమ్మాయిలు చిత్తుగా ఓడించిన విషయం తెలిసిందే. ఏకైక టెస్టు, వన్డే సిరీస్ను గెలిచి టీ20 సిరీస్ను సమం చేసి మంచి జోరు మీదు ఉన్నారు. ఇదే ఉత్సాహంతో ఆసియాకప్ను గెలవాలని కసిగా హర్మన్ప్రీత్ సేన బరిలోకి దిగుతోంది. స్మృతి మంధాన సూపర్ ఫామ్లో ఉండటం, హర్మన్ప్రీత్ మంచి లయలో ఉండటం టీమిండియాకు సాను కూలాంశం. ఇక షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్ నిలకడగా పరుగులు సాధించ కపోవడం, బౌలర్లు పరుగులను కట్టడి చేయలేకపోవడం ప్రతికూలాంశాలు. అయితే పాకిస్థాన్తో ఉన్నగత రికార్డును పరిశీలిస్తే ఇవాళ మ్యాచ్లో భారత్ గెలువు ఖాయమనిపిస్తోంది. ఇప్పటివరకు ఇరు జట్లు 14 మ్యాచ్లు తలపడ్డాయి. వీటిలో ఇండియా 11 మ్యాచ్లో విజయం సాధించింది. మరోవైపు ఆసియా కప్లో భారత్కు మెరుగైన రికార్డు ఉంది. ఈ మెగాటోర్నీలో ఆడిన 20 మ్యాచ్లో 17 గెలిచింది. కాగా, ఆసియా కప్ హాట్స్టార్లో ఫ్రీగా చూడవచ్చు. భారత్-పాక్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది.

**ఆసియా కప్లో భారత్ షెడ్యూల్ :** జులై 19: భారత్ పాకిస్థాన్, జులై 21: భారత్ యూఏఈ, జులై 23: భారత్ నేపాల్ జులై 24: బంగ్లాదేశ్ మలేషియా.



## ఖచ్చితంగా పతకం సాధిస్తా

పారిస్ ఒలింపిక్స్-2024కు రంగం సిద్ధమైంది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారంభం కానున్నాయి. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది. టోక్యో ఒలింపిక్స్లో సాధించిన ఏడు పతకాల కంటే మించి మెడల్స్ సాధించాలనే పట్టుదలతో భారత క్రీడాకారులు పారిస్కు సిద్ధమయ్యారు. పతకాల వేట కోసం భారత్ నుంచి 117 మంది బరిలోకి దిగుతున్నారు. వాళ్లలో పక్కా పతకాలు సాధించే క్రీడాకారుల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను ఒకరు. టోక్యో ఒలింపిక్స్లో రజతం సాధించిన మీరాబాయి ఈ సారి స్వర్ణం లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఆమె మరోసారి విశ్వవేదికపై భారత్ ఖ్యాతి పెంచుతుందని దేశమంతా ఎదురుచూస్తుంది. అయితే మీరాబాయి దేశం కోసం పతకాలు సాధించడంలో ఓ ప్రత్యేకత ఉంది. టోక్యో ఒలింపిక్స్లో భారత్కు తొలి పతకం సాధించింది ఆమెనే. రెండో రోజే భారత్ బోణీ కొట్టేలా చేసింది. వెయిట్ లిఫ్టింగ్లో కరణం మల్లీశ్వరి తర్వాత భారత్కు పతకం అందించింది క్రీడాకారిణి చరిత్రకెక్కింది. అంతేగాక 2022 కామన్వెల్త్ క్రీడల్లోనూ భారత్కు తొలి బంగారు పతకం అందించిన క్రీడాకారిణిగా నిలిచింది. అయితే పారిస్ ఒలింపిక్స్లో ఆమె పోటీలు ఆలస్యంగా మొదలుకానున్నాయి. ఆమె మ్యాచ్ ఆగష్టు 7న జరగనుంది. అయితే గత కొంతకాలంగా మీరాబాయి చాను గాయాలతో పోరాడింది. అయినప్పటికీ తిరిగి సత్తాచాటడానికి భారత వెయిట్ లిఫ్టింగ్ ప్రధాన కోచ్ విజయ్ శర్మ కారణం అని మీరాబాయి పేర్కొంది. తనని అథ్లెట్లానే కాకుండా, సొంత కూతురిలా చూసుకున్నాడని తెలిపింది. 'మైఖేల్'తో మీరాబాయి, ఆమె హెడ్ కోచ్ విజయ్ శర్మ మాట్లాడారు. "విజయ్ సార్.. అథ్లెట్లానే కాకుండా కూతురిలా చూసుకున్నారు. ఆయన తిరుగులేని మద్దతుతోనే కష్టతరమైన దశలను దాటి నిలబడ్డాను. ఎన్నో ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాను. ప్రతి సవాలు నన్ను మరింత బలంగా చేసింది. పారిస్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఒత్తిడిలో లోనవ్వట్లేదు. ఉత్తమమైన ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తా. పతకం అదే వస్తుంది" అని మీరాబాయి పేర్కొంది. "మీరాబాయి చాలా కష్టమైన దశను అధిగమించింది. ఆమె కోలుకోవడంపై దృష్టిసారించాం. ఆమె గాయపడకుండా ఉండేలా సన్నద్ధం చేశాం. మా లక్ష్యం స్పష్టంగా ఉంది. పారిస్లో పతకం సాధిస్తాం" అని విజయ్ చెప్పారు. మీరాబాయి కెరీర్లో ఆది నుంచే గాయాలు తోడుగా ఉన్నాయి. 2018 కామన్వెల్త్ గేమ్స్ తర్వాత వెన్నెముకలో ఆమెకు తీవ్రగాయమైంది. కోలుకోవడానికి ఏకంగా తొమ్మిది నెలలు పట్టింది.

# పారిస్ ఒలింపిక్స్

### భారత్ షెడ్యూల్ ఇదే..





పారిస్ ఒలింపిక్స్-2024కు రంగం సిద్ధమైంది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారంభం కానున్నాయి. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది. టోక్యో ఒలింపిక్స్లో సాధించిన ఏడు పతకాల కంటే మించి మెడల్స్ సాధించాలనే పట్టుదలతో భారత క్రీడాకారులు పారిస్కు సిద్ధమయ్యారు. పతకాల వేట కోసం భారత్ నుంచి 117 మంది బరిలోకి దిగుతున్నారు. పారిస్ ఒలింపిక్స్లో భారత్ షెడ్యూల్ (భారత కాలమాన ప్రకారం) జులై 25: ఆర్చరీ- మహిళల, పురుషుల వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్ (మధ్యాహ్నం 1 గంటకు) జూలై 26: ప్రారంభోత్సవ వేడుకలు- సెయిన్ నదిపై జూలై 27: బ్యాడ్మింటన్- మెన్స్, ఉమెన్స్ సింగిల్స్ డబుల్స్ గ్రూప్ స్టేజ్ (మధ్యాహ్నం 12 గంటలకు). బాక్సింగ్- మహిళల 54/60 ప్రిలిమ్స్ రౌండ్ ఆఫ్ 32 (రాత్రి 7 గంటలకు). హాకీ- భారత్ న్యూజిలాండ్ (రాత్రి 9 గంటలకు), రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స్ హీట్స్ (మధ్యాహ్నం 12.30 గంటలకు). షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్డ్ టీమ్ క్వాలిఫికేషన్ (మధ్యాహ్నం 12.30 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్డ్ టీమ్ కాంస్య పతకం (మధ్యాహ్నం 2 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్డ్ టీమ్ గోల్డ్ మెడల్ (మధ్యాహ్నం 2.30 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మెన్స్ క్వాలిఫికేషన్ (మధ్యాహ్నం 2 గంటలకు ) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఉమెన్స్ క్వాలిఫికేషన్ (సాయంత్రం 4 గంటలకు) టేబుల్ టెన్నిస్- మెన్స్ ఉమెన్స్ సింగిల్స్ ప్రిలిమ్స్, రౌండ్ ఆఫ్ 64 (సాయంత్రం 6.30 గంటలకు) టెన్నిస్- 1వ రౌండ్ మ్యాచ్లు: మెన్స్ సింగిల్స్ డబుల్స్ (సాయంత్రం 3.30 గంటలకు)

**జూలై 28:** ఆర్చరీ- ఉమెన్స్ టీమ్ రౌండ్ ఆఫ్ 16 పతక రౌండ్లు (మధ్యాహ్నం 1 గంటలకు) బ్యాడ్మింటన్- మెన్స్, ఉమెన్స్ సింగిల్స్ డబుల్స్ గ్రూప్ స్టేజ్ (మధ్యాహ్నం 12 గంటలకు) బాక్సింగ్- మెన్స్ 71 కిలోలు, ఉమెన్స్ 50 కిలోలు (మధ్యాహ్నం 2.30 గంటలకు) రోయింగ్- మెన్స్ సింగిల్ స్కల్స్ రిపీచేజ్ రౌండ్ (మధ్యాహ్నం 12.30 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల అర్హత (మధ్యాహ్నం 12.45 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల ఫైనల్ (మధ్యాహ్నం 1 గంటలకు) షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల అర్హత (మధ్యాహ్నం 2.45 గంటలకు) షూటింగ్- 10 మీటర్లు ఎయిర్ పిస్టల్ మహిళల ఫైనల్ (మధ్యాహ్నం 3.30 గంటలకు) స్విమ్మింగ్- పురుషుల 100మీ బ్యాక్స్ట్రోక్ హీట్స్, పురుషుల 100మీ బ్యాక్స్ట్రోక్ సెమీఫైనల్స్, మహిళల 200మీ ఫ్రీస్టైల్ హీట్స్, మహిళల 200మీ ఫ్రీస్టైల్ సెమీఫైనల్స్ (మధ్యాహ్నం 2.30 గంటలకు) టేబుల్ టెన్నిస్- మెన్స్ ఉమెన్స్ సింగిల్స్, రౌండ్ ఆఫ్ 64 (మధ్యాహ్నం 1.30 గంటలకు) టెన్నిస్- పురుషుల సింగిల్స్, డబుల్స్ మొదటి రౌండ్ (మధ్యాహ్నం 3.30 గంటలకు) **జూలై 29:** ఆర్చరీ- మెన్స్ టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి పతక రౌండ్లు (మధ్యాహ్నం 1 గంటలకు) బ్యాడ్మింటన్- మెన్స్, ఉమెన్స్ సింగిల్స్ డబుల్స్ (గ్రూప్ స్టేజ్ (మధ్యాహ్నం 12 గంటలకు) బాక్సింగ్- మహిళల 60 కేజీల రౌండ్ ఆఫ్ 16 (మధ్యాహ్నం 2.30 గంటలకు) హాకీ- భారత్ అర్జెంటీనా (సాయంత్రం 4.15 గంటలకు) రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స్ సెమీఫైనల్స్ (మధ్యాహ్నం 1 గంటలకు) షూటింగ్- పురుషుల ట్రాప్ అర్హత (మధ్యాహ్నం 12.30 గంటలకు) షూటింగ్- 10 మీ ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీమ్ అర్హత (మధ్యాహ్నం 12.45 గంటలకు) షూటింగ్- 10 మీ ఎయిర్ రైఫిల్ మహిళల ఫైనల్ (మధ్యాహ్నం 1 గంటలకు) షూటింగ్- 10మీ ఎయిర్ రైఫిల్ పురుషుల ఫైనల్ (మధ్యాహ్నం 3.30 గంటలకు) స్విమ్మింగ్- పురుషుల 100మీ బ్యాక్స్ట్రోక్ ఫైనల్, మహిళల 200మీ ఫ్రీస్టైల్ ఫైనల్ (ఉదయం 12.13 గంటలకు) టేబుల్ టెన్నిస్- పురుషుల మరియు మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 64 32 (మధ్యాహ్నం 1.30 గంటలకు) టెన్నిస్- పురుషుల సింగిల్స్, డబుల్స్ రెండవ రౌండ్ మ్యాచ్లు (మధ్యాహ్నం 3.30 గంటలకు)

**జూలై 30:** ఆర్చరీ- పురుషుల, మహిళల వ్యక్తిగత రౌండ్ 64 మరియు 32 (మధ్యాహ్నం 3.30 గంటలకు) బ్యాడ్మింటన్- పురుషుల, మహిళల సింగిల్స్ మరియు డబుల్స్ గ్రూప్ స్టేజ్ (మధ్యాహ్నం 12 గంటలకు) బాక్సింగ్- పురుషుల 51 కేజీలు, మహిళల 54 కేజీలు, 57 కేజీల రౌండ్ ఆఫ్ 16 (మధ్యాహ్నం 2.30 గంటలకు) ఈక్వెస్ట్రియన్- డ్రస్సేజ్ ఇండివిజువల్ డే 1 (సాయంత్రం 5 గంటలకు) హాకీ- భారతదేశం ఐర్లాండ్ (సాయంత్రం 4.45 గంటలకు) రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స్ క్వార్టర్ ఫైనల్స్ (మధ్యాహ్నం 1.40 గంటలకు) షూటింగ్- ట్రాప్ పురుషుల క్వాలిఫికేషన్ డే 2 షూటింగ్- ట్రాప్ మహిళల క్వాలిఫికేషన్ డే 1 షూటింగ్- 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్డ్ టీమ్ మెడల్ మ్యాచ్లు (మధ్యాహ్నం 1 గంటలకు) షూటింగ్- ట్రాప్ మెన్స్ ఫైనల్ (మధ్యాహ్నం 7 గంటలకు) టేబుల్ టెన్నిస్- పురుషుల, మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32 (మధ్యాహ్నం 2.30 గంటలకు) టెన్నిస్- పురుషుల సింగిల్స్, డబుల్స్ రౌండ్ 3 మ్యాచ్లు (మధ్యాహ్నం 3.30 గంటలకు) **జూలై 31:** ఆర్చరీ: పురుషులు, మహిళల వ్యక్తిగత తొలగింపు రౌండ్లు (సాయంత్రం 3.30 గంటలకు) బ్యాడ్మింటన్: పురుషుల, మహిళల సింగిల్స్ మరియు డబుల్స్ (గ్రూప్ స్టేజ్ (మధ్యాహ్నం 12 గంటలకు)

బాక్సింగ్: పురుషుల 71 కేజీలు, మహిళల 60 కేజీలు, 75 కేజీల రౌండ్ ఆఫ్ 16 (మధ్యాహ్నం 2.30 గంటలకు) ఈక్వెస్ట్రియన్: డ్రస్సేజ్ వ్యక్తిగత రోజు 2 (మధ్యాహ్నం 1.30 గంటలకు) రోయింగ్: పురుషుల సింగిల్ స్కల్స్ సెమీఫైనల్ (మధ్యాహ్నం 1.24 గంటలకు) షూటింగ్: 50 మీ రైఫిల్ 3 - పొజిషన్ పురుషుల అర్హత (మధ్యాహ్నం 12.30 గంటలకు) ట్రాప్ మహిళల అర్హత, రోజు 2 ట్రాప్ ఉమెన్స్ ఫైనల్ (సాయంత్రం 7 గంటలకు) టేబుల్ టెన్నిస్: పురుషులు, మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 32 రౌండ్ ఆఫ్ 16 (మధ్యాహ్నం 1.30 గంటలకు) టెన్నిస్: పురుషుల సింగిల్స్ రౌండ్ 3, పురుషుల డబుల్స్ సెమీఫైనల్స్ (సాయంత్రం 3.30 గంటలకు)

**ఆగస్టు 1:** ఆర్చరీ- పురుషులు మహిళల ఎలిమినేషన్ రౌండ్లు (మధ్యాహ్నం 1 గంటలకు) అథ్లెటిక్స్- పురుషుల 20 కి.మీ రేస్ వాక్ (ఉదయం 11 గంటలకు) మహిళల 20 కి.మీ రేస్ వాక్ (మధ్యాహ్నం 12.50.

# మాన్సూన్ రెగట్టా ట్రోఫీ షురూ










హైదరాబాద్... మరో రేసుతో గోవర్ధన్ ఇప్పటికే మాన్సూన్ రెగట్టా ట్రోఫీని గెలుచుకున్నాడు మరియు ఎస్మెచ్ బాబు మెమోరియల్ ట్రోఫీపై అందంగా కూర్చున్నాడు, అతను తన సమీప ప్రత్యర్థి మరియు స్వదేశానికి చెందిన దీక్షితపై 9 పాయింట్ల ఆధిక్యంతో రేపటి తర్వాత గెలిస్తే అరుదైన డబుల్గా నిలిచాడు. రేవు చివరి రేసులో ఏదైనా నాటకీయంగా జరిగితే తప్ప గోవర్ధన్కి గోల్డ్ మెడల్ మరియు రెండు ట్రోఫీలు ఖాయం. మా కోచ్ మాకు సురక్షితంగా ప్రయాణించి టాప్ 5లో ఉండమని చెప్పారు .మరియు మేము అదే చేసాము, చివరి రేసు కోసం వారి వ్యూహాన్ని అడిగినప్పుడు ఇద్దరూ ఏకీభవించారు. అయితే రేపు మరొక రోజు మరియు మరొక రేసు, మొత్తం రజతం మరియు బాలికల స్వర్ణం కోసం నిలబడిన దీక్షిత చమత్కరించింది. తెలంగాణకు చెందిన రిజ్వాన్ మహ్మద్ కూడా బాగా ప్రయాణించాడు మరియు ఆకాష్ తంగైతో 60 పాయింట్లతో సమంగా ఉన్నాడు మరియు కాంస్యానికి అద్భుతమైన దూరంలో 60 పాయింట్లతో సమంగా ఉన్నాడు, ఇది తెలంగాణకు చారిత్రాత్మక ట్రివుల్గా మారింది. రేవు మరియు ఈ రోజు నిరసనలో అంతా బాగా జరిగితే, ఇది తెలంగాణకు చెందిన మన నావికులు సాధించిన అత్యుత్తమ విజయం అవుతుంది అని నవ్వుతూ.. తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ సుహేమ్ షేక్ అన్నారు. ఒరిస్సాకు చెందిన అలియా సబ్రీన్ మరో రెండు విజయాలతో చివరి రోజు అద్భుతంగా ఉంది మరియు 18 ఏళ్లలోపు నావికుల కోసం బాలికల ఐఎల్సిఏ 4 ఫ్లీట్లో ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్కు చెందిన సోమ్యా సింగ్ను ఓడించి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. 420 ఓపెన్లో వైష్ణవి వీరవంశం మరియు శ్రవణ్ కత్రావత్ ఒక కాంస్యంతో సరిపె ట్టుకోవడానికి తెలంగాణ నావికులు ధూళిలో మిగిలి పోవడంతో ఇది ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్లో నిలిచింది.

దివయాన్ని మిశ్రా అనిరాజ్ ట్రోఫీని గెలుచుకున్నారు, తర్వాత నాన్సీ రాయ్ మనీష్ శర్మ. ఐఎల్సిఏ 4 బాయ్స్ను రోజులలో మరియు జాతుల అంతటా మరియు రేసుల్లో కూడా పొజిషన్ కేన్లతో అత్యంత పోటీతత్వ విమానాలుగా పరిగణించవచ్చు. ఊహించిన విధంగానే ఇది నిరసనలతో నిండి ఉంది మరియు అంతర్జాతీయ జ్యూరీ పతకాలను నిర్ణయించడానికి ఆలస్యంగా కొనసాగే అన్ని వివాదాలను క్రమబద్ధీకరించడంలో బిజీగా ఉంది. యుద్ధం విచారకరంగా ఒడ్డున నిర్ణయించబడుతుంది. విచారణకు ముందు ఫలితాలు మధ్యప్రదేశ్కు చెందిన అక్షత్ దోహ్రేకు స్వర్ణం లభించినట్లు చూపుతున్నాయి 29ఈఆర్ నౌకాదళం నీటిపై పడవను చూడలేదు మరియు స్థానాలు నిన్నటిలాగే ఉన్నాయి. రెండు జాతులలోనూ గాలి చాలా బలంగా ఉంది మరియు తమిళనాడుకు చెందిన శ్రేయా కృష్ణ మరియు టిఎస్పి మైసూర్కి చెందిన బన్నీ బొంగుర్ల రిటైర్మెంట్లతో నావికులకు కఠినమైన సమయం ఇచ్చింది. 11వ రేసు తర్వాత రెండవ విస్మరణ అనుమతించబడింది. **5వ రోజు చివరిలో పాయింట్ల సంఖ్య..** అండర్ 16 ఆప్టిమిస్ట్ క్లాస్, గోవర్ధన్ పల్లార (టిఎస్ఏ) తెలంగాణ 28, దీక్షిత (టిఎస్ఏ) తెలంగాణ 37, ఆకాష్ తంగై టిఎస్ఏ మైసూర్ 60, రిజ్వాన్ మొహమ్మద్ టిఎస్ఊ తెలంగాణ 60, **అండర్ 18 29 ఈఆర్ స్కిఫ్ డబుల్స్..** నిఖిల్ మాండవ్కర్ సత్యం ఝా ఎన్బిఎస్సి గోవా 10, మల్లేష్ గాధం కార్తీక్ కొర్రోళ్ల ఎన్బిఎస్సి గోవా 19, అజయ్ యాదవ్ ఆదిరాజ్ యాదవ్ ఎన్ఎస్ఎస్ ఎంపీ 23, **420 అంతర్జాతీయ ఓపెన్ :** దివయాన్ని మిశ్రా అనిరాజ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 18. నాన్సీ మరియు మనీష్ శర్మ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 20, వీరవంశం వైష్ణవి శ్రవణ్ సిఎస్ఏ తెలంగాణ 25. **అండర్ 18 అంతర్జాతీయ 420 మిక్స్ డబుల్స్..** తనుజా కామేశ్వర్ గణేష్ పీర్కట్ల టిఎస్ఏ తెలంగాణ 14. వైష్ణవి వీరవంశం శ్రవణ్ కత్రావత్ టిఎస్ఏ తెలంగాణ 14. అండర్ 18 ఐఎల్సిఏ 4 సింగిల్ హ్యాండర్ బాలికలు. అలియా సబ్రీన్ ఓయాఒరిస్సా 13. సోమ్య సింగ్ ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ 18. మాన్య రెడ్డి ఎస్ఎస్సి తెలంగాణ 28. **అండర్ 18 ఐఎల్సిఏ 4 సింగిల్ హ్యాండర్ బాలురు:** అక్షత్ దోహ్రే ఎన్ఎస్ఎస్ ఎంపి 33. ఏకలవ్య బాతం ఎన్ఎస్ఎస్ ఎంపి 35. శరణ్య యాదవ్ ఎన్బిఎస్సి గోవా 38.

### ఒలంపిక్స్ ఆడేందుకు

## వేలు తొలగించుకున్న డాసన్



పారిస్ ఒలింపిక్స్-2024కు రంగం సిద్ధమైంది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారంభం కానున్నాయి. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది. నాలుగేళ్లకోసారి వచ్చే ఈ మెగా టోర్నీలో విజేతగా నిలవాలని, తమ దేశం జెండా సగర్వంగా ఎగురవేయాలని ప్రతి క్రీడాకారుడు గొప్పగా పోరాడుతుంటాడు. ఈసారి చేజారితే జీవితంలో మరోసారి పతకం దక్కదనే రీతిలో ఆడుతుంటారు. ప్రేక్షకులు ఇది అతిగా అనిపించినా, ఆటగాళ్ల పరంగా ఇది సాధారణం విషయమే. అయితే ఓ క్రీడాకారుడు ఒలింపిక్స్లో పాల్గొనాలని ఎవరూ ఊహించని త్యాగం చేశాడు. పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని, గాయపడిన వేలు తొలగించుకున్నాడు. దేశం కోసం విశ్వక్రీడల్లో పోరాడాలని ఈ సాహసం చేశాడు. అతనే ఆస్ట్రేలియా హాకీ ప్లేయర్ మాట్ డాసన్. టోక్యో ఒలింపిక్స్లో ఆస్ట్రేలియా రజతం సాధించిన జట్టులో డాసన్ సభ్యుడు కూడా. ఈ సారి జట్టుతో కలిసి స్వర్ణం సాధించాలని కఠిన నిర్ణయం తీసుకున్నాడు.

# నితీశ్ రెడ్డికి బీసీసీఐ బంపరాఫర్



శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. జులై 27 నుంచి ప్రారంభంకానున్న మూడు టీ20ల సిరీస్కు సూర్యకుమార్ యాదవ్ను కెప్టెన్గా నియమించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్, సూర్యను వన్డే జట్టు నుంచి తప్పించారని తెలుస్తోంది. వాళ్ల స్థానంలో ఇతరులకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చిన రవీంద్ర జడేజాను వన్డేలకు కూడా పక్కనపెట్టింది. స్పిన్ ఆల్రౌండర్లగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ను మరింత రాటుదేల్చాలని యోచిస్తోంది. అయితే బీసీసీఐ పేస్ ఆల్రౌండర్ కోసం ప్రత్యేక దృష్టిసారించింది.

హార్దిక్కు ప్రత్యామ్నాయ ఆల్రౌండర్ను అతిత్వరగా సిద్ధం చేయాలని చూస్తోంది. ఈ క్రమంలో సన్రైజర్స్ హైదరాబాద్ ఆల్రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డిని బీసీసీఐ ఆల్రౌండర్గా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన నితీశ్ జింబాబ్వే పర్యటనకు తొలుత ఎంపికయ్యాడు.

# రామ్‌చరణ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా అవార్డ్



ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌ఐఎఫ్‌ఎఫ్‌ఎం 15 ఎడిషన్‌కు గెస్ట్ ఆఫ్ హానర్ అవార్డును గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అందుకోనున్నారు. మెల్‌బోర్న్‌లో జరగనున్న ఈ ఇండియన్ సినీ అవార్డులకు రామ్ చరణ్ తన స్టార్ పవర్‌ను జోడించటం అనేది ఆసక్తికరంగా మారింది. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో భారీ విజయాలను దక్కించుకుని రామ్ చరణ్ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారు. ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ అనేది ఆస్ట్రేలియాలోని విక్టోరియన్ రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే అధికారిక చలనచిత్రోత్సవం. ఈ వేడుకలు 15-25 ఆగస్టు 2024 వరకు జరగనున్నాయి. రామ్ చరణ్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను సృష్టించటమే కాదు, అందులోని 'నాటు నాటు..' పాటకు ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. ఇది ఇండియన్ సినిమాకు ఎంతో గర్వ కారణంగా నిలిచింది. ఇది రామ్ చరణ్‌కు విజయాన్ని అందించటంతో పాటు భారతీయ సినిమాపై తిరుగులేని ప్రభావాన్ని చూపించింది. అలాగే రామ్ చరణ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు దక్కింది. ఇండియన్ సినిమాల్లో లెజెండ్రీ నటుడైన చిరంజీవి తనయుడిగా రామ్ చరణ్ ఇప్పుడు తనదైన ముద్ర వేశారు. ఆయన ఇండియన్ సినిమాకు చేసిన కృషి అసాధారణమైనది.

## గట్టిగా సూసేకీ సాంగ్

సూసేకి.. అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి.. మెత్తాని పత్తి పువ్వులా మరి సంటోడే నా సామి.. అంటూ సాగే పుష్ప-2 మూవీలోని సాంగ్ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. ఇప్పటికీ ఆ పాటకు రీల్స్ కనిపిస్తూనే ఉన్నాయి. సాంగ్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక జోడీగా వేసిన స్టెప్పులు ప్రతి జంటక కొత్త అండ్



స్పెషల్ డ్యాన్స్ మూవ్ అందించిందని కచ్చితంగా చెప్పాలి. ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ లిరిక్స్ కు రాక్ స్టార్ దేవి శ్రీప్రసాద్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు. పుష్ప మూవీలోని శ్రీవల్లి పాట ఎలాంటి హిట్ అయిందో.. సూసేకి సాంగ్ కూడా అలాంటి రెస్పాన్సే అందుకుంది. మెలోడీ క్వీన్ శ్రేయా ఘోషల్ పాడిన ఆ పాట బీట్.. ప్రతి ఒక్కరు లేచి స్టెప్పులేసేలా ఉంది. గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బన్నీ, రష్మికతో ఆయన వేయించిన స్టెప్పులు కొన్నాళ్ల పాటు గుర్తుండిపోవడం పక్కా. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీలో రిలీజ్ అయిన సూసేకి సాంగ్.. సోషల్ మీడియాలో ఇప్పటికీ అలరిస్తోంది. ఇప్పటి వరకు 175 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కించుకుంది. అందులో తెలుగు వెర్షన్ నుంచే 100 మిలియన్ల వ్యూస్ రావడం గమనార్హం. పుష్ప 2 దే ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప మాస్ బీట్ తో అలరించగా.. సూసేకి సాంగ్ మాత్రం మెలోడీ లవర్స్ ను ఓ రేంజ్ లో కట్టిపడేసిందనడంలో డౌట్ అక్కర్లేదు. అల్లు అర్జున్ అభిమానులతోపాటు సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పుష్ప -2 సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్ కు వచ్చిన బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ ను దృష్టిలో పెట్టుకుని గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై సంయుక్తంగా రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ గురించి ఇటీవల రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ అవేం నిజం కావని క్లారిటీ వచ్చేసింది.

## ఆయ్ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.. అల్లు అరవింద్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణి పుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహించారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంటోంది. శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. 'ఆయ్' అని టైటిల్ పెడితే.. ఒక ప్రాంతా



నికే పరిమితం అవుతుందా? అని అనుకున్నాం. దాని కోసం ఇరవై రకాల వేరియేషన్స్‌లో అనుకున్నాం. కానీ ఫిదా టైటిల్ అన్ని చోట్ల వర్కౌట్ అయింది. కథ బాగుంటే అందరూ ఆదరిస్తారు. ఈ కథను ఒప్పుకున్న నితిన్ గారికి థాంక్స్. 'కథ చాలా సరదాగా ఉంది. కథ హిట్ అయితే అదే హీరోయిజం' అని నితిన్ అన్నారు. ఈస్ట్ గోదావరిలో వర్షంలో తీస్తానని అన్నారు. వర్షం కోసమే కోటిపైగా ఖర్చు పెట్టారు. రషెస్ చూశాను. సినిమా చూస్తే మనం నిజంగానే ఆ ఊర్లోకి వెళ్లి వర్షంలో తడుస్తున్నట్టుగా అనిపిస్తుంది. ఈ కథ ఓకే అయిన తరువాత ఎన్టీఆర్ గారికి ఫోన్ చేశాం. 'ఫస్ట్ డే వరకు మనం పుష్ చేస్తాం.. ఆ తరువాత సినిమా బాగుంటేనే ఆడుతుంది.. ఎవరి కష్టం వారిదే.. సినిమా కథ బాగుందని అంటున్నారు.. చేసేయండి' అని ఎన్టీఆర్ అన్నారు. నితిన్ ఈ చిత్రంలో ఎంతో ఈజ్‌తో నటించాడు. కొత్త వాళ్లని ఎంకరేజ్ చేద్దామని అజయ్ మ్యూజిక్ డైరెక్టర్ గురించి బన్నీ వాస్ చెప్పాడు. లిరిసిస్ట్ సురేష్ గారు మంచి పాటలు ఇచ్చారు. మా బ్యానర్లో కష్టం వస్తే.. చైతన్య గారు ముందుకు వస్తారు. మా సినిమాను ఆడియెన్స్ వరకు మీడియా తీసుకెళ్లాలని కోరుతున్నాను' అని అన్నారు.

## 'యావరేజ్ స్టూడెంట్ నాని' నుంచి పాట



టాలీవుడ్‌లో ట్రెండ్ మారింది. ఆడియెన్స్ టేస్ట్‌కు తగ్గట్టుగా సినిమాలు వస్తున్నాయి. పెద్ద హీరోల చిత్రాలను సైతం ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలను నెత్తిన పెట్టుకుంటున్నారు. అందుకే టాలీవుడ్ మేకర్లు కొత్త కథలు, కాన్సెప్టుల మీద ఫోకస్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే దర్శకులు హీరోలుగా.. హీరోలు దర్శకరచయితలుగా మారుతు న్నారు. మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఈ దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహాదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్.. ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కూల్ అప్డేట్‌ను ఇచ్చారు. బయట ఉన్న కూల్ వెదర్‌కు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా, హాయినిచ్చేలా సాగే ఓ మెలోడీ పాటను వదిలారు. సారా సారా అంటూ సాగే ఈ పాటను శివకృష్ణచారి ఎర్రోజు రచించగా.. పద్మలత, అనుదీప్ దేవ్ ఆలపించారు. కార్తిక్ బి కొడకండ్ల ఇచ్చిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

## సో బ్యూటీఫుల్ దక్ష

సినిమా అవకాశాల కోసం సోషల్ మీడియాను వేదికగా మలుచుకున్న కొందరు హీరోయిన్స్ లో దక్ష నగర్కర్ ఒకరు. ముంబైకి చెందిన దక్ష హైదరాబాద్‌లో పెరిగి, మోడల్‌గా కెరీర్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 'హుషారు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచింది. దక్ష నటించిన 'జాంబిరెడ్డి' చిత్రంలో చిట్టి పొట్టి డ్రెస్సులతో యూత్ ని ఆకట్టుకుంది. అలాగే మాస్ మహారాజా రవితేజతో కలిసి నటించిన 'రావణాసుర'లో మళ్లీ ప్రేక్షకులను అలరించింది. అక్కినేని నాగార్జున, నాగచైతన్య కాంబినేషన్‌లో వచ్చిన 'బంగార్రాజు' చిత్రంలో కూడా స్పెషల్ సాంగ్ తో తన డాన్స్ ప్రదర్శనను చూపించింది. ప్రస్తుతం తెలుగులో పెద్దగా అవకాశాలు లేకపోవడంతో దక్ష సోషల్ మీడియాలో ఫుల్ ఆక్టివ్‌గా ఉంటోంది. తన హాట్ హాట్ ఫోటో షూట్స్‌తో నెటిజన్స్‌ని ఆకట్టుకుంటోంది. ఆమె షేర్ చేసే హాట్ పిక్స్ ఎప్పుడూ వైరల్ అవుతుంటాయి. తాజాగా అమ్మడు అలా ఎండలో కూర్చుని ఒక స్టిల్ ఇచ్చింది. పోటీలో డ్రెస్‌లో లెగ్స్ అందాలను చూపిస్తూ, ఎరుపెక్కిన బుగ్గలు, లిప్ స్టిక్ పెదాలతో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ఇక ఆ పోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో దక్ష అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఈ ఫోటో చూసిన ఫ్యాన్స్ ఆమెకు పర్ఫెక్ట్ మూవీ పడితే బాగుంటుంది అని కోరుకున్నారు. నెటిజన్స్ దక్ష లేటెస్ట్ ఫోటోపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఈ ఫోటోలో దక్ష మరింత అందంగా ఉంది', 'లుకింగ్ బ్యూటీ ఫుల్', 'గ్లామర్ క్వీన్ దక్ష', 'గులాబీ లాగా చాలా అందంగా ఉన్నావ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మీడియా అంతటా వైరల్ అవుతోంది. దక్ష నగర్కర్ చివరగా 'రావణాసుర' సినిమాలో కనిపించగా, ప్రస్తుతం కొన్ని వెబ్ సిరీస్ లు చేస్తోంది.




## 'రాబిన్‌హుడ్' నుంచి ఏజెంట్ జాన్ స్నో గా రాజేంద్ర ప్రసాద్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీలా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు.



రాజేంద్ర ప్రసాద్ బర్త్ డే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా బర్త్ డే విషెస్ అందిస్తూ రాబిన్‌హుడ్ లో ఆయన ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. ఏజెంట్ జాన్ స్నో అకా జనార్ధన్ సున్నిపెంటగా ఆయన క్యారెక్టర్‌ని పరిచయం చేశారు. ఏజెంట్ గెటప్‌లో ఆయన కనిపించడం చాలా ఇంట్రస్టింగా వుంది. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా క్రూసియల్ అండ్ ఎంటర్ ఎంటర్ టైనింగ్ గా వుండబోతోంది. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది.

## ఆగస్టు 15న "తంగలాన్"



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్" రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. "తంగలాన్" చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. రీసెంట్ గా రిలీజ్ చేసిన "తంగలాన్" సినిమా ట్రైలర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే 'మనకి మనకి..' లిరికల్ సాంగ్ కూడా ఛాట్ బస్టర్ అయ్యింది. రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్ కు మంచి రెస్పాన్స్ రావడం "తంగలాన్" మూవీ మీద ఉన్న క్రేజ్ కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. "తంగలాన్" ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతిని కలిగించనుంది.

## 'ఆయ్'.. 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్స్ మధ్య ఆసక్తికరమైన క్రికెట్ యుద్ధం

తెలుగు సినీ పరిశ్రమ దినదినాభివృద్ధి చెందుతోంది. వైవిధ్యమైన కథాంశాలతో సినిమాలను రూపొందించటానికి మన మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. సినిమా కథ, మేకింగ్ విషయాల్లోనే కాదు, ప్రమోషన్స్ పరంగానూ సినిమాలను



వినూత్నంగా ప్రమోట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయ్, కమిటీ కుర్రోళ్ళు సినిమా టీమ్స్ ప్రేక్షకులకు చేరువకావటానికి వినూత్నమైన ప్రమోషనల్ ప్లానింగ్‌ను సిద్ధం చేశాయి. సినిమా ప్రమోషనల్ ప్లానింగ్‌లో ఇదొక యూనిక్ పాయింట్. ఆయ్ సినిమా ఆగస్ట్ 15న రిలీజ్ కానుంది. ఈ చిత్ర యూనిట్ ఆగస్ట్ నెలలోనే రిలీజ్ కానున్న కమిటీ కుర్రోళ్ళు సినిమా టీమ్‌తో క్రికెట్ ఆటలో పోటీ పడనుంది. ఆయ్ సినిమా నిర్మాత బన్నీ వాస్.. కమిటీ కుర్రోళ్ళు చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల క్రికెట్ పోటీకి సిద్ధమంటూ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. రెండు టీమ్స్ మధ్య జరగబోయే క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి బన్నీ వాస్, నిహారిక కొణిదెల మధ్య జరిగిన సరదా చాలెంజ్‌లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బన్నీ వాస్ విసిరిన చాలెంజ్‌ను నిహారిక కొణిదెల స్వీకరించారు. కచ్చితంగా ఆయ్ టీమ్ మీద తమ కమిటీ కుర్రోళ్ళు టీమ్ విజయం సాధిస్తుందని ఆమె నమ్మకంగా ఉన్నారు.

## 'పరాక్రమం' నుంచి పాట



బిఎస్ కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం "పరాక్రమం". శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టులో గ్రాండ్ రిలీజ్ కి సిద్ధంగా ఉంది. అయితే బండి సరోజ్ కుమార్ స్వరపరిచిన 'మనిషి నేను' అనే లిరికల్ వీడియో పాటను సోషల్ మీడియా లో విడుదల చేసారు. హైమత్ మహమ్మద్ ఈ పాటకి తన గాత్రాణి అందించారు. ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ "పరాక్రమం చిత్రం నుంచి నేను రాసి స్వరపరిచిన 'మనిషి నేను' అనే పాటను సోషల్ మీడియా లో విడుదల చేసాము. ఈ పాటని హైమత్ మహమ్మద్ పాడారు. నా పాట అందరికి నచ్చుతుంది అని భావిస్తున్నాను. మా చిత్రాన్ని ఆగష్టు లో విడుదల చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్ తో మీ ముందుకు వస్తాం" అని తెలిపారు.

## డార్లింగ్ రెస్పాన్స్ ఆనందాన్ని ఇచ్చింది

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనతో డార్లింగ్ ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. నిన్న శ్రీరాములు థియేటర్, ట్రిపుల్ ఏలో ప్రిమియర్స్ హౌస్ ఫుల్ షోస్ చూసిన తర్వాత చాలా మంచిగా అనిపించింది. క్రౌడ్ రెస్పాన్స్ అదిరిపోయింది. కామెడీ, ఎమోషన్స్‌కి అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా చూసిన మా అమ్మగారు క్లాప్స్ కొట్టడం చాలా ఆనందంగా అనిపించింది. మన ఇంట్లోనే మనం చేసిన వర్క్ కి ఆలాంటి అప్రిషియేషన్ వస్తే ఆ సంతోషం వేరుంటుంది. విమెన్ ఆడియన్స్ చాలా కనెక్ట్ అయ్యారు. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరి నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రానున్న రోజుల్లో ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్స్ కి డార్లింగ్ చూడాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూడదగ్గ సినిమా. తప్పకుండా థియేటర్స్ కి వచ్చి డార్లింగ్ చూసి ఎంజాయ్ చేయండి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.